
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM తాడేపల్లిగూడెం : fb.com/vaartha
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
9-6-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 130 పేజీలు: 10+4 వెల: 8.00










శనివారం రామోజీరావు భౌతిక కాయంవద్ద నివాళులర్పిస్తున్న టిడిపి అధినేత చంద్రబాబు దంపతులు, లోకేష్, రామ్మోహన్ నాయుడు, కంభంపాటి రామ్మోహనరావు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మాజీ సిజెఐ ఎన్వీ రమణ, నిర్మలా సీతారామన్.

# రామోజీ రావు ఇక లేరు

>> తరలించారు. 1936 నవంబర్ 16న కృష్ణా జిల్లా పెదపారుపూడిలో చెరుకూరి వెంకటసుబ్బా రావు, సుబ్బమ్మ దంపతులకు రామోజీరావు జన్మించారు. అక్కలు రాజ్యలక్ష్మీ,రంగనాయకమ్మ తర్వాత ఆయన జన్మించారు. కుటుంబ సభ్యులు రామోజీ... తాతయ్య రామయ్య పేరు పెట్టారు. బడిలో మాస్టారుకు తన పేరు రామోజీరావు అని చెప్పి... తన పేరును తనే పెట్టుకున్నారు. చిన్నప్పటి నుంచే విలక్షణ,సృజనాత్మక ఉన్న వ్యక్తి ఆయన. ఈనాడు దినపత్రికను ప్రారంభించి తెలుగునాట సంచలనం సృష్టించారు. 1974 ఆగస్టు 10న విశాఖసాగర తీరంలో 'ఈనాడు'ను ప్రారంభించారు. ప్రారంభించిన నాలుగేళ్లలోనే పాఠకుల మనసుపత్రికగా ఈనాడు మారింది. ఈనాడుతో పాటు కీలక మైలురాయిగా 'సితార' సినీ పత్రిక నిలిచింది. బహుముఖ ప్రజ్ఞ,కఠోర సాధన, ఇవే రామోజీ అస్త్రాలు.నలుగురు నడిచిన బాట కాదు. కొత్త దారులు సృష్టించడం ఆయన నైజం.లక్ష్య సాధనకు దశాబ్దాలపాటు నిర్విరామంగా పరిశ్రమించిన యోధుడు,రైతుబిడ్డగా మొదలై వ్యాపారవేత్తగా రాణించారు. మీడియా మహా సామ్రాజ్యాన్ని నిర్మించిన రామోజీరావు... చైతన్యదీప్తి లాంటి చిత్రరాజాలను సృష్టించారు. అద్భుత ఫిల్మ్‌సిటీని సృష్టించారు. తెలుగువారి హృదయాల్లో చెరగని ముద్ర వేశారు. ఆఖరి క్షణం వరకూ ప్రజా శ్రేయస్సు కోసమే పరితపించారు. పనిలోనే విశ్రాంతి అనేది ఆయన ప్రాథమిక సూత్రం. చివరి క్షణం వరకు పనిలోనే విశ్రాంతి సిద్ధాంతాన్ని పాటించిన మహనీయుడు. అడుగు పెట్టిన ప్రతి రంగంలోనూ ఆయన చెరగని ముద్ర వేశారు. 1962లో మార్గదర్శి చిట్‌ఫండ్స్‌ను స్థాపించారు. దేశంలోనే అగ్రశ్రేణి చిట్‌ఫండ్స్ సంస్థగా మార్గదర్శి నిలిచింది. 60 ఏళ్లలో లక్షలాది మంది ఖాతాదారులకు నిబద్ధతతో సేవలు అందించారు. ఈ సంస్థ ద్వారా వేల మందికి ఉద్యోగ,ఉపాధి అవకాశాలను కల్పించారు. సామాన్యుడే అయినా అసామాన్య రీతిలో శిఖరంగా ఎదిగారు. 'అన్నదాత' మాస పత్రికను తీసుకొచ్చి రైతులకు ప్రియ నేస్తంగా మారారు. ఇక మాతృభాష 'తెలుగు' అభ్యున్నతికి ఆయన చిరస్థాయిగా నిలిచిపోయే సేవలు అందించారు.

కాగా, ఈనాడు అధినేత రామోజీరావు అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సిడబ్ల్యుసి సమావేశాల కోసం ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అక్కడ నుంచే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీచేశారు. ఏర్పాట్లు పర్యవేక్షించాల్సిందిగా రంగారెడ్డి కలెక్టర్, రాచకొండ కమిషనర్‌కు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ద్వారా సిఎం రేవంత్ ఆదేశాలు జారీ చేశారు. ఈమేరకు ఆదివారం రామోజీగ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీ రావు అంత్యక్రియలు జరుగనున్నాయి. రామోజీ ఫిల్మ్ సిటీలోనే ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రామోజీరావు అంత్యక్రియలకు ఏపీ ప్రభుత్వం తరపున ముగ్గురు సీనియర్ అధికారులు రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధులుగా ఆర్పీ సిసోడియా, సాయిప్రసాద్,రజత్ భార్గవ హాజరు కానున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున పార్థివ దేహానికి నివాళి అర్పించనున్నారు. రామోజీ మృతికి నివాళిగా ఆంధ్రప్రదేశ్‌లో రెండు రోజుల పాటు (ఆది,సోమవారాలు) సంతాప దినాలను చంద్రబాబు ప్రభుత్వం ప్రకటించింది.

**రామోజీరావు కుటుంబ సభ్యులకు ప్రధాని సందేశం అందించిన నిర్మల సీతారామన్**

రామోజీరావు కుటుంబ సభ్యులకు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్... ప్రధాని మోదీ సందేశాన్ని అందించారు. మరణవార్త తెలిసి ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలపమని ప్రధాని తనను పంపించారన్నారు. ఆయన మరణం తెలుగువారికి తీరని లోటు అన్నారు. ప్రజలకు ఆయన చేసిన సేవలు ప్రధానికి తెలుసునన్నారు. మనందరికీ ఇదో పెద్ద విషాదవార్త అన్నారు. తన సమాధి ఎక్కడ ఉండాలో రామోజీ రావు ముందే నిర్ణయించారని టిడిపి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు తెలియజేశారు. కొన్ని నెలల క్రితం ఆయనతో రెండు నెలల పాటు మాట్లాడాను. నా జీవితంలో ఆ సమయం మరిచిపోలేనిది. తన సమాధి ఎక్కడ ఉండాలో కొన్నేళ్ల ముందే నిర్ణయించారు. రామోజీ ఫిల్మ్‌సిటీలోని ఓ ప్లేస్‌ని ఎంపిక చేశారు. దాన్ని ఓ ఉద్యానవనంలా తీర్చిదిద్దారు అని వీడియోలో చెప్పుకొచ్చారు.

## రామోజీరావు మృతికి ప్రముఖుల సంతాపం

**అమరావతి, జూన్8, ప్రభాతవార్త ప్రతినిధి:** రామోజీరావు మృతికి రాష్ట్రానికి చెందిన పలువురు ప్రముఖులు శనివారం సంతాపం తెలియజేశారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు మాట్లాడుతూ, రామోజీరావు స్వయం కృషితో అత్యంత ఉన్నత స్థానాన్ని కల్పించుకున్నారని అన్నారు. ప్రజాపక్షపాతిగా, జనహితమే తన అభిమతంగా జీవితాంతం నిబద్ధతో పనిచేశారని కొనియాడారు.అలుపెరుగని అక్షర యోధుడికి కన్నీటి నివాళులు అర్పిస్తూ...వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నానని అన్నారు.

**ప్రజాస్వామ్యం కోసం పరితపించిన తీరు ఆదర్శప్రాయం: యనమల రామకృష్ణుడు**

నిజాలను ప్రజలకు చేరవేయాలి, ప్రభుత్వాలు ప్రజల కోసం పనిచేసేలా ఉండాలని తపించే ఏకైక వ్యక్తి చెరుకూరి రామోజీరావు అని టిడిపి సీనియర్ నేత, పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు.వాస్తవాలు మాత్రమే ప్రజలకు తెలియజేయాలని మీడియా వ్యవస్థను స్థాపించి, ప్రజలకు తోడుగా నిలిచారని, ఆయన మృతి మీడియా రంగానికి, తెలుగుజాతికి తీరనిలోటని యనమల నివాళులర్పించారు.

**రామోజీరావుకు అశ్రునివాళి: బాలకృష్ణ**

తెలుగు పత్రికారంగంలో మకుటం లేని మహారాజుగా రామోజీరావు వెలుగొందారని, ప్రముఖ నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. దేశ పత్రికారంగంలోనే ఓ కొత్త ఒరవడి సృష్టించి భావితరాల పత్రికా ప్రతినిధులకు మార్గదర్శిగా నిలిచారని అన్నారు. చిత్రసీమలో అదే తీరున సాగి ఉషోదయ కిరణాలను ప్రసరింపజేశారని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద స్టూడియోగా రామోజీ ఫిల్మ్‌సిటీని తెలుగు నేలపై నెలకొల్పారన్నారు. మా తండ్రి నందమూరి తారకరామారావుతో ఆయన అనుబంధం ప్రత్యేకమైనదని బాలకృష్ణ గుర్తుచేసుకున్నారు.

**అలుపెరుగని కృషీవలుడు: టిడిపి జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి**

అలుపెరుగని కృషి,పట్టుదల, అంకితభావం, ధృఢదీక్ష, పోరాటపటిమ, ప్రజాస్వామ్య పరిరక్షకు రామోజీరావుపర్యాయపదం అని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి పేర్కొన్నారు. వేలాది మందికి ఉపాధి కల్పించిన కల్పవృక్షం అన్నారు. రామోజీ జీవితాన్ని భావితరాలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

**తెలుగుజాతికి తీరనిలోటు: ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన**

రామోజీరావు మృతి తెలుగుజాతికి తీరని లోటని ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు నివాళులర్పించారు. మీడియా అధిపతిగా, ఫిల్మ్‌స్టూడియో అధినేతగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా నిలిచారన్నారు. రామోజీరావు మృతి మీడియా, చిత్రపరిశ్రమతో పాటు దేశానికి తీరనిలోటని నివాళులర్పించారు.

**ఆయన జీవితం ఆదర్శనీయం: టిడిపి పొలిట్ బ్యూరో టిడి జనార్దన్**

పత్రిక, టివి, సినిమా రంగాల్లో తనదైన ముద్రవేసి తెలుగు వారి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా ఇనుమడింపజేసిన చెరుకూరి రామోజీరావు మృతి బాధాకరమని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు టిడి జనార్దన్ పేర్కొన్నారు. రామోజీరావు మృతి తెలుగు జాతికి తీరనిలోటని పేర్కొన్నారు.

**నందమూరి కుటుంబం తరపున ప్రగాఢ సానుభూతి: నందమూరి రామకృష్ణ**

రామోజీరావు మరణం మనందరికీ తీరనిలోటని నందమూరి రామకృష్ణ నివాళులర్పించారు. మీడియా, జర్నలిజం లీడరే కాకుండా నిర్మాతగా, స్టూడియో అధినేతగా వివిధరంగాల్లోనూ చాలా మందికి ఉద్యోగాలు కల్పించి అందరినీ ఆదుకున్నారని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ మా కుటుంబం తరపున రామోజీరావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామని నందమూరి రామకృష్ణ పేర్కొన్నారు.

# మూడోసారి మోడీ

>> బంగ్లాదేశ్‌ప్రధానమంత్రి షేక్ హసీనా, సీషెల్స్ ఉపాధ్యక్షుడు అహ్మద్ ఆఫీఫ్‌లు ఇప్పటికే ఢిల్లీకి చేరుకున్నారు. ఇతర నేతల పరంగా మారిషస్ రిపబ్లిక్ ప్రధాని ప్రవింద్ జగన్నాథ్, మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్‌మొయిజ్జు, భూటాన్‌ప్రధాని త్సేరింగ్ తోబ్గే,శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింఘే, నేపాల్‌ప్రధాని పుష్పాకమల్ దహాల్‌లు ప్రచండలు కూడా హాజరుకానున్నారు. మాల్దీలు అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత భారత్‌కు తొలిసారి ఆయన పర్యటనకు వస్తున్నారు. భారత్ మాల్దీవులమధ్య సంబంధాలు కొంత క్షీణించిన సంగతి తెలిసిందే. ఆ దేశంలో ఏర్పాటుచేసిన మిలిటరీ స్థావరాలను ఎత్తివేయాలని, సైనికులు వెంటనే వెళ్లిపోవాలని హుకుం జారీచేసిన తర్వాత రెండుదేశాలమధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. మిలిటరీ సిబ్బంది స్థానంలో సివిలియన్ టెక్నికల్ సిబ్బంది అక్కడకువెళ్లారు. ఈనేపథ్యంలో మొయిజ్జు తొలిసారి భారత్‌పర్యటనకు వస్తున్నారు. ఈ ఏడాదిజనవరిలో రెండోసారి ప్రధానమంత్రిగా ఎన్నికయిన తర్వాత భూటాన్‌ప్రధాని తోబ్గే రెండోసారి భారత్‌కు వస్తున్నారు. ఇక బంగ్లాదేశ్‌నుంచి షేక్ హసీనా నాలుగోసారి ఎన్నికైన తర్వాత మొదటిసారి భారత్‌కు వచ్చారు. ప్రధాని ప్రమాణ స్వీకారానికి ఇరుగుపొరుగుదేశాలను ఆహ్వానించడం భారత్ విదేశాంగవిధానంలో ఒకభాగంగా మారింది. అంతకుముందు 2014, 2019ల్లో కూడా సార్క్‌దేశాలు, బిమ్‌స్టెక్ దేశాధినేతలు హాజరయ్యారు. కాగా ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలనుంచి ప్రధానిమోడీకి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, రష్యా అధ్యక్షుడు పుతిన్, బ్రిటన్‌ప్రధానిరిషిసునక్, ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌లు శుభాకాంక్షలు తెలిపినవారిలో ఉన్నారు.

# ఎపి ముందుకు

>> జరగాలని ఆదేశించారు. సిఎస్‌గా తనకు అవకాశం కల్పించిన నారా చంద్రబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. చంద్రబాబు ఈ నెల 12న ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ఆర్థిక స్థితిపై మన దగ్గర సమగ్ర సమాచారం ఉండాలనే విషయాన్ని గమనించాలన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ ఉన్నతాధికారి సత్య నారాయణతో సహా ఇతర ఆర్థికశాఖాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# రాజీనామా

>> ఓటమితో నా పదవికి రాజీనామా చేస్తున్నానని తెలిపారు. గత పాలకుల వైఫల్యంలో ప్రతినెల ఫైబర్ గ్రిడ్ కు 15 కోట్ల నష్టం వచ్చేదన్నారు.ఆ పరిస్థితులన్నింటిలోను మార్పును తీసుకుని వచ్చామన్నారు.ప్రస్తుతం ఫైబర్ గ్రిడ్ మంచి ఫలితాలను సాధించిందన్నారు.గత అయిదేళ్లలో రాష్ట్రం సంక్షేమాభివృద్ధి పదంలో ముందుకు సాగిందన్నారు.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:08/06/24

DAY - SINGAM SERIES Dr No:242
1st Prize Rs.100000/- 220201
2nd Prize Rs.7000/- 30539
3rd Prize Rs.3500/-
12529 13343 14588 24060 34364
53064 75662 78331 83558 97622
4th Prize Rs.200/-
0784 2260 3385 3841 4290 5655 6025
6698 7937 8309
5th Prize Rs.100/-
1045 1084 2464 4031 4723 5650 5911
8252 8620 9604
6th Prize Rs.50/-
0001 1257 2808 4803 6385 7782 8704
0119 1608 2945 4823 6434 7898 8803
0129 1703 3025 4978 6562 8010 9071
0298 1811 3027 5236 6638 8027 9223
0317 1939 3126 5321 6766 8081 9354
0508 2246 3287 5338 6801 8169 9385
0516 2357 3404 5454 6846 8248 9507
0529 2452 3482 5458 6867 8319 9659
0601 2675 3539 5530 6913 8326 9712
0618 2695 3935 5622 6922 8485 9735
0639 2722 4069 5695 7115 8507
0928 2759 4312 5890 7123 8556
0987 2782 4464 6003 7169 8587
1099 2783 4624 6052 7560 8614
1254 2791 4705 6279 7719 8675

DAY - KUIL SERIES Dr No:242
1st Prize Rs.100000/- 724204
2nd Prize Rs.7000/- 49557
3rd Prize Rs.3500/-
07763 10429 10457 10920 22412
35024 43560 50274 51760 68089
4th Prize Rs.200/-
0938 0959 2202 2463 2817 4380 8807
9061 9584 9809
5th Prize Rs.100/-
2159 3045 5654 6972 6992 7050 8286
8416 9298 9453
6th Prize Rs.50/-
0044 1455 3807 4764 6221 7714 9340
0123 1770 3819 4793 6269 7998 9393
0182 1771 3869 4798 6502 8147 9670
0257 1856 4130 4865 6747 8192 9672
0389 1881 4187 4904 6796 8255 9765
0445 2263 4214 5040 6865 8386 9779
0579 2391 4256 5064 6876 8441 9890
0637 2401 4281 5068 6878 8493 9928
0913 2509 4318 5102 7104 8615 9943
0963 2649 4331 5423 7180 8746 9996
0972 2863 4481 5646 7353 8751
1014 2879 4531 5690 7474 8772
1323 3215 4685 5893 7598 8847
1354 3380 4717 6008 7601 8924
1377 3571 4720 6026 7686 9208

**ROSA DEAR DIAMOND SATURDAY**
DrawDate on:08/06/24

DAY - ROSA SERIES Dr No:242
1st Prize Rs.100000/- 569888
2nd Prize Rs.7000/- 71808
3rd Prize Rs.3500/-
01466 08117 16477 43394 49855
54515 62656 70193 83692 91833
4th Prize Rs.200/-
0823 2094 2276 4164 5265 6576 7546
9070 9310 9450
5th Prize Rs.100/-
0274 3045 3201 4105 4971 5163 5695
8507 9501 9833
6th Prize Rs.50/-
0186 1505 3502 4369 6039 7118 8608
0357 1527 3600 4379 6150 7161 9152
0417 1674 3615 4529 6196 7319 9404
0503 1892 3637 4581 6259 7583 9615
0552 2147 3651 4619 6500 7620 9677
0615 2173 3666 4632 6501 7858 9682
0635 2186 3694 4734 6547 7951 9728
0720 2320 3857 4844 6601 8021 9850
0811 2371 4015 5303 6782 8141 9885
0956 2376 4050 5315 6784 8281 9928
1070 2860 4070 5340 6974 8372
1144 2913 4122 5599 7014 8379
1297 3117 4159 5677 7068 8504
1392 3349 4185 5747 7085 8509
1401 3388 4238 5990 7096 8520

DAY - DEAR SERIES Dr No:242
1st Prize Rs.100000/- 356979
2nd Prize Rs.7000/- 24731
3rd Prize Rs.3500/-
20782 24296 36210 51308 55162
64826 72141 73989 75642 93946
4th Prize Rs.200/-
0693 3090 3445 3480 3578 3711 4551
4832 6229 6703
5th Prize Rs.100/-
1734 2372 3179 4510 4739 6549 7219
7347 7826 8072
6th Prize Rs.50/-
0060 1502 3228 4392 6029 7317 8901
0410 1721 3281 4531 6051 7420 9122
0465 1965 3312 4653 6137 7640 9262
0509 1967 3335 4909 6481 7823 9312
0766 2242 3402 4997 6504 8050 9494
0796 2343 3470 5151 6686 8081 9542
0799 2396 3520 5153 6741 8324 9617
0845 2558 3538 5164 6767 8373 9813
0878 2631 3714 5306 6782 8412 9906
0952 2666 3737 5664 6916 8661 9996
1006 2760 4219 5727 7109 8799
1117 2858 4227 5866 7149 8829
1118 2900 4284 5891 7201 8844
1236 3002 4288 5901 7304 8863
1357 3200 4299 5959 7314 8897

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:08/06/24

DAY - THANGAM SERIES Dr No:242
1st Prize Rs.100000/- 576722
2nd Prize Rs.7000/- 89840
3rd Prize Rs.3500/-
17302 20719 21209 23548 23598
27168 40784 55774 80024 89986
4th Prize Rs.200/-
0926 1208 1828 2379 4394 7756 7819
8142 8283 9143
5th Prize Rs.100/-
0273 1095 1266 2118 3730 5919 7729
8655 8662 9733
6th Prize Rs.50/-
0005 1448 2789 4719 5710 7574 9178
0053 1549 2826 4730 5980 7610 9273
0140 1560 3023 4859 6002 7746 9330
0253 1652 3156 4910 6005 7802 9407
0301 1712 3222 4922 6125 7840 9437
0583 1737 3490 5013 6443 7864 9445
0686 2039 3625 5017 6465 8280 9449
0728 2046 3779 5050 6531 8331 9489
0770 2168 4031 5201 6943 8395 9982
0795 2226 4054 5265 7059 8478 9994
0858 2276 4285 5502 7160 8673
0976 2343 4371 5518 7450 8816
1034 2554 4379 5626 7454 8844
1215 2664 4575 5632 7499 8970
1256 2770 4710 5696 7529 9004

DAY - VAIRAM SERIES Dr No:101
1st Prize Rs.50000/- 982313
2nd Prize Rs.7000/- 94470
3rd Prize Rs.3500/-
13124 13446 18541 32417 41171
44788 67376 75906 77560 90044
4th Prize Rs.200/-
0543 0766 1341 3886 4797 5492 5545
6023 6662 7154
5th Prize Rs.100/-
1452 1705 2015 3236 4624 5120 7309
7699 7980 9719
6th Prize Rs.50/-
0031 1746 3530 4892 6042 7727 8987
0090 1801 3694 4985 6160 7763 9045
0405 1981 3844 4993 6201 7808 9110
0418 2056 3877 5002 6288 7824 9142
0558 2070 3956 5063 6304 7831 9166
0573 2514 4111 5078 6426 7883 9291
0822 2650 4168 5118 6483 8083 9398
0930 2673 4233 5138 6634 8090 9580
0940 3060 4274 5140 6641 8166 9771
1059 3069 4310 5225 6881 8176 9838
1289 3171 4391 5592 6910 8243
1315 3179 4647 5723 7051 8322
1428 3215 4767 5811 7137 8536
1461 3271 4793 5936 7530 8537
1708 3420 4848 5942 7680 8870

**MALLAMERAM MANI SKILL SATURDAY**
DrawDate on:08/06/24

DAY - MALLAMERAM SERIES Dr No:242
1st Prize Rs.50000/- 134230
2nd Prize Rs.7000/- 25815
3rd Prize Rs.3500/-
00037 05204 23252 23523 30450
40753 44693 47606 53036 54453
4th Prize Rs.200/-
1411 2982 3225 3427 4460 5066 5673
6642 8846 9316
5th Prize Rs.100/-
1304 1350 1711 2833 5763 7075 7318
8112 9230 9847
6th Prize Rs.50/-
0032 0816 2270 3728 5135 6894 8719
0096 0826 2275 3765 5376 6968 8749
0126 0904 2360 3829 5529 7025 8850
0161 0985 2692 3892 5665 7315 8899
0170 1129 2977 3913 5761 7355 9152
0219 1210 3052 3920 5966 7558 9194
0283 1264 3098 4004 6117 7809 9489
0296 1345 3102 4132 6251 7919 9528
0346 1369 3209 4240 6322 8015 9545
0433 1634 3283 4395 6371 8167 9872
0522 1682 3410 4410 6378 8403
0591 1942 3553 4613 6450 8406
0725 2014 3574 4747 6685 8449
0774 2104 3606 4911 6693 8462
0880 2206 3655 5025 6745 8624

DAY - MANI SERIES Dr No:101
1st Prize Rs.50000/- 514714
2nd Prize Rs.7000/- 62766
3rd Prize Rs.3500/-
01705 02768 08298 08864 24656
32028 32938 60608 74112 79408
4th Prize Rs.200/-
0648 1139 2292 2388 2713 2834 3122
3997 5953 6735
5th Prize Rs.100/-
1446 4120 4362 4799 5154 6560 7852
7909 9613 9658
6th Prize Rs.50/-
0004 1519 3150 4309 5998 7682 8703
0053 1567 3277 4322 6403 7710 8854
0195 1934 3306 4383 6495 7817 9041
0303 2020 3348 4464 6554 7883 9268
0684 2081 3383 4525 6557 7945 9315
0733 2201 3414 4570 6731 7957 9396
0743 2213 3763 4778 6807 8056 9484
0764 2458 3801 4812 7053 8093 9708
0793 2551 3819 4847 7235 8225 9728
1030 2556 4066 5027 7367 8240 9894
1031 2591 4093 5478 7421 8315
1087 2832 4115 5513 7425 8316
1150 3003 4183 5534 7474 8355
1441 3092 4290 5897 7486 8384
1499 3109 4293 5987 7621 8625

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:08/06/24

DAY - KUMARAN SERIES Dr No:242
1st Prize Rs.50000/- 442148
2nd Prize Rs.7000/- 67469
3rd Prize Rs.3500/-
12266 20701 22055 48094 51121
59246 63126 70081 70208 84977
4th Prize Rs.200/-
2152 2183 3026 3127 3895 4404 6293
6664 8553 8976
5th Prize Rs.100/-
0363 0969 2382 3201 4809 5014 6035
6357 9025 9164
6th Prize Rs.50/-
0031 1840 3124 4873 6140 7279 8961
0110 1872 3225 4939 6156 7360 9083
0344 1878 3420 4979 6171 7507 9191
0402 2091 3452 5178 6286 7550 9351
0408 2125 3623 5215 6541 7591 9560
0489 2201 3684 5219 6637 7601 9623
0533 2276 3732 5278 6677 7713 9759
0544 2498 3862 5287 6825 7773 9798
0573 2539 3927 5422 6993 7804 9893
1484 2771 3944 5523 7008 7862 9929
1580 2804 4124 5727 7025 7988
1603 2860 4211 5890 7033 8273
1673 2865 4235 5988 7158 8311
1691 2943 4375 6004 7171 8372
1747 3085 4457 6129 7178 8583

DAY - VISHNU SERIES Dr No:242
1st Prize Rs.50000/- 652513
2nd Prize Rs.7000/- 42725
3rd Prize Rs.3500/-
12674 13285 20912 31318 44874
54388 61123 70224 85720 99875
4th Prize Rs.200/-
0047 0568 2360 3464 4917 5779 5786
5868 8549 9597
5th Prize Rs.100/-
1387 1720 4704 4806 4860 6111 7706
8220 8221 9319
6th Prize Rs.50/-
0403 1787 3344 5454 6825 7903 9010
0404 1882 3979 5492 6941 8014 9124
0505 1927 4029 5719 7008 8028 9173
0599 1998 4047 5813 7095 8107 9250
0619 2108 4164 5987 7172 8113 9276
0646 2545 4254 6006 7178 8296 9334
1132 2622 4276 6036 7244 8386 9740
1206 2858 4669 6130 7316 8435 9761
1252 2957 4737 6159 7463 8446 9793
1279 3076 4965 6423 7512 8454 9841
1292 3093 5069 6429 7515 8482
1347 3149 5206 6443 7516 8784
1550 3291 5301 6545 7630 8898
1567 3308 5304 6575 7638 8906
1707 3327 5451 6760 7756 9004

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:08/06/24

SWARNALAXMI SERIES Dr No:242
1st Prize Rs.50000/- 672812
2nd Prize Rs.1000/- 94179
3rd Prize Rs.3500/-
15497 26505 26958 37809 48714
59340 61272 72315 83199 83878
4th Prize Rs.200/-
0426 0541 0557 1762 2344 2611 3049
5215 5383 8263
5th Prize Rs.100/-
0253 0966 1399 3391 4387 5008 5034
5554 7575 8974
6th Prize Rs.50/-
0084 1459 3070 5165 7001 8104 9259
0089 1857 3078 5267 7008 8141 9267
0411 1859 3342 5510 7009 8245 9553
0500 2022 3386 5605 7027 8335 9590
0532 2031 3418 5652 7288 8371 9715
0698 2038 3685 5768 7367 8596 9724
0718 2040 3798 5788 7611 8666 9766
0720 2309 3934 5899 7614 8671 9792
0807 2464 3978 5917 7711 8686 9801
0833 2562 4100 5921 7720 8697 9961
0986 2564 4578 6070 7725 8895
1100 2695 4634 6445 7831 8932
1115 2722 4964 6638 7900 8978
1160 2905 5001 6705 7937 9047
1170 2991 5025 6955 7977 9253

DAY - LION SERIES Dr No:101
1st Prize Rs.50000/- 836269
2nd Prize Rs.1000/- 36548
3rd Prize Rs.3500/-
14555 25434 36909 47992 58601
69941 71605 82983 93187 93625
4th Prize Rs.200/-
0652 1964 2215 2386 2586 2974 4682
6027 6121 9324
5th Prize Rs.100/-
0934 1702 2114 2873 5008 5348 6423
7527 8000 9818
6th Prize Rs.50/-
0201 2033 3273 4947 6355 7598 8959
0339 2067 3469 4950 6367 7628 9025
0388 2081 3476 5020 6575 7643 9176
0389 2284 3818 5074 6679 7688 9312
0558 2346 3867 5093 6687 7894 9418
0573 2396 3917 5317 6704 8104 9575
0613 2458 3985 5513 7092 8112 9641
0620 2565 4153 5522 7124 8203 9773
0641 2589 4295 5846 7127 8262 9779
0717 2871 4387 5938 7133 8570 9868
0823 2928 4444 5966 7372 8592
1187 2934 4458 5988 7414 8633
1279 2984 4820 6104 7458 8694
1333 3172 4876 6158 7480 8782
1581 3191 4913 6218 7584 8815

## పలుమార్లు రామోజీతో చర్చించి
# నిర్ణయాలు తీసుకున్నా
### ధర్మానికి కట్టుబడి సమాజహితం కోసం పనిచేశారు: చంద్రబాబు

**అమరావతి, జూన్8, ప్రభాతవార్త ప్రతినిధి:** యుగపురుషుడిలా వెలిగిన రామోజీరావు మరణం జీర్ణించుకోలేనిదని టిడిపి అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అన్నారు. సమాజ హితం కోసం అనునిత్యం కష్టపడ్డ వ్యక్తి రామోజీరావు అని కొనియాడారు. హైదరాబాద్‌లోని ఫిల్మ్‌సిటీలో రామోజీరావు పార్థివ దేహానికి పూలమాల వేసి చంద్రబాబు, భువనేశ్వరి నివాళులర్పించారు. రామోజీరావు కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ, రామోజీరావు మృతి బాధాకరమని అన్నారు. రామోజీరావు తనకు 40 ఏళ్లుగా సుపరిచితులని, అనునిత్యం తెలుగుజాతి కోసం, సమాజ హితం కోసం ఆయన కృషిచేశారని తెలిపారు. మార్మూల గ్రామంలో జన్మించిన ఆయన అసాధారణ విజయాలు సాధించారని తెలిపారు. ఈనాడు, ఈటివి వంటి సంస్థలతో ప్రజలకు చేరువయ్యారని అన్నారు.దేశంలోనే అత్యున్నత ప్రమాణాలతో రామోజీ ఫిల్మ్‌సిటీని నిర్మించారని, ఫిల్మ్‌సిటీ వల్ల హైదరాబాద్‌లో టూరిజం పెరిగి రాష్ట్రానికి ఆదాయం వచ్చిందన్నారు.అలాంటి ఆలోచనలు చేసిన మహావ్యక్తి దూరమవ్వటం బాధాకరమని అన్నారు. తెలుగుజాతి వెలుగు రామోజీరావు అని, తెలుగుజాతి గుండెల్లో ఆయన చిరస్థాయిగా ఉంటారన్నారు. రామోజీ రావు లేకపోయినాఆయన రగిల్చిన స్ఫూర్తి అందరిలో ఉంటుందన్నారు. అనేక సందర్భాల్లో రామోజీరావుతో చర్చించి నేను నిర్ణయాలు తీసుకున్నానని చంద్రబాబు అన్నారు.

# గుండెల్లో రైళ్లు

>> మండల పరిషత్‌లలో కొంతమంది అధికారుల తీరు ఏకపక్షంగా సాగింది. వీరు వైఎస్సార్సీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేల మాటలకు విలువ ఇస్తూ పెట్రేగిపోయారు. ఈ నేపథ్యంలో చిత్తూరు జిల్లాలో అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలపై కొంతమంది పోలీసు అధికారులు వైఎస్సార్సీ నేతల ప్రోద్బలంతో కేసులు బనాయించారు. చివరకు గతేడాది ప్రతిపక్ష నేతగా ఉన్న కాబోయే సిఎం చంద్రబాబునాయుడుపై కూడా కేసులు నమోదయ్యాయి. గతేడాది ఆరంభంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కుప్పం నుంచి ప్రారంభించిన యువగళం పాదయాత్రకు అవరోధాలు కల్పించడం, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటన సందర్భంగా గతేడాది అప్పటి పోలీసు ఉన్నతాధికారులు పర్యటనకు అడ్డుతగలడం వంటి చర్యలకు ఉపక్రమించారు. ప్రధానంగా అప్పట్లో చిత్తూరు జిల్లాలో పనిచేసిన ఇప్పుడు వేరే ప్రాంతాలకు బదిలీ అయిన ఓ ఎస్పీ స్థాయి అధికారి, మరో డిఎస్పీ, ఇద్దరు సిఐలు, ప్రస్తుతం జిల్లాలో పనిచేస్తున్న ఇద్దరు సిఐల తీరు తీవ్ర వివాదాస్పదమైంది. ఈ నేపథ్యంలో ఈ పోలీసు అధికారులపై టిడిపి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందోననే ఉత్కంఠ పోలీసు శాఖలో సైతం నెలకొంది. మరో పక్క జిల్లాలో మైనింగ్ అధికారులు కొంతమంది కూడా అప్పట్లో వైఎస్సార్సీ నేతలకు అనువుగా కోరిన చోట్ల గ్రానైట్ క్వారీలు, క ంకర ఫ్యాక్టరీలకు అనుమతులు ఇచ్చారని సమాచారం. ఇక రెవెన్యూ శాఖలో అయితే జిల్లాలోని కుప్పం నియోజకవర్గంలో పనిచేసిన ఓ ఇద్దరు తహశీల్దార్ల తీరు వివాదాస్పదమైంది.

ఈ ఇద్దరు తహశీల్దార్లు వారు పనిచేసిన మండలాల్లో వైఎస్సార్సీ నేతలకు అనుకూలంగా పనిచేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఇబ ్బడి ముబ్బడిగా డికెటి స్థలాలను సైతం కొంతమంది నేతలకు ధారాదత్తం చేశారని సమాచారం. జిల్లాలోని కొన్ని మండలాల్లో పలువురు మండల పరిషత్ అధికారులు వైఎస్సార్సీ ప్రజాప్రతినిధుల మాటలకు తలొగ్గి ఇష్టారాజ్యంగా నిధులు దుర్వినియోగం చేశారనే ఆరోపణలు సైతం వినవస్తున్నాయి. ఇలా ఈ ఐదేళ్ల కాలంలో ఒక్కో ప్రభుత్వ శాఖలో తవ్వేకొద్దీ అక్రమాలు వెలుగుచూసే అవకాశాలు లేకపోలేదు. ఈ నేపథ్యంలో చిత్తూరు జిల్లాలో ఈ ఐదేళ్లలో అధికార పార్టీకి అంటకాగిన ఆయా ప్రభుత్వ శాఖల్లోని కొంతమంది అధికారులపై కొత్త ప్రభుత్వం ఎలాంటి చర్యలకు ఉపక్రమిస్తుందోననే చర్చ ఇప్పుడు హాట్ టాఫిక్‌గా మారిపోయింది.

## వారం - వర్జ్యం

తేది : 09-06-2024, ఆదివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
తదియ మ.3.45,
పునర్వసు రా.8.19,
వర్జ్యం ఉ.8.01-9.39, 2) తె.4.46-6.27,
దు.సా.5.00-5.53
శుభ సమయం : ఉ.10.00-10.45,
సా.6.45-7.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక లావాదేవీలు ప్రోత్సాహకరంగా వుంటాయి. పనులలో తొందరపాటు వద్దు.

**వృషభం :** కుటుంబ సభ్యులతో కలిసి ఉల్లాసంగా గడుపుతారు. కోపతాపాలకు దూరంగా వుండండి.

**మిథునం:** సంఘంలో గౌరవం. ఆకస్మిక ధనలాభం. కుటుంబ సభ్యుల సలహాతో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

**కర్కాటకం :** ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగుతారు. పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**సింహం:** ముఖ్యమైన పనుల్లో జాప్యం జరిగినా పూర్తి చేస్తారు. ప్రయాణాలలో లాభాలు పొందుతారు.

**కన్య :** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. జీవిత భాగస్వామి నుండి సహాయ సహకారాలు అందుతాయి.

**తుల :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**వృశ్చికం:** ఇంటి విషయాలపై శ్రద్ధ చూపుతారు. కీలక నిర్ణయాలలో స్వంత ఆలోచనలు శ్రేయస్కరం.

**ధనుస్సు:** పనులు నిదానంగా సాగుతాయి. వివాదాలకు దూరంగా వుండండి. ధనలాభం.

**మకరం:** ఆరోగ్యం సమస్యలు తీరి ఊరట చెందుతారు. ఋణాలు కొంత వరకు తీరుతాయి.

**కుంభం:** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. మీ మాటకు విలువ పెరుగుతుంది.

**మీనం :** పాత మిత్రులను కలిసి కష్ట సుఖాలను పంచుకుంటారు. ఉద్యోగ, వివాహయత్నాలు అనుకూలిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

9-6-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 130 పేజీలు: 10+4 వెల: 8.00


వాయనాడ్ సీటుకు రాహుల్ గుడ్‌బై!

లోక్‌సభ ఫలితాలపై అంచనాలు తప్పాయి: పికె

5లో

# మూడోసారి మోడీ

## ప్రధానిగా నేడు పదవీ ప్రమాణం

ముహూర్తం సాయంత్రం 7.15 గం.

రాష్ట్రపతి భవన్ వద్ద భారీ ఏర్పాట్లు

పలుదేశాల అధ్యక్షులు, పిఎంలు సహా 8 వేల మంది అతిథుల రాక

మోడీతో పాటు కొందరు కేబినెట్ మంత్రుల ప్రమాణం



**న్యూఢిల్లీ, జూన్ 8:** ఎన్డీయే కూటమి ఆధ్వర్యంలో మూడోసారి ప్రధాని పదవిని చేపట్టనున్న ఎన్డీయే పక్షనేత నరేంద్రమోడీ ప్రమాణస్వీకారోత్సవానికి విదేశీ అతిథులు ఒక్కొక్కరుగా వస్తున్నారు. ఆదివారం సాయంత్రం రాష్ట్రపతిభవన్‌లో మోడీ సాయంత్రం 7.15 గంటలకు భారత ప్రధానిగా ప్రమాణం చేయనున్నారు. ఈ కార్యక్రమం కోసమని ఢిల్లీ మొత్తం భద్రతను కట్టుదిట్టంచేసారు. జవహర్‌లాల్‌నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి దేశ ప్రధాని అయింది నరేంద్రమోడీయే. ప్రమాణ స్వీకారం సందర్భంగా రాష్ట్రపతిభవన్ పరిసరాల్లో మూడంచెలభద్రత ఏర్పాటుచేసారు. ఢిల్లీని నోఫ్లైజోన్‌గా కూడాప్రకటించారు. డ్రోన్‌లు, పారా గ్లైడర్లు, ఎయిర్‌బెలూన్స్ లాంటివి ఎగురవేయకుండా నిషేధం విధించారు. ఎన్ఎస్జీ కమాండోలు, స్నిఫర్లను మొహరించారు. రాష్ట్రపతి భవన్‌కు విశిష్ట అతిథులు వచ్చే మార్గాల్లో డ్రోన్లను మొహరించారు. నేతలు బసచేసే హోటళ్లు కట్టుదిట్టమైన రక్షణ వలయంలో ఉన్నాయి. స్కానింగ్ వంటి వాటికోసం కృత్రిమమేధ సాంకేతికతను వినియోగిస్తున్నారు. రాష్ట్రపతిభవన్ లోపల బయట కూడా మూడంచెల భద్రత కొనసాగుతుంది. రాకపోకల వేళ వేదికవద్దకువెళ్లే పలుమార్గాలను మూసివేయాలని చూస్తున్నారు. ఆదివారం ఉదయంనుంచే ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నారు. ఢిల్లీ సరిహద్దుల్లో తనిఖీలను కూడా తీవ్రంచేసారు.

వివిధరంగాలకు చెందిన సుమారు ఎనిమిదివేల మంది అతిథులు వస్తున్నట్లు సమాచారం.ప్రధానిగా మోడీతోపాటే మరి కొందరు సీనియర్ నాయకులు కేంద్రమంత్రులుగాప్రమాణస్వీకారంచేయనున్నారు. అయితే మంత్రులుగా ప్రమాణంచేసే నేతల పేర్లను మాత్రం గోప్యంగా ఉంచారు. అలాగే ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించిన ఇరుగుపొరుగు దేశాధినేతలు ఒక్కొక్కరుగా వస్తున్నారు. >>2



ఈనాడు సంస్థల అధినేత, పద్మవిభూషణ్

# రామోజీ రావు ఇక లేరు

అస్వస్థతతో ఆస్పత్రిలో కన్నుమూత

అధికార లాంఛనాలతో నేడు హైదరాబాద్‌లో అంత్యక్రియలు

నేడు, రేపు సంతాపదినాలుగా ప్రకటించిన ఎపి ప్రభుత్వం

నివాళులర్పించిన రాష్ట్రపతి, ప్రధాని, సిఎంలు, ప్రముఖులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్8:** ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావు కన్నుమూశారు. ఈనెల 5న ఆయనకు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురవడంతో హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన శనివారం తెల్లవారుజామున 4.50 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఫిల్మ్‌సిటీలోని నివాసానికి ఆయన పార్థివ దేహాన్ని >>2



## అన్ని రంగాల్లో ఎపి ముందుకు

- సిఎస్ నీరబ్ కుమార్

**విజయవాడ,జూన్8,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందంజన నిలిపేందుకు శక్తివంచనలేని కృషి చేస్తామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ స్పష్టం చేసారు.ప్రభుత్వ నిర్దేశిత ప్రాధాన్యాలకు అనుగుణంగా తమ పనితీరు ఉంటుందని తెలిపారు. అభివృద్ధి సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో మరింత సమర్ధవంతంగా అమలు చేసేందుకు కృషి చేస్తానన్నారు. సిఎస్ నీరబ్ కుమార్ నిన్ననే బాధ్యతలు స్వీకరించారు.శనివారం ఆయన సచివాలయంలో ఆర్ధిక శాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎపి ఆర్ధిక పరిస్థితిపై ఆయన కీలకంగా చర్చించారు.ప్రభుత్వ ప్రస్తుత ఆర్ధిక స్థితి, ఆయా పథకాలకు అయ్యే వ్యయం.ఏ రంగాల్లో ప్రభుత్వానికి ఆదాయం లభిస్తోంది.సంక్షేమానికి చేసే వ్యయంపై ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఆయా రంగాలకు చెందిన అంశాలన్నింటిని క్రోడికరిస్తూ రాష్ట్ర ఆర్ధిక పరిస్థితిపై వెంటనే నివేదిక సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను నీరబ్ కుమార్ ఆదేశించారు.ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలకుఅనుగుణంగాఅభివృద్ధి సంక్షేమం >>2

## చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి

# భారీ ఏర్పాట్లు

హాజరుకానున్న ప్రధాని మోడీ, పలువురు కేంద్రమంత్రులు, సిఎంలు

ఏర్పాట్లను సమీక్షించిన ఆర్ అండ్ బి ప్రధాన కార్యదర్శి ప్రద్యుమ్న



చంద్రబాబు ప్రమాణ స్వీకార ఏర్పాట్లపై శనివారం సమీక్ష జరుపుతున్న అర్‌అండ్‌బి ప్రధానకార్యదర్శి ప్రద్యుమ్న

**గన్నవరం(కృష్ణా), జూన్ 8, ప్రభాతవార్త :** ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భారీమెజార్టీ సీట్లు సాధించి అధికారం పీఠం కైవశం చేసుకున్న టిడిపి అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా గన్నవరం విమానాశ్రయం సమీపంలోని కేసరపల్లిలో ఈనెల 12వతేదీ ఉదయం జరిగే ప్రమాణ స్వీకారోత్సవానికి అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ఈకార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోడీతో పాటు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర మంత్రులు, పలువురు విఐపిలు హాజరు కానుండటంతో అధికారులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం కోసం ముందుగా వివిధ ప్రాంతాలు పరిశీలించినప్పటికీ ప్రధాన రాక సందర్భంగా భద్రతాపరమైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని టిడిపి నాయకులు అధికారులు ఈకార్యక్రమం నిర్వహణకు కేసరపల్లి అనువుగా ఉంటుందని నిర్ణయించారు. కేసరపల్లిలోని ఐటిపార్కు పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈమేరకు శనివారం గన్నవరం విమానాశ్రయంలోని సమావేశ మందిరంలో రోడ్డుభవనాలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రద్యుమ్న అదనపు డిజి ఎస్.బాగ్చీ, ఐజిలు రాజశేఖర్‌బాబు, అశోక్‌కుమార్, విజయవాడ పోలీస్ కమీషనర్ రామకృష్ణ, కృష్ణ, ఎన్టీఆర్‌జిల్లాల కలెక్టర్‌లు డికె.బాలాజీ, ఢిల్లీరావు, జిల్లా ఎస్పీ నయీం అస్మిలతో సమావేశం నిర్వహించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై చర్చించి పలు సూచనలు ఇచ్చారు. ఈసందర్భంగా >>7

## కొందరు అధికారుల

# గుండెల్లో రైళ్లు

గత ప్రభుత్వంలో ఏకపక్షంగా వ్యవహరించిన ఆరోపణలు

కొత్త ప్రభుత్వం ఏచర్య తీసుకుంటుందోనని ఆందోళన

**కుప్పం, జూన్ 8 ప్రభాతవార్త:** వైఎస్సార్సీ ప్రభుత్వ పాలనలో ఏకపక్షంగా వ్యవహరించిన పలువురు ప్రభుత్వ అధికారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. కొత్త ప్రభుత్వం ఏ క్షణాన ఏ నిర్ణయం తీసుకుంటుందోననే ఆందోళన వారిలో నెలకొంది. ప్రధానంగా చిత్తూరు జిల్లాలో కొంతమంది పోలీసు అధికారులు, రెవెన్యూ, మున్సిపల్ అధికారుల వ్యవహార శైలి వారికి ఇప్పుడు తలనొప్పులు తెచ్చిపెడుతోంది. వైఎస్సార్సీ ప్రభుత్వం అధికా రంలో ఉన్నసమయంలో చిత్తూరు జిల్లాలోఉన్న కొంతమంది పోలీసుఅధికారులు, జిల్లా పరిషత్, మైనింగ్, రెవెన్యూ, రిజిస్ట్రేషన్, ఇరిగేషన్, >>2



ఎస్ఎఫ్ఎల్ చైర్మన్

## గౌతంరెడ్డి రాజీనామా

**విజయవాడ,జూన్8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఫైబర్‌నెట్ లిమిటెడ్ (ఎపీఎస్ఎఫ్ఎల్) చైర్మన్ పదవికి వైకాంగ్రెస్ పార్టీ నేత పూనూరి గౌతంరెడ్డి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్సీ >>2

## జవహర్ రెడ్డికి 27 దాకా సెలవు మంజూరు

**విజయవాడ జూన్ 8 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్.జవహర్ రెడ్డికి ఈనెల 7వ తేదీ నుండి 27వ తేదీ వరకూ 21 రోజులపాటు సెలవు మంజూరు చేస్తూ సాధారణ పరిపాలనశాఖ జిఓఆర్టీ సంఖ్య 1058 ద్వారా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. సెలవు అనంతరం డా.జవహర్ రెడ్డి తదుపరి పోస్టింగ్‌కోసం సాధారణ పరిపాలన శాఖలో రిపోర్టు చేయాల్సిందిగా సిఎస్ పేర్కొన్నారు.

# విపక్ష నేతగా రాహుల్

## కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానం

భారత్ జోడోయాత్ర, న్యాయ్‌యాత్రతో రాహుల్ కీలకపాత్ర పోషించారని సిడబ్ల్యుసి ప్రశంస

ఖర్గే అధ్యక్షతన సమావేశానికి సోనియా, ప్రియాంక, మనీష్ తివారి, సిఎం రేవంత్ ప్రభృతులు హాజరు



**న్యూఢిల్లీ, జూన్ 8:** ఎన్నికలనంతరం తొలిసారి సమావేశం అయిన కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీలో ఎఐసిసి మాజీఅధ్యక్షుడు రాహుల్‌గాంధీని లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడుగా నియమిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించింది. ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలి, కేరళలోని వాయనాడు రెండింటా కూడా భారీ మెజార్టీతో గెలిచారు. వర్కింగ్‌కమిటీ సమావేశం తర్వాత కాంగ్రెస్ ఎంపి కుమారి సెల్జా మాట్లాడుతూ రాహుల్‌గాంధీని లోక్‌సభ పక్షనేతగా ఎన్నికచేయాలని వర్కింగ్‌కమిటీ నిర్ణయించిందని అన్నారు. అలుప్పూజనుంచి కొత్తగా లోక్‌సభకు ఎన్నికయిన కెసి వేణుగోపాల్ మాట్లాడుతూ వర్కింగ్‌కమిటీ ఏకగ్రీవంగా రాహుల్ గాంధీని ప్రతిపక్ష నేత బాధ్యతలు తీసుకోవాలని కోరిందని చెప్పారు.

ఎన్నికల ప్రచారంలో పార్టీ విజయానికి రాహుల్ గాంధీ విశేష కృషిచేసారని అన్నారు. భారత్‌జోడో యాత్ర, భారత్‌జోడో న్యాయ్‌యాత్ర రెండూ విజయవంతంగా నిర్వహించి పార్టీకి జవసత్వాలు మరింతగాపెంచారని సమావేశంలో నేతలు ప్రశంసించారు. జాతీయ రాజకీయాల్లో ఈ రెండు యాత్రలు ఎంతో కీలక పాత్రపోషించాయని, లక్షలాది పార్టీ వర్కర్లు, కోట్లాది మంది ఓటర్లలో విశ్వాసాన్ని పెంపొందించాయని అన్నారు. రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారం ఏకైక లక్ష్యంతో నడిచిందని, రాజ్యాంగపరిరక్షణ ఏకైక అజెండాతో ముందుకువెళ్లిందని అన్నారు. పాంచ్‌న్యాయ్; పచ్చీస్ గ్యారంటీ పథకం కూడా ఎన్నికల ప్రచారంలో విశేషంగా పనిచేసిందని అత్యంత ప్రభావం చూపించిందని అన్నారు. రెండు యాత్రల్లోను ప్రజలతో మమేకం అయి రాహుల్ వారి సమస్యలను విన్నారని అన్నారు. రైతులు, యువత, మహిళలు, కార్మికులు, దళితులు, ఆదివాసీలు, ఒబిసిలు, మైనార్టీలు అన్ని వర్గాలు కూడా రాహుల్‌యాత్రకు సంపూర్ణ మద్దతు ప్రకటించాయని పార్టీ సమావేశంలో >>7



శనివారం మీడియాతో మాట్లాడుతున్న పోలీసులు

## ఛత్తీస్‌ఘఢ్‌లో భారీ ఎన్ కౌంటర్

ఆరుగురు మావోయిస్టులు మృతి

పెద్ద ఎత్తున ఆయుధ సామాగ్రి స్వాధీనం

వివరాలు వెల్లడించిన బస్తర్ రేంజ్ ఐజి సుందర్ రాజన్

**చర్ల ప్రభాతవార్త:** ఛత్తీస్‌ఘఢ్‌లో వరస ఎన్ కౌంటర్లు చోటుచేసుకుంటున్నాయి. నారాయణపూర్ దంతెవాడ సరిహద్దులోని ముంగోడి గోబెల్ గుబుమ్ అదర్ వేద వహికల్ ఛోటెటొడెబెడ అటవి ప్రాంతాల గ్రామ సమీపంలో తూర్పు బస్తర్ డివిజన్‌లోని అమ్ డై ఏరియా కమిటీ సమావేశం అయ్యారని పోలీసులు సమాచారం అందటంతో ఆ ప్రాంతంలో కూబింగ్ చేపట్టిన భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడటంతో ఇరువర్గాల మధ్య కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించి బస్తర్ రేంజి ఐజి సుందర్ రాజన్ వివరాలు వెల్లడించారు. మావోలకు భద్రతా బలగాలకు జరిగిన కాల్పుల నంతరం ఘటనా ప్రాంతాన్ని పరిశీలించిన భద్రతా బలగాలకు రెండు 303 రైఫిల్స్ ఒక మ్యాగజైన్ 315 బోర్ రైఫిల్ బిజిఎల్ లాంఛర్ 12 బోర్ రైఫిల్ సెల్ ఫోన్‌లు ఎస్ఎల్ఆర్ రైఫిల్ 100 మీటర్ల వైర్ 1 1/2 కేజి గల రైస్ కుక్కర్ మందుపాతర పిఐడి బ్యాగ్ మల్టీ మీటర్ ప్లాస్టిక్ పేలుడు పదార్థాలు ఇతర నిత్యవసర వస్తువులు లభించాయని పోలీస్ ఉన్నతాధికారులు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో నారా >>7

## నామినేటెడ్ పోస్టుల తొలగింపునకు ఆదేశాలు

**విజయవాడ,జూన్8,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ నామినేటెడ్ పోస్టుల తొలగింపునకు ప్రభుత్వం తొలిగించింది.ఆ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలు జారీ చేసారు. రాష్ట్రంలోని అన్ని కార్పోరేషన్లకు సంబంధించి నామినేటెడ్ ఛైర్మన్లు, డైరెక్టర్లు, సభ్యుల రాజీనామాలకు ఆదేశించింది. వచ్చిన రాజీనామాలను వెంటనే ఆమోదించాలని ఈ మేరకు అన్ని శాఖల సెక్రటరీలకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు. గురువారం రాష్ట్రంలోని సలహాదారులను అందర్నీ ప్రభుత్వం తొలగించిన సంగతి తెలిసిందే మొత్తంగా 40 మంది సలహాదారులను తొలగిస్తూ సాధారణ పరిపాలన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 4 నుంచి తొలగింపు ఉత్తర్వుల్లో జీఏడీ వెల్ల >>7

## బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డిపై సిఐడి కేసు

**విజయవాడ జూన్ 8 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ మాజీ ఎండీ, ఐఆర్‌టీఎస్ అధికారి డి.వాసుదేవరెడ్డిపై సీఐడీ కేసు నమోదుచేసింది. ఏపీఎస్‌బీసీఎల్ ప్రధాన కార్యాలయం నుంచి దస్త్రాలు, కంప్యూటర్ పరికరాలు, ఇతర పత్రాలను వాసుదేవరెడ్డి ఈ నెల 6న కారులో తరలిస్తుండగా చూశానంటూ కంచికచర్ల వాసి గద్దె శివకృష్ణ ఇచ్చిన ఫిర్యాదుపై ఈ కేసు పెట్టింది. విలువైన ఆధారాలు, వస్తువుల ధ్వంసం, చోరీ, నేరపూరిత కుట్ర తదితర అభియోగాలపై ఐపీసీ 427,379 రెడ్‌విత్ 120బీ సెక్షన్ల కింద కేసు పెట్టింది. ఇప్పటికే విజయవాడ నుంచి సీఐడీ బృందాలు హైదరాబాద్‌లోని వాసుదేవరెడ్డి నివాసానికి వెళ్లి రోజంతా సోదాలు చేశాయి.గత ప్రభుత్వ హయంలోను.వైకాంగ్రెస్ పార్టీలోను కీలకంగా వ్యవహరించిన వారితో కలిసి మద్యం తయారీ, కొనుగోలు, సరఫరా, విక్రయాలన్నింటిలోను భారీ కుంభకోణం జరిగినట్లు విపక్షాలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నాయి.రాష్ట్రంలో అధికార మార్పిడిజరుగుతున్న తరుణంలో >>7

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాలు రాజకీయాలకు గుణపాఠంగా నిలిచాయి. ప్రాంతాలు, వర్గాలతో ప్రమేయం లేకుండా ఏకపక్షంగా ప్రజలు తీర్పు ఇచ్చారు. పాలన నచ్చలేదన్న విషయాన్ని నిర్మోహమాటంగా వెల్లడిచేశారు. ఇచ్చాపురం నుంచి అనంతపురం వరకు ఒకే రకమైన ఫలితాలు వెల్లడయ్యాయి. హేమాహేమీలు ఓట్ల సునామీలో కొట్టుకుపోయారు. ఓటమి అంటే ఎరుగని వారు చతికిలపడ్డారు. కులాలు, మతాలు ఒక్కటై పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లాయి. ఎన్నికల వేళ ప్రశాంత వాతావరణం తుఫాను ముందు పరిస్థితులను తలపించింది. ఎక్కడా ఓటర్లు తమ మనోభావాలను వెల్లడిచేయలేదు. రాజకీయ విశ్లేషకులు, సర్వేసంస్థలు, వ్యూహకర్తలు సైతం ఓటర్ల మనోగతాన్ని అంచనా వేయలేకపోయారు. అయితే ఓటర్లు వ్యవహరిస్తున్నతీరు కసికొద్దీ ఓట్లు వేస్తు



న్నారని మాత్రం అర్థం అయ్యింది. మహిళలు సైతం తమ ఖాతాల్లో డబ్బులు పడినా దానిని పట్టించుకోకుండా అభివృద్ధికి ఓటువేశారు. అభివృద్ధి తరువాతే సంక్షేమం ఉండాలన్న సందేశాన్ని నిర్మోహమాటంగా వెల్లడి చేసినట్లు ఎన్నికల ఫలితాలు స్పష్టంచేశాయి. పరాజయం పొందిన వైసీపీకి కాని, విజయం సాధించిన తెలుగుదేశం పార్టీ కూటమికి గాని ఇలాంటి ఫలితాలు ఉంటాయని ఊహించలేకపోయారు. ప్రజల మనోగతానికి అనుగుణంగా సేవలందించకపోతే ఫలితం ఎలా ఉంటుందో ఓటర్లు వెల్లడిచేశారు. తెలంగాణ ఓటర్లు కూడా అసెంబ్లీ ఎన్నికల్లో దాదాపుగా ఇదేతీర్పు ఇవ్వడం విశేషం.

# అంచనాలకు అందని ఎన్నికల ఫలితాలు

**మురళీధర్ శ్రీవాస్తవ**

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాలు సునామీని సృష్టించాయి. తెలుగుదేశం పార్టీ కూటమి గెలుస్తుందని ముందు నుంచే సంకేతాలు ఉన్నప్పటికీ ఈ స్థాయిలో ఫలితాలు వస్తాయని ఎవ్వరూ ఊహించలేదు. చివరకు ఎగ్జిట్ పోల్ సర్వేలు కూడా సరైన నివేదికలను వెల్లడి చేయలేకపోయాయి. కొన్ని సర్వే సంస్థలు వాస్తవ విరుద్ధమైన నివేదికలు వెల్లడించడంతో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. ఎన్నికల ప్రచారం సమయంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిర్వహించిన సభలకు జనాలు వెల్లువలా తరలివచ్చారు. వీరిలో కొందరిని డబ్బు చెల్లించి తీసుకువచ్చారన్న ఆరోపణలు ఉన్నప్పటికీ ఇసుక వేస్తే రాలనంతగా జనాలు హాజరయ్యారు. ముఖ్యంగా ప్రకాశం జిల్లా మేదరమెట్ల వద్ద జాతీయ రహదారి పక్కన నిర్వహించిన సభకు రికార్డుస్థాయిలో ప్రజలు హాజరయ్యారు. కేవలం సగం మంది మాత్రమే సభా ప్రాంగణానికి చేరుకున్నారు. అంతకు మించిన జనాలు కొన్ని కిలోమీటర్ల దూరంలో నిలిచిపోవల్సి వచ్చింది. సభ సందర్భంగా ఏర్పడిన రద్దీ తొలగి సాధారణ పరిస్థితులు ఏర్పడటానికి సుమారు ఐదారు గంటలు పట్టింది. ఇలాంటి తరుణంలో వైసీపీకి ఎన్నికలలో ఓటర్లు ఇచ్చిన తీర్పు మింగుడుపడని విధంగా ఉంది. తెలుగుదేశం పార్టీ నేతలు సైతం తాము విజయం సాధిస్తామని నమ్మకంతో ఉన్నా ఇంతటిఅఖండ మెజారిటీ వస్తుందని, ప్రజలు ఈ స్థాయిలో తమకు మద్దతు పలుకుతారని కలలో కూడా ఊహించలేకపోయారు. ఈనెల 4వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రారంభమైన రెండు గంటల వ్యవధిలోనే వైసీపీ చతికిలపడిపోయిందని అర్థం అయిపోయింది. ఊహించని రీతిలో కేవలం 11 స్థానాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. గత ఎన్నికలతో పోలిస్తే పూర్తి విభిన్నమైన తీర్పును ఓటర్లు అందించారు. పోలింగ్ సమయంలో ఓటర్లు వ్యవహరించిన తీరు పరిశీలిస్తే వారు కసికొద్దీ ఓటింగ్‌లో పాల్గొన్నట్లు అర్థం అయ్యింది. 3 వేల 500 పోలింగ్ కేంద్రాల్లో అర్థరాత్రి 12గంటలు దాటే వరకు కూడా లైన్లలో నిలబడి ఓట్లు వేశారు. రాష్ట్రం విడిపోయిన తరువాత జరిగిన ఎన్నికలలోనే కాదు ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు కూడా ఇంతటి స్పందన కలగలేదు. ఈసారి ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచుతామని ఎన్నికల కమిషన్ అధికారులు పదేపదే ప్రకటనలుచేశారు. అయితే పోలింగ్ పరిస్థితులను పరిశీలించిన తరువాత ప్రజల్లో ఎక్కడో ఆందోళన ఉందని, కసిగా పోలింగ్‌లో పాల్గొంటున్నారని అధికారులు అర్థం చేసుకున్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కంటే సంక్షేమానికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. ప్రతి కుటుంబానికి ఏదో ఒక విధంగా ప్రభుత్వం నుంచి ఉచితంగా డబ్బుఅందేలా చూశారు. వాలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రజలు బయటకు రాకుండా వారి ఇళ్లకే వెళ్లి డబ్బు ఇచ్చారు. దీనితో ప్రజలు జగన్‌కు అండగా ఉంటారని భావించారు. అభివృద్ధి ఎవరికి కావాలి, డబ్బు పడితే చాలు ప్రజలు ఓట్లు వేస్తారన్న నమ్మకం సరైనది కాదని విజ్ఞులైన ఓటర్లు స్పష్టం చేశారు, ఆ స్పష్టం చేయడం కూడా దిమ్మదిరిగే విధంగా చెప్పారు. జగన్ మాటల్లోనే చూస్తే సుమారు రెండున్నర లక్షల కోట్ల రూపాయలు బటన్ నొక్కడం ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా డబ్బు అందేలా చేశారు. దీనితో డబ్బును చూసి ప్రజలు తమకు అండగా నిలుస్తారని విశ్వాసంతో ఉన్నారు, అయితే ప్రజల ఆలోచనాధోరణి మరో విధంగా ఉంది. తమకు సంవత్సరాలనికి పది నుంచి 15 వేల రూపాయలు ఇచ్చి అభివృద్ధిని మరిచిపోవడం వల్ల తమ కుటుంబాలు ఉపాధి కోల్పోయారని ఆలోచించారు. ఇసుక అందుబాటులో లేకపోవడంతో నిర్మాణ రంగం కుప్పకూలింది. ఈ రంగంలో పనిచేసే లక్షలాది మంది మేస్త్రీలు, కూలీలు, కంట్రాక్టర్లు, ఉద్యోగులు ఉపాధి కోల్పోయారు. నాసిరకం మద్యంతో ఆరోగ్యాలు దెబ్బతిన్నాయి. ప్రతి గ్రామంలోను లివర్ దెబ్బతిని మంచాన పట్టిన మందుబాబుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఊహ తెలిసినప్పటి నుంచి తాగుతున్న తన పెనిమిటి ఈరోజు మంచానికి ఎందుకు పరిమితం అయ్యాడని అట్టడుగు వర్గాలమహిళలు ఆలోచించడం ప్రారంభించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు చికిత్సకు వెళితే కనీస వైద్య సౌకర్యాలు లభించలేదు. ఆరోగ్యశ్రీ ఉంది



కదా అని ప్రైవేటు ఆసుపత్రులకు వెళితే కొన్ని రోగాలకు మాత్రమే చికిత్స అందింది. తరువాత గత రెండేళ్లుగా ఆ స్థాయిచికిత్స కూడా అందలేదు. తమకు అందాల్సిన నిధులు ఆరోగ్యశ్రీ నుంచి రాలేదని, డబ్బు కట్టి వైద్యం చేసుకోవాలని ప్రైవేటు ఆసుపత్రులు డిమాండ్ చేయడం ప్రారంభించాయి. పాఠశాలల్లో ఇంగ్లీషు బోధన ప్రవేశపెట్టడం కూడా ఇబ్బందికరంగా మారింది. గ్రామాల్లో ప్రాథమిక తరగతుల్లో తమకు తెలిసిన తెలుగు భాషలో చదివితే క్రమంగా వారు పై చదువులకు వెళ్లే అవకాశం ఉండేది. అయితే అర్థం కాని ఇంగ్లీషును ఒంటపట్టించుకోలేక చిన్నారులు ఇబ్బందులు పడ్డారు. చదువంటేనే భయంతో వణికిపోవడం జరిగింది. తన కన్నబిడ్డలు చదువుకు దూరం అవ్వడం తల్లులు తట్టుకోలేకపోయారు. రోడ్లు అధ్వాన్నంగా తయారయ్యాయి. పక్క గ్రామాలకు వెళ్లాల్సి వస్తే గతుకుల రోడ్డుపై ప్రయాణానికి కుదుపులతో ఒళ్లు హూనం అయ్యేది. ఐదేళ్ల క్రితం చక్కగా ఉన్న రోడ్లు ఇప్పుడు ఇలా ఎందుకు మారాయని వారు తమలోతాము ప్రశ్నించుకున్నారు. మరోపక్క చిన్నా చితకా కాంట్రాక్ట్ పనులు చేసి తమ కుటుంబంతో పాటు మరో పదిమందికి ఉపాధి కల్పించుకునే కాంట్రాక్టర్లు ప్రభుత్వం వద్ద డబ్బు లేకపోవడంతో ఇళ్లకే పరిమితం అయ్యారు. అప్పోసొప్పో చేసి పనులు పూర్తి చేస్తే వాటి బిల్లులు మంజూరు అయ్యేవి కావు. తాత ముత్తాతల నుంచి ఉన్న ఇంట్లో చిన్నమరమ్మత్తు చేయాలన్నా ఇసుక అవసరం అయ్యేది. ఇసుక కోసం ప్రయత్నిస్తే రెట్టింపు డబ్బును గుంజుకునే వారు. గట్టిగా ప్రశ్నిస్తే ఈ సొమ్ము తమజేబుల్లోకి కాదని ఎమ్మెల్యేలకు పంచుతున్నామని, అనుమానం వస్తే అక్కడికి వెళ్లి అడగాలని ఇసుక మాఫియా ఘాటుగా సమాధానం ఇచ్చేది. ఇక ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. తమకు న్యాయంగా రావాల్సిన డిఏలు, ఇతర సౌకర్యాలు నిలిచిపోయాయి. దీనికోసం పోరాటాలు చేయాల్సి వచ్చింది. న్యాయం కోసం రొడ్డెక్కితే పోలీసులు కేసులుపెట్టి అరెస్ట్ చేసేవారు. గట్టిగా ప్రశ్నించిన నాయకులపై థర్డ్ డిగ్రీని ప్రయోగించిన సందర్భాలున్నాయి. విశాఖపట్నంలో డాక్టర్‌సుధాకర్ ఆసుపత్రులో సౌకర్యాలు లేవని, కనీసం దూది కూడా తమకు పూర్తి స్థాయిలో లభించడం లేదని మొరపెట్టుకున్నాడు. దీనితో కక్ష పెంచుకున్న ప్రభుత్వం అతనిని హింసించిపిచ్చోడని ముద్రవేసి చివరకుఅతను చనిపోయే పరిస్థితి తీసుకువచ్చింది. ఈ ఘటన వైద్యరంగంలో పనిచేస్తున్న వారిలో అంతర్మథనానికి దారితీసింది. రేపు తమ పరిస్థితి కూడా అంతేకదా అన్నఆందోళన వారినికంటిపై కునుకు లేకుండా చేసింది. ఈవిధంగా అనేక రంగాల్లో వైఫల్యాలు చాపకింద నీరులాపనిచేశాయి. ఎన్నికల పోలింగ్ సమయంలో ప్రజలు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందు లకుపరిష్కారం లభించాలని ఓట్ల రూపంలో చూపించారు. విచిత్రం ఏమిటంటే ఇతర రాష్ట్రాల్లో, దేశాల్లో స్థిరపడిన ఆంధ్రప్రదేశ్ ప్రజలు పోలింగ్ సమయానికి తిరిగి వచ్చి ఓట్లలో పాల్గొన్నారు. విదేశాలనుంచి విమానాల్లో తరలివచ్చారు. తిరుగుబాటు ఏస్థాయిలో ఉంటుందో చవిచూపించారు. భవిష్యత్తులో రాజకీయపార్టీలు వ్యవహారశైలికి ఇవి ఒక గుణపాఠంగా ఈఎన్నికలు నిలచాయనడంలో సందేహంలేదు. ●

# ఆదుకోని అయోధ్య!

**ఎ.వి.వి ప్రసాద్**

ఉత్తరప్రదేశ్

జడివాన వెలిసింది. విరిగిన చెట్లెన్నో, ఒరిగిన ఇళ్లెన్నో లెక్కలు వేసుకొనే తంతుసాగుతోంది. సుడిగాలి వచ్చి వెళ్లిన తర్వాత కనిపించే దృశ్యంకొంత ఆందోళనకరంగానే ఉంటుంది. బలహీనపడిన కట్టడాలు ఒరిగిపోవడమూ సహజమే, సత్తువలో పించిన చెట్టుకొమ్మలు విరిగిపోవడమూ సహజమే. 18వ లోక్‌సభకు జరిగిన ఎన్నికలు అటువంటివే. మహావృక్షంలా ఎదిగిపోయామని మురిసిపోయిన వారి కొమ్మలు చాలా విరిగిపోయాయి. భూస్థాపితం అయిపోతున్నామని వగచిన కొన్ని పార్టీల పునాదులు మళ్లీ గట్టిపడడంతో వాటికి మళ్లీ కొమ్మలు రావడం మొదలయింది. మొదటిది బిజెపి అయితే, రెండవది కాంగ్రెస్. దేశంలో అత్యధిక ఎంపి సీట్లు అంటే 80 ఉన్న రాష్ట్రంగా, దేశాన్ని ఎంతో ప్రభావితం చేసే రాష్ట్రంగా ఉన్న ఉత్తరప్రదేశ్‌లో ఈ రెండుపార్టీల పరిస్థితిని చూస్తే ఎన్నికల సుడిగాలి ఈ రాష్ట్రంలో ఆరెండు పార్టీలపై చాలా ప్రభావాన్నే చూపిన విషయం అర్థమవుతుంది. ఒకప్పుడు కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న ఈ రాష్ట్రం తరువాత బిజెపికి కంచుకోటగా మారింది. ఏజాతీయపార్టీ అయినా ఈ రాష్ట్రంలోనే తన జాతకాన్ని పరీక్షించుకుంటూ ఉంటుంది. కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్నప్పుడు పండిట్‌నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, సంజయ్‌గాంధీ, సోనియాగాంధీ చివరగా రాహుల్‌గాంధీ దాకా నెహ్రూ కుటుంబాన్ని ఈ రాష్ట్రం అక్కున చేర్చుకుంటూ వస్తోంది. అయితే బిజెపి ప్రభంజనం మొదలైన తర్వాత, సమాజ్‌వాది, బహుజనసమాజ్ వంటి పార్టీలు పెరగడం మొదలైన తర్వాత కాంగ్రెస్ వెనుకబడిపోయింది. అక్కడ మళ్లీ నిలదొక్కుకొనడానికి, గత ప్రాభవాన్ని నిలబెట్టుకొనడానికి కాంగ్రెస్‌ఎంతో ప్రయత్నించింది కానీఫలితం లేకపోయింది. ములాయం సింగ్ యాదవ్ ఉన్నప్పుడే సమాజ్‌వాది పార్టీకి ఊడలు దిగడం మొదలుపెట్టాయి. కాన్షీరాం ఉన్నప్పుడే బహుజన సమాజ్‌కు కొత్తకొమ్మలు అనేకం పెరిగాయి. ఈ రెండింటిని దాటి బిజెపి యుపిలో కూడా మహావృక్షంలా ఎదిగేసరికి కాంగ్రెస్ ముడుచుకొని కూర్చోవలసి వచ్చింది. అమేధి నుంచి వాయనాడ్‌కు రాహుల్ పరుగు తీసింది అందుకే. కాలచక్రం తిరుగుతూంటుంది. అంకెలు తారుమారవుతుంటాయన్నట్లుగా గత ఎన్నికల్లో బిజెపి అత్యధికసీట్లు సాధించి దేశంలో అగ్రశ్రేణి పార్టీగా అవతరించింది కానీ అదే పార్టీ ఈ ఎన్నికల్లో తోకముడిచింది. ఎన్డీయె సీట్లు గత ఎన్నికల్లో 62 కాగా, ఈ ఎన్నికల్లో 33కు పడిపోయాయంటే సమాజ్‌వాది, కాంగ్రెస్‌లు ఆ మేరకు ముందుకు వెళ్లాయనే విషయం స్పష్టమవుతుంది. ముఖ్యంగా అయోధ్యనే నమ్ముకొన్న బిజెపికి అదే అశనిపాతంలా తగిలిందేమో!అనికూడాఅనిపిస్తుంది. యుపిలోని అయోధ్య, వారణాసిపై ఎక్కువ దృష్టిని కేంద్రీకరించిన ప్రధాని మోడీ వారణాసిలో తాను స్వయంగా పోటీచేసి అయోధ్యలో రామమందిర పునర్నిర్మాణానికి తీవ్రమైన కృషి చేశారు. అయోధ్యలో బాలరాముని పునఃప్రతిష్టలో మోడీచొరవను, అకుంఠిత దీక్షను ఎవరూకాదనలేరు. హిందువుల తీరని కలగా



ప్రధాని మోడీ

మిగిలిన అయోధ్య ఆలయాన్ని నిర్మించి, ఆ ఆలయ ప్రారంభానికి అన్నీతానేఅయి నిలిచిన ప్రధానిగా మోడీ చారిత్రక ప్రాధాన్యాన్ని కూడా ఎవరూ తగ్గించలేరు. ఆయన చేపట్టిన ఈ కార్యక్రమం ఎన్నికలలో తమకు ఎక్కువ అనుకూలిస్తుందనే బిజెపి భావించింది. హిందువుల 'రామ' సెంటిమెంట్ రాజకీయంగా తమకు చాలాసీట్లు తెచ్చిపెడుతుందనే బిజెపిఅగ్రనాయకత్వం భావించింది. ఆ ధీమాతోనే ఈసారి 400 సీట్లు తప్పక సాధిస్తామనే ప్రకటనలు కూడా చేశారు. ప్రధాని మోడీకూడా పలుమార్లు అదేవిశ్వాసం వ్యక్తంచేశారు. కానీ ఎన్నికల్లో ఆ ఓట్లు, ఆ సీట్లు రాకపోవడం బిజెపినేకాదు, రాజకీయ పరిశీలకులందరిని ఎంతో ఆశ్చర్యానికి గురిచేసింది. అయోధ్య ఉన్న ఫైజాబాద్ నియోజకవర్గంలో కూడా బిజెపి ఓడిపోయింది. అక్కడ సమాజ్‌వాది అభ్యర్థి విజయం సాధించారు. అయోధ్య ప్రభావం దేశమంతా కనిపించకపోతే ఆశ్చర్యపోనక్కరలేదు. కానీ అయోధ్యలో కూడా ఎందుకు కనిపించలేదన్నదే బిజెపికి అంతుపట్టని విషయంగా మారింది. ఆ పార్టీ అయోధ్యపైన, రాముడిపైన చాలా ఆశలే పెట్టుకొంది. ఈసారి 400మార్కుచేరితేఅటువంటి మరికొన్ని ప్రయోగాలు కూడా చేయాలని భావించింది. మధురవైపు కన్నెత్తి చూసింది. ప్రణాళికలు రూపొందించుకుంటోంది. కానీ ఎన్నికల ఫలితాలు అశనిపాతంలా తగిలేసరికి కొంత డీలాపడిపోయింది. గత ఎన్నికలలో సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయగలిగిన బిజెపి ఈసారి దేశవ్యాప్తంగా సీట్లు తగ్గిపోయి కనీసంమెజారిటీ మార్కునికూడా చేరలేకపోయింది. కనీస మెజారిటీకి 272 స్థానాలు రావలసిఉండగా 240దగ్గరే బిజెపి ఆగిపోయింది. అయోధ్యలోగాని, ఆ ప్రాంతం ఉన్న ఫైజాబాద్ నియోజకవర్గంలో గాని, ఆ రాష్ట్రమైన యుపిలోగాని బిజెపి ఎటువంటి ప్రభావం చూపలేకపోవడంతో రాముడు తమనుకరుణించలేదా? అనే ఆలోచనలో బిజెపి నేతలు పడినట్లు కనిపిస్తోంది. యుపి ముఖ్యమంత్రిగా యోగిఆదిత్యనాథ్ ఇప్పటిదాకా మంచి మార్కులే సాధించారు. పారిశ్రామికంగా కూడా రాష్ట్రం గతంలో కంటె మెరుగైన ఫలితాలనే సాధిస్తోంది. అయినా బిజెపిచాలా వెనుకబడిపోయింది. ప్రధాని స్వయంగా పోటీ చేసిన వారణాసిలో మళ్లీ విజయం సాధించడంలో ఆశ్చర్యం లేకపోయినా, ఆయన పోటీ చేసిన రాష్ట్రంలో బిజెపి వెనుకబడి పోవడమే అందరిలో ఆశ్యర్యాన్ని కలిగిస్తోంది. ప్రధానిమోడీ మెజారిటీ కూడా 4.79లక్షల నుంచి 1.52లక్షలకు పడిపోయిందంటే అదిమరింత ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. కాశీవిశ్వనాథుని మీద, అయోధ్య రాముని మీద మోడీకి అపారమైన భక్తిప్రపత్తులున్నాయి. ఆ అభిమానంతోనే వారణాసి, అయోధ్యల అభివృద్ధికి ఆయనప్రత్యేకమైన చాలాచర్యలు తీసుకొనిఎంతో అభివృద్ధిచేశారు. అయితే ఎన్నికల్లో దానికి అనుగుణమైన ఫలితాలు లభించకపోవడం బిజెపిలోనే అంతర్మథనానికి దారితీసింది. గత ఎన్నికల్లో ఒక్క సీటుకుపడిపోయిన కాంగ్రెస్ ఈసారి ఆరు సీట్లు సాధించి మళ్లీతలెత్తుకోగలిగింది. అదే సమయంలో బిజెపిసగం సీట్లను కోల్పోయి తలదించుకొంది. ●

# అధ్యక్షపీఠంపై తొలిమహిళ!

**గన్ని మోహన్**

మెక్సికో

ఉత్తర అమెరికా దేశం డ్రగ్స్, స్మగ్లింగ్‌కు భారీ అడ్డాగా నిలిచిన మెక్సికో దేశానికి తొలిసారి ఒక మహిళ అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. ఈ పదవికోసం ఇద్దరూ మహిళలే పోటీపడినా ఒక పర్యావరణ శాస్త్రవేత్తను ఈ పదవి వరించింది. క్లాడియా షీన్‌బామ్ మెక్సికో రాజకీయ చరిత్రలో తొలిమహిళా అధ్యక్షురాలిగా ఎన్నికై ఈ ఘటన సాధించారు. గత వారంలో జరిగిన ఎన్నికల్లో 60శాతానికిపైగా ఓట్లను సాధించి ఆమె ప్రజల మనసుల్లో ముద్ర వేసుకున్నారని రాజకీయ విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు. ఆమెకు ప్రత్యర్థిగా ప్రముఖ వ్యాపారవేత్త జోచిల్ గాల్వెజ్ చివరికంటూ ఆమెకు పోటీగానే నిలిచినా 30శాతం పాయింట్ల ఆధిక్యతతో షీన్‌బామ్‌ను విజయం వరించింది. ఆమె అద్వితీయ విజయానికి ప్రస్తుత అధ్యక్షుడు ఆండ్రెస్ మాన్యుయెల్ లోపెజ్ ఒబ్రెడార్‌కూడా కీలకం అయ్యారు. ఒబ్రెడార్ తనకు రాజకీయ గురువు అని చెపుతున్న ఆమె అతని శిష్యరికంలోనే మెక్సికో సిటీ మేయర్‌గా కూడాపని చేసారు. వచ్చే అక్టోబరు ఒకటవ తేదీ ఆమె అధ్యక్ష పగ్గాలు చేపట్టనున్నారు. ప్రస్తుత అధ్యక్షుడు చేపట్టిన అభివృద్ధిబాటలోనే తానుసైతం వెళతానని ఎన్నికల విజయోత్సవ ప్రసంగంలో చెప్పిన షీన్‌బామ్ ప్రజలను నిరాశపరిచే చర్యలు నిర్ణయాలు తీసుకోబోనని ఖరాఖండిగా చెప్పింది. వాతావరణ మార్పులపై చేసిన అధ్యయనం, విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో రాణించడం వంటివి షీన్‌బామ్‌కు కలిసొచ్చాయి. వీటి ఆధారంగానే ప్రస్తుత అధ్యక్షుడు ఒబ్రెడార్ ఆమెను మెక్సికో సిటీ మేయర్‌గా ఉన్న సమయంలోనే పర్యావరణ కార్యదర్శిగా కూడా నియమించారు. రాజకీయాల్లోకి అరంగేట్రం చేసినప్పటి నుంచి ఆమె పలు రికార్డులు సొంతం చేసుకున్నారు2018లో ఆమె మెక్సికో సిటీకి మొదటి మహిళా మేయర్‌గా బాధ్యతలు చేపట్టారు. అధ్యక్షపదవికి పోటీ చేసేంతవరకూ కూడా ఆమె మేయర్‌గానే కొనసాగారు. మెక్సికోలో అసలు మహిళలకు ఓటు హక్కు ఉండేదికాదు. 1953 మెక్సికోలో జరిగిన జాతీయ ఎన్నికలనుంచే మహిళలకు ఓటుహక్కు వచ్చింది. ఈ హక్కులు వచ్చాక తమ భర్తలు చెప్పినవాళ్లకే ఓటువేసేవారు. ఇప్పుడు ఆపరిస్థితులు మారి క్రమేపీ చైతన్యవంతులు కావడంతో ఓటుహక్కు వినియోగంలో మహిళలు స్వేచ్ఛను చూపిస్తున్నారు. 2018 నుంచి అధికారంలో ఉన్న ప్రస్తుత అధ్యక్షుడు ఒబ్రెడార్‌కు రెండోసారి పోటీచేసే అవ కాశం లేదు. మెక్సికో రాజ్యాంగ సూత్రాలప్రకా రం ఆరేళ్ల పదవీకాలం ముగిసాక మళ్లీ అదే అభ్యర్థి పోటీచేసేందుకు అనుమతించదు. అయితే మెక్సికోలో 60 శాతాని కిపైగా ప్రజలమద్దతు పొందిన ఒబ్రెడార్ మద్దతు సంపూర్ణంగా లభించడం వల్లనే షీన్‌బామ్ అప్రతిహతంగా విజయం బాటలో నడిచేందుకు సులువైంది. పేదరికం నిర్మూలన జరగాలని, ఇందుకోసం ప్రత్యేకించి ప్రవేశపెట్టిన 'మోరెనా' పథకానికే తాము మద్దతిస్తామని, కొత్త అధ్యక్షురాలు ఈ పథకం విధిగా కొనసాగించాలని ప్రజలు అభిలషి



క్లాడియా షీన్‌బామ్

స్తున్నారు. ఒబ్రెడార్‌కు ప్రజల్లో మరింత పరపతి పెరగడానికి కూడా ఈ మోరెనా ఎంతో ఉపయోగపడింది. ఇదేపథకం కూడా కొత్త అధ్యక్షురాలి అజెండాలో ఉండటంతో ఆమె విజయం సులువైంది. షీన్‌బామ్ కూడా తన ఎన్నికల ప్రచారంలో ఈ పథకాన్నే ప్రధాన అస్త్రంగా మలుచుకుని ప్రచారంచేసారు. అందు వల్లనే మెజార్టీ భారీగా సమకూరిందని ఆమె ప్రత్యర్థులు చెపుతుంటారు. మహిళా అధ్యక్షురాలు కావడంతో ఇప్పుడు దేశంలో పెచ్చుమీరిపోయిన డ్రగ్స్‌మాఫియాను కట్టడి చేయడంలో షీన్‌బామ్ ఎలా వ్యవహరిస్తారన్నది అందరికీ ఉత్కంఠగా మారింది. డ్రగ్స్ సిండికేట్లు, మాఫియాలు తరచూ ఒకరిపైఒకరు కాల్పులు జరుపుకోవడం మెక్సికోసిటీలో రివాజుగా వస్తోంది. ఉక్కుపాదం మోపేందుకు ప్రభుత్వ యంత్రాంగం కార్యాచరణ అమలు చేసినా ప్రభుత్వంపైనే తిరగబడేంత స్థాయిలో ఇక్కడ డ్రగ్స్ సిండికేట్లు పనిచేస్తున్నాయి. అందువల్లనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ తనహయాంలో మెక్సికో సరిహద్దుకు కంచె నిర్మాణం చేయాలని నిర్ణయించారు. ఉత్తరంవైపున సుదీర్ఘ సరిహద్దుఉన్న ఈప్రాంతం నుంచే స్మగ్లింగ్ జోరుగా సాగుతోందని అప్పట్లో ట్రంప్ విశ్వసించారు. అందువల్లనే మెక్సికోకు సరిహద్దుగోడనే నిర్మించాలని అందుకు ప్రత్యేక నిధులు కూడా కేటాయించారు. కేవలం 13కోట్లకు మించిలేని ఈ దేశంలో ప్రపంచాన్ని శాసించేస్థాయిలో డ్రగ్స్ స్మగ్లర్లు ఇక్కడ పాతుకుపోయారు. వీరిని కట్టడిచేయడం ఏప్రభుత్వానికైనా సవాల్‌గానే మారింది. కొత్త అధ్యక్షురాలికి కూడా ఈ డ్రగ్స్‌మాఫియా కట్టడి అనేది సవాల్ వంటిదేనని నిస్సందేహంగా చెప్పాలి. జిడిపిపరంగానూ, తలసరి ఆదాయంపరంగా కూడా అభివృద్ధిచెందినదేశాలతో పోటీగా ఉంది. జిడిపి 3.434 లక్షలకోట్ల డాలర్లుగా ఉంటే తలసరి ఆదాయం 25,963 డాలర్లుగా ఉంది. చరిత్రకలిగిన మెక్సికో దేశానికి తొలి మహిళా అధ్యక్షురాలి పాలన తీరుతెన్నులపైనే అన్ని దేశాలు ఆసక్తితో ఉన్నాయి. కొత్త అధ్యక్షురాలి మూలాలు బల్గేరియా అని చెపుతారు. షీన్‌బామ్ యూదు తల్లితండ్రులు బల్గేరియాలో నాజీల నుంచి తప్పించుకుని పారిపోయి మెక్సికోకు వలసవచ్చారు. వారిద్దరూకూడా శాస్త్రవేత్తలే. ఇంధన ఇంజనీరింగ్‌లో డాక్టరేట్ పొందేముందు షీన్‌బామ్ భౌతిక శాస్త్రం కూడా చదివారు. పర్యావరణ మార్పులపై ఆమె చేసిన అధ్యయనాలే ఆమెకు రాజకీయాలకంటే ఎక్కువ పేరుతెచ్చిపెట్టాయి. మెక్సికోలో మహిళలకు ఓటు హక్కు లభించినప్పటి నుంచి చైతన్యం ప్రారంభమైంది. ఎన్నికల్లో తమకు నచ్చినవారిని ఎన్నుకునే స్వేచ్ఛ కూడా లభించడంతో తొలిసారి అధ్యక్ష ఎన్నికల్లో పోటీచేసిన మహిళకే ఆదేశ ప్రజలు పట్టం కట్టారు. ఇప్పుడు పొరుగుదేశాలు కూడా ఆమె అనుసరించే విదేశాంగ విధానంపై ఆసక్తిచూపిస్తున్నాయి. మొత్తంగా డ్రగ్స్‌మాఫియాకు అడ్డాగా ఉన్న మెక్సికో దేశంలో ఒక మహిళ తొలి అధ్యక్షురాలుగా ఎన్నిక కకావడం ప్రపంచదేశాల దృష్టిని ఆకర్షించింది. ●

# 3.0 పాలన రాజ్యాంగ స్ఫూర్తితో సాగాలి



**తండ సదానందం**

ప్రపంచ దేశాలలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత దేశం. అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని కలిగిఉండి, ఆ రాజ్యాంగం వెలుగులో భిన్నత్వంలో ఏకత్వ సూత్రాన్ని అనుసరిస్తూ అభివృద్ధి చెందుతున్న దేశం. ప్రజాస్వామ్య దేశంలో ప్రజాస్వామిక విలువలు, రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజలు సంక్షేమం, అభివృద్ధి దిశగా పరిపాలన ప్రజారంజకంగా ఉండాలి. ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ కీలకమైనది. ఓటర్ మహాశయుడే ప్రజాస్వామ్యానికి పునాది. ప్రజల కోసం, ప్రజల చేత, ప్రజల కొరకు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు పరిపాలించే విధానం ప్రజాస్వామ్యమని అబ్రహం లింకన్ అన్నట్లు ప్రజాస్వామ్యంలో ప్రజల కేంద్రీకృతంగా పాలన ఉండాలి. కానీ గత పాలక ప్రభుత్వాలన్నీ కూడా ఈ మౌలిక విషయాన్ని విస్మరించాయి. రాజకీయ అవసరాలకోసం, అధికారం కాపాడుకోవడం కోసం ఆయా రాజకీయ పార్టీలు, నాయకులు తమ ఇష్టానుసారం, తమకు తమ అనుయాయులకు లాభం చేకూర్చే విధంగ పాలక విధానాలు తీసుకురావడం, పేదప్రజల సంక్షేమం కోసం ఏవో కొన్ని తక్షణ ప్రయోజనాలు కలిగించేకొన్ని తాయిలాలు ఎరవేయడం, ఓటు బ్యాంకు పెంపొందించుకోవడం సర్వసాధారణమైంది. ప్రభుత్వాల పరిపాలన ప్రజావ్యతిరేకంగా ఉన్నప్పుడు ప్రజాస్వామ్యంలో ప్రజలకు తమ వజ్రాయుధమైన ఓటు హక్కు ద్వారా ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ప్రభుత్వాలను మార్చగలిగే శక్తి ఉంటుంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి గత పది సంవత్సరాల క్రితం వరకు కాంగ్రెస్ పాలించిందని, ఆ పాలనలో అభివృద్ధి అంతగా జరగలేదని, 2014లో సుస్థిర ప్రభుత్వంతో సుస్థిర పరిపాలన, సుపరిపాలన అందిస్తామని అధికారంలోకి వచ్చిన నేటి పాలక పార్టీ పనితీరు కూడా అంతంత మాత్రమే. సామాన్య ప్రజల సంక్షేమం కోసం, వారి అభివృద్ధి కోసంచేసింది శూన్యం. ఎన్నికల ప్రచార పర్వంలో దేశంలో నల్లధనం పేరుకుపోయిందని, దానిని వెలికితీసి ప్రజల ఖాతాలో డబ్బులు వేస్తామని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల కల్పన చేస్తామని, అవినీతిని కూకటివేళ్లతో పెకిలించి రామరాజ్యం తెస్తామంటూ గొప్పలు చెప్పిన పాలక పెద్దలు వాటిని మరిచి భావోద్వేగాలతో కాలయాపన చేసి సర్జికల్ స్ట్రైక్‌తో 2019లో మరోసారి పాలక పగ్గాలు చేపట్టినారు. ఈ ఎన్నికల ప్రచార పర్వంలో రైతుల ఆదాయాన్ని రెట్టింపుస్తామని, పెద్ద నోట్ల రద్దుతో నల్లధనం వెలికి తీస్తామని, ఆకస్మికంగా పెద్దనోట్ల రద్దు చేయడంతో ఆ ప్రక్రియ ప్రజల ప్రాణాలను హరించి వేసింది. కరోనా కల్లోల సమయంలో వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ వ్యవస్థకు అప్పనంగా అప్పగించేందుకు మూడు నల్ల వ్యవసాయ చట్టాలను తీసుకొచ్చింది. విద్యావైద్యరంగాలను ప్రైవేటీకరణ కార్పొరేటీకరణ గావించేందుకు నూతన విద్యావిధానం, నూతన వైద్య విధానాలను అమలు చేయడం జరిగింది. కరోనా సమయంలో ప్రజారోగ్యాన్ని కాపాడకుండా తగినంత వైద్యసదుపాయం అందించకుండా ప్రజలు పిట్టల్లా రాలిపోతుంటే చోద్యం చూడడంజరిగింది. వలస కార్మికులకు ఉపాధి కల్పించకపోవడం వలన తిండి లేకపస్తులతో, రవాణా సౌకర్యాలు స్తంభించిపోవడంతో కాలినడకన సొంత గ్రామాలకు చేరే క్రమంలో, రక్తసిక్తమైన పాదాలతో రహదారులు ఏరులైపారుతుంటే పట్టించుకోకపోవడం, బేటిపడావో, బేటి బచావో అంటూ అందమైన నినాదాలు చేస్తూ మరోవైపు తమ ప్రజాప్రతినిధులే బాలికల, మహిళల మాన ప్రాణాలను దోచుతుంటే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం, గత ప్రభుత్వాలు ప్రజల మేలు కోసం అభివృద్ధి కోసం నెలకొల్పిన ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యంచేయడం, అధిక ఆదాయాలు కలిగి, తమ లాభాల నుండి కేంద్ర ప్రభుత్వానికి సైతం ఆదాయ వనరులను అందిస్తున్న సంస్థలన్నింటినీ దివాలా తీయించి తమ అనుకూలురకు అప్పనంగా కట్టబెట్టడం విదితమే. ప్రపంచ ఆహార సూచికలో భారత్ వెనుకబడిపోయిన పేదల ఆకలి తీర్చేందుకు, బాలకార్మికుల, నిరుద్యోగ నిర్మూలనకు ప్రభుత్వం చేపట్టినచర్యలు శూన్యం.




గ్రామీణప్రాంతాలలో ఎంతోకొంత ఉపాధి కలిగించేమహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేయడం, పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలు, పెంచడం, నిత్యావసరాల సరుకులధరలను నియంత్రణలో ఉంచకుండా సామాన్యుల జేబులకు చిల్లులుపడే విధంగా కనీస అవసరాలపై కూడా జిఎస్టీమోడీ, లక్షలాది కోట్లరూపాయలు జిఎస్టీపేరిట ప్రభుత్వ ఆదాయం వచ్చినను ప్రజలకోసం ఖర్చు చేయకుండా కార్పొరేట్ వర్గాలకు పెట్టుబడి రూపేణా అందించడం ప్రజాస్వామ్య విరుద్ధం. పేద ప్రజలపై పన్నులు వేస్తూ వేలకోట్ల కొలది రూపాయలు ఎగ్గొట్టిన కార్పొరేట్ వర్గాలకు పన్నులు తగ్గించడం వివక్షాపూరిత వైఖరికి నిదర్శనం. నూతన చట్టాలపేరుతో ఉన్న చట్టాలనుమార్చి తమకు అనుకూలంగా ఉండే విధంగా రూపకల్పన చేసి పార్లమెంటులో చర్చించకుండా తమకున్న మందబలంతో అసమంజసంగా ఎన్నో చట్టాలను అమలు చేయడం జరిగింది. దేశ రక్షణ కోసం నిరంతరం శ్రమించే సైనికుల నియామకంలో కూడా శాశ్వత ప్రాతిపదికన నియమించే బదులు తాత్కాలిక ప్రాతిపదికన నియమించే విధంగా అగ్నివీర్ పథకాన్ని ప్రవేశపెట్టడం సామాన్యులు ప్రయాణించే ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేస్తూ, ధనికులు ప్రయాణించే వందేభారత్ వంటి రైళ్లను ప్రవేశపెట్టడం అసమానత్వ ప్రాతిపదికకు పునాది. ఇది రాజ్యాంగ విరుద్ధంకూడా. రాజ్యాంగబద్ధంగా ఏర్పడినటువంటి సంస్థలో కూడా ప్రభుత్వప్రమేయంతో రాజ్యాంగ విరుద్ధ కార్యక్రమాలు చేపట్టడం ఈ దశాబ్దకాలంలో సర్వసాధారణం. ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పడిన ప్రభుత్వాలను, ప్రజాప్రతినిధులను ప్రలోభపెట్టి కూల్చివేయడం, మతోన్మాదంతో మణిపూర్ మారణహోమం, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో అల్లర్లు, బుల్డోజర్ సంస్కృతితో ప్రజలను ఇక్కట్లపాలు చేయడంతో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ప్రజాగ్రహానికి గురికావాల్సి వచ్చింది. ఆబ్ కీ బార్ 400 పార్ నినాదంతో లోక్‌సభ ఎన్నికల బరిలోకి దిగిన పాలక పార్టీ ప్రభుత్వ ఏర్పాటు అవసరమయ్యే 272 సీట్లను కూడా సాధించకుండా 241తోనే సరిపెట్టుకున్నది. ఇది ఘోరపరాజయమే. రెండు ప్రాంతీయ పార్టీల మిత్రుల సహాయంతో మేజిక్ ఫిగర్ దాటారు. ఈ అవకాశాన్ని గుణపాఠంగా తీసుకొని గతపరిపాలన విధానాన్ని సమీక్షించుకొని ఈ 3.0 పరిపాలనలో కార్పొరేట్ ఊడిగం చేయకుండా సామాన్యుల సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ప్రజాస్వామిక పాలన చేయాలి. మతాలన్నీ మాసిపోవును జ్ఞానం ఒక్కటే నిలిచి వెలుగును అని మహాకవి గురజాడ అన్నట్లు మతాన్ని విడనాడి మానవీయ విలువలతో సమానత్వ ప్రాతిపదికగా నిష్పక్షపాతంగా పరిపాలన చేయాలి. ఆయా రాష్ట్రాలకు సంబంధించి ఆర్థిక వనరులను, జిఎస్టీ వాటాలను వెంటవెంటనే చెల్లించి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటును అందించి సమాఖ్యవిధానాన్ని పాటించాలి. వ్యవసాయ రంగంలో సంక్షోభంలో కూరుకొనిపోయి ఆత్మహత్యలతో సతమతమవుతుండగా సామాన్య ప్రజానీకం తీవ్ర ప్రభావం చూపే ఆహార ద్రవ్యోల్బణం ఆకాశాన్ని అంటుతుండటం ఆందోళనకరం. గత ఐదు సంవత్సరాల పరిపాలన 2.0లో వాగ్దానం చేసినట్లుగా రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసే విధానాలు చేపట్టాలి. నిరుద్యోగ నిర్మూలన గావించేందుకు 2014పాలన1.0లో చెప్పినట్లు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల కల్పనచేయాలి. అదేవిధంగా 50 రోజులు అవకాశం ఇస్తే పెట్రోల్‌ధరలు లీటరుకు రూ.50కే అందిస్తానని చెప్పినట్లు ఇకనైనా ప్రస్తుత ధర 110 రూపాయల నుండి తగ్గించే విధానాలు, గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాల్సిన అవసరం ఉంది. సామాన్యుడు సంపాదించే అధిక భాగంలో ఆరోగ్య ఖర్చులకే సరిపోతుంది. కార్పొరేట్ వైద్యం ప్రజలను పీల్చిపిప్పి చేస్తున్నది. కల్తీ ఆహారంతోనే 56శాతం వ్యాధులు సంక్రమిస్తున్నాయని జాతీయ పోషకార సంస్థ అంచనా. కాబట్టి ప్రజలకు సమతుల ఆహా రంఅందచేసే బాధ్యత ప్రభుత్వాలదే. ఆహార ద్రవ్యోల్బణాన్ని తగ్గించి నాణ్యమైన ఆహార పదార్థాలు అందించేందుకు పాలకులు తక్షణ కర్తవ్యంగా భావించాలి. దేశ ప్రగతికి, అభివృద్ధికి అత్యంత కీలకమైన విద్యారంగాన్ని ప్రాధాన్యతరంగంగా గుర్తించి కొఠారి కమిషన్ సూచించినట్లు దేశ జీడిపిలో ఆరు శాతం నిధులు కేటాయించి, అంతరాలు లేని విద్యను అందించేందుకు కామన్ స్కూల్ విధానం ప్రవేశపెట్టాలి. ప్రజల ఆకాంక్షల ఆశయాల మేరకు పాలన ఉండాలి. ●

# ఇండియా కూటమికి అధికార పగ్గాలు త్వరలోనే..

**కొన్ని ప్రభుత్వాలు ఒక్కరోజే కొనసాగే ఛాన్స్ ఉంది**

**ప్రమాణస్వీకారానికి హాజరుకావడంలేదు**

**టిఎంసి అధినేత్రి బెంగాల్ సిఎం మమతా బెనర్జీ**



**కోల్‌కతా, జూన్ 8:** దేశరాజకీయాల్లో అనూహ్య మార్పులు వస్తాయని, త్వరలోనే ఇండియా కూటమి దేశ పాలనపగ్గాలు చేపడుతుందని టిఎంసి అధినేత్రి,బెంగాల్ సీఎం మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలుచేశారు. అలాగే ఆదివారం జరిగే ప్రధానిమోదీప్రమాణ స్వీకార కార్యక్రమానికి తాను కానీ తనపార్టీ ఎంపిలు కానీ వెళ్లడంలేదని ప్రకటించారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటుపై ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. కొన్ని సార్లు కొన్ని ప్రభుత్వాలు ఒక్కరోజు మాత్రమే కొనసాగుతాయని ఆమె ఎద్దేవా చేసారు. టిఎంసి పార్లమెంటరీ పార్టీ సమావేశం తర్వాత ఆమె మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వం అక్రమంగానూ, అప్రజాస్వామికంగా ఏర్పాటు అవుతోందని, అందుకే తాము హాజరుకావడంలేదని ప్రకటించారు. ఈసారి ప్రధాని మోదీ, బీజేపీలు మిత్రులపైనే ఎక్కువ ఆధారపడ్డారని, చంద్రబాబునాయుడు టిడిపి, నితీశ్‌కుమార్ జెడియులపైనే ఆధారపడ్డరని, 240 సీట్లను దాటి రాకపోవడంతో మెజార్టీ మార్కుకు 32 స్థానాలు తగ్గాయని అందుకే మిత్రులను ఆహ్వానించిందన్నారు. ఎవరైతే 400 స్థానాలు మావేనని ప్రకటించారో వారికి ఈసారి స్వల్ప మెజార్టీమాత్రమే సొంతపార్టీకి దక్కిందన్నారు. ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడంలేదని భావించవద్దని, మేం పరిస్థితులు మార్పులు గమనిస్తున్నామని, వేచిచూస్తున్నట్లు తెలిపారు. చివరకు ఇండియా కొత్త ప్రభుత్వం ఏర్పాటవుతుందని అయితేకొన్ని రోజులు ఆగాల్సి ఉంటుందన్నారు.

కొన్నిసార్లుప్రభుత్వాలు ఒక్కరోజు మాత్రమే కొనసాగుతాయని ఏదయినా జరగవచ్చని ఈప్రభుత్వం 15రోజులకంటే ఎక్కువ ఉండదని ఎవరికి తెలుసు అని ఆమె ప్రశ్నించారు. ఇండియా కూటమి 232స్థానాలు గెలిచిందని, కాంగ్రెస్ పార్టీకి పునరుత్తేజం వచ్చిందని, సమాజ్‌వాదిపార్టీ,టిఎంసిలతోపాటు డిఎంకె సైతం పార్టీకి జవసత్వాలిచ్చిందన్నారు. సరైన సమయంలో ఇండియా కూటమి సరైన కార్యాచరణ అమలుచేస్తుందని బిజెపి పాలన పగ్గాలు చేపట్టకూడదని దేశప్రజల్లో బలంగా నాటుకుపోయిందని అందుకే కూటమిని గెలిపించారని ఆమె అన్నారు. కొన్నిచట్టాలను బలవంతంగా అమలు చేశారని, వాటిలో పౌరసత్వ సవరణ చట్టం కూడా ఒకటని పేర్కొన్న మమతా బెనర్జీ ఈ చట్టాన్ని వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. అప్రజాస్వామికంగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నందున వారికి శుభాకాంక్షలు చెప్పలేమని, అలాగే ఆపార్టీ ఆధ్వర్యంలో జరిగే ప్రమాణస్వీకారాలకు కూడా తామసలు పార్టీకాని హాజరుకాబోదని స్పష్టంచేసారు. వాళ్లు మళ్లీ పార్టీలను చీల్చి విచ్ఛిన్నందేనేప్రక్రియ చేపడతారని అందుకే జాగ్రత్తగా విచ్ఛిన్నశక్తులను ప్రమాణ స్వీకారాలకు వెళ్లడంలేదన్నారు. అయినా కూడా తమకు ఎలాంటి ఆహ్వానాలు ఇప్పటి వరకూ రాలేదన్నారు.

బెంగాల్‌వరంగా ఏడువిడతల్లోను సుదీర్ఘకాలం ఎన్నికలు జరిగాయని, రెండునెలల వ్యవధితో ఎప్పుడూ ఎన్నికలు జరుగుతుంటే టిఎంసి సమావేశంలో అభిప్రాయపడ్డారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలోఉంచుకుని ఈపద్దతి మార్చాలని ఆమె సూచించారు. తృణమూల్ కాంగ్రెస్‌పార్టీ 42లోకసభ స్థానాల్లో 29 స్థానాలను గెలిచింది. బిజెపిమాత్రం 18నుంచి 12 స్థానాలకే పరిమితమైంది.సమావేశంలో టిఎంసి పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. సుదీప్ బందోపాధ్యాయ్ పార్టీకి లోక్‌సభ నేతగా ఉంటారు. కాకోలిఘోష్ దస్తీదార్ డిప్యూటీ లీడర్‌గా ఉంటారనిప్రకటించారు. రాజ్యసభలో పార్టీనేతగా డెరెక్ ఒబ్రెయిన్ ఎన్నుకున్నారు. మొదటిసారి ఎంపి అయిన సాగరికా ఘోష్ డిప్యూటీ నేతగా వ్యవహరిస్తారు.

## నరేంద్రమోడీ ప్రమాణస్వీకారానికి ముయిజ్జు

### మాల్దీవుల అధ్యక్షుడిగా తొలిసారి భారత్ రాక



**మాలె, జూన్ 8:** భారత ప్రధానిగా నరేంద్రమోడీ ప్రమాణస్వీకారోత్సవానికి మాల్దీవులు అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు హాజరుకానున్నారు. ఈ మేరకు భారత్ ఆహ్వానాన్ని ఆయన అంగీకరించినట్లు మాల్దీవులు అధ్యక్ష భవనం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ కార్యక్రమానికి హాజరుకావడం గౌరవంగా భావిస్తున్నానని ముయిజ్జు పేర్కొన్నారు. గత యేడాది నవంబరులో మాల్దీవులు అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన భారత్ పర్యటనకు రానుండటం ఇదే మొదటిసారి. చైనా అను కూలుడిగా పేరున్న ముయిజ్జు..అధ్యక్షుడిగా ఎన్నికైనప్పటి నుంచి భారత్‌తో అంటీ ముట్టనట్లుగా వ్యవహరిస్తోన్న విషయం తెలిసిందే. ఇదివరకటి అధ్యక్షుల్లా కాకుండా.. తన మొదటి పర్యటన తుర్కియే, ఆ తర్వాత చైనాలో జరిపారు. భారత్ బలగాలు మాల్దీ వులను విడిచి వెళ్లిపోవాలని షరతు విధించారు. దేశంలో చేపడుతున్న పరిశ్రమలు, నిర్మాణ ప్రాజెక్టుల కోసం చైనా వైపు మొగ్గు చూపుతున్నారు. అయితే.. భారత్‌తో సన్నిహిత సంబంధాలను మరింత పటిష్టం చేసుకునే దిశగా ప్రధాని మోడీతో కలిసి పని చేసేందుకు ఎదురు చూస్తున్నానని, ఇరు దేశాల మధ్య సంబంధాలు సానుకూల దిశలో సాగుతున్నాయనే సందేశం తన పర్యటన ద్వారా నిరూపితమవుతుందని ఆయన తాజాగా పేర్కొన్నారు.

మూడోసారి భారత ప్రధానిగా మోడీ ఆదివారం సాయంత్రం ఢిల్లీలోని రాష్ట్రపతిభవన్‌లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. 'సార్క్' దేశాల ప్రతినిధులు ముఖ్యఅతిథులుగా హాజరుకానున్నారు. తమకు ఆహ్వానం అందినట్లు బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా, శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే, నేపాల్ ప్రధాని పుష్పకమల్ దహల్, భూటాన్ ప్రధాని షెరింగ్ టోబ్గే, మారిషస్ ప్రధాని ప్రవింద్ జుగ్నాథ్ తదితర విదేశీ నేతలు ఇప్పటికే ప్రకటించారు. ఈ నేపథ్యంలో అధికారులు దేశ రాజధానిలో పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

# జెడియు చీఫ్‌కు ఇండియా కూటమి ప్రధాని ఆఫర్!

## ఎన్నికల ఫలితాలరోజు నుంచే ఈ ప్రచారం: జెడియు నేత కెసి త్యాగి



**న్యూఢిల్లీ, జూన్ 8:**జెడియు అధినేత బీహార్‌సీఎంకు ఇండియా కూటమి ప్రధాని పదవిని ఆఫర్ చేసినట్లు వచ్చిన వార్తలను కూటమి కూడా ధృవీకరించింది. అయితే ప్రధాని నరేంద్రమోడీతోనే తాను కొనసాగుతానని నితీష్ ప్రకటించడంతో ఈ పుకార్లకు తెరపడిందని జెడియు నేత కెసి త్యాగి పేర్కొన్నారు. ఇండియా కూటయి నితీశ్‌కుమార్‌ను మళ్లీ తమవైపునకు తిప్పుకునేందుకుగాను ప్రధఝాని పదవిని ఆఫర్ చేసిందని ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత కూటమి నేతలు ఈప్రచారం తెరపైకి తెచ్చారని కెసి త్యాగి వెల్లడించారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటుకాకుండా ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు సానుకూలంగా స్పందించేందుకు వీలుగా నితీశ్‌కు ఈఆఫర్ ఇచ్చిందని తాను భావిస్తున్నట్లు ఆయన అన్నారు. అయితే జెడియు అన్ని ఆఫర్లను తిరస్కరించిందని, ఎన్డీయేతోనే వచ్చే ఐదేళ్లపాటు కలిసి పనిచేయాలనినిర్ణయించిందన్నారు. ప్రధాని నరేంద్రమోడీకి మద్దతిస్తూ నితీశ్‌కుమార్‌చేసిన ప్రసంగం ఈ పుకార్లన్నింటికీ తెరదించిందన్నారు. జెడియు ఎన్డీయేలో చేరిన తర్వాత ఇలాంటి వాటికిప్రాధాన్యత ఉంటుందని తాను భావించడంలేదన్నారు. మానేత పట్ల కాంగ్రెస్ ఇతర పార్టీలనేతలు వ్యవహరించిన తీరు ఎంతో బాధాకరమని అందువల్లనే ఎన్డీయేవైపునకు వచ్చారన్నారు. నితీశ్‌కుమార్ కూటమికి కన్వీనర్ పదవిని చేపట్టే అర్హత లేదా అని ఆయన ప్రశ్నించారు. అప్పుడు తగదన్నవారు ఇపుడు ప్రధాని పదవికి ఆఫర్ ఇచ్చారని, జెడియు అప్పటికే అన్ని ఆఫర్లను తిరస్కరించిందన్నారు. మా ప్రధాన డిమాండ్ బీహార్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలన్నదేనని ఆయన అన్నారు. అన్ని వనరులు బొగ్గుగనులతో సహా జార్ఖండ్‌కు వెళ్లిపోయాయన్నారు. బీహార్ నిరుద్యోగంతో సతమతం అవుతోందని, పేదరికం, వలసలతో అల్లాడుతోందని, ప్రత్యేక హోదా లేనిదే బీహార్ అభివృద్ధి కష్టం అవుతుందన్నారు. కాగా ఇపుడు కేంద్ర కేబినెట్‌లో నితీశ్‌కుమార్ జెడియుకి రెండు కీలక పదవులు దక్కుతున్నాయని సమాచారం. ఆదివారంప్రమాణ స్వీకారంరోజునే వీరుకూడా ప్రమాణంచేస్తారని పార్టీనేతలు చెపుతున్నారు. సీనియర్ నాయకులు లలన్‌సింగ్, రామ్‌నాథ్ ఠాకూర్‌లకు ఈ ఛాన్స్ రావచ్చన్నారు. లలన్ సింగ్ బీహార్‌లోని ముంగేర్ నుంచి ఎన్నిక కాగా రామ్‌నాథ్ ఠాకూర్ రాజ్యసభ ఎంపి, దివంగత మాజీ సీఎం, భారతరత్న పురస్కార గ్రహీత కర్పూరి ఠాకూర్ కుమారుడే రామ్‌నాథ్ ఠాకూర్.

## వయనాడ్ సీటును వదులుకోనున్న రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, జూన్ 8:** కేరళలోని వయనాడ్, యూపిలోని రాయ్‌బరేలీ నుంచి రాహుల్‌గాంధీ లోక్‌సభకు ఎన్నికైన విషయం తెలిసిందే. అయితే వయనాడ్ సీటును రాహుల్ గాంధీ ఖాళీ చేయనున్నట్లు తెలుస్తోంది. రాయ్‌బరేలీ ఎంపి హోదాను అలాగే ఉంచుకోవాలని, ఎందుకంటే యూపిలో పార్టీ అభివృద్ధిపై దృష్టి సారించాల్సి ఉంటుందని యూపి కాంగ్రెస్ కమిటీ పేర్కొన్నది. వయనాడ్‌లోనే ఉండాలని తొలుత కేరళ కాంగ్రెస్ కూడా కోరినా యూపి కాంగ్రెస్ అభ్యర్థన తర్వాత వాళ్లు కూడా వెనక్కి తగ్గారు. శనివారం జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ మీటింగ్‌లో దీనిపై చర్చ వచ్చినట్లు తెలుస్తోంది. అయితే రెండు నియోజవర్గాల్లో పర్యటించిన తర్వాత దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలు ఉన్నాయి. వయనాడ్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రియాంక గాంధీ పోటీ చేయాలన్న అభ్యర్థనను గాంధీ కుటుంబం తిరస్కరించినట్లు తెలుస్తోంది. కేరళకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేతను వయనాడ్ నుంచి రంగంలోకి దింపాలని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. వయనాడ్ నుంచి 3,64,422 ఓట్ల తేడాతో రాహుల్‌గాంధీ గెలిచినా 2019 నాటి ఫలితాలలతో పోలిస్తే సుమారు 67,348 ఓట్ల సంఖ్యతగ్గింది. వయనాడ్‌లో అన్నా రాజాను ఓడించగా, రాయ్‌బరేలీలో దినేశ్ ప్రతాప్ సింగ్‌పై 3,89,341 ఓట్లతో విక్టరీ కొట్టారు.

# లోక్‌సభ ఫలితాలపై తప్పు అంచనా వేశాం

## అంగీకరించిన రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్



**న్యూఢిల్లీ, జూన్ 8:** రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ ఎట్టకేలకు తన మౌనాన్ని వీడారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలను తప్పుగా అంచనా వేసినట్లు ఒప్పుకున్నారు. తమ అంచనాలు 20 శాతం తప్పుగా ఉన్నాయని తెలిపారు. అయినప్పటికీ బిజెపి ఓట శాతం స్థిరంగా ఉందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి సుమారు 300 సీట్లు వస్తాయని, సొంత బలంతోనే మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని పోలింగ్‌కు ముందు ప్రశాంత్ కిషోర్ తెలిపారు. అయితే ఫలితాల్లో బిజెపికి 240 సీట్లు వచ్చాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం ఒక టివి చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రశాంత్ కిషోర్ మాట్లాడారు. 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై తన అంచనాలు తప్పని అంగీకరించారు. 'బిజెపికి దాదాపు 300 సీట్లు వస్తాయని ఊహించాం. కానీ 240 సీట్లు వచ్చాయి. సుమారు 20 శాతం తప్పుగా అంచనా వేశాం' అని ప్రశాంత్ కిషోర్ అన్నారు.

కాగా, లోక్‌సభ ఎన్నికల్లో తన అంచనాలను ప్రశాంత్ కిషోర్ సమర్థించుకున్నారు. బిజెపికి సీట్లు తగ్గినప్పటికీ సాధారణ ఓటరు సెంటిమెంట్ చాలా వరకు కచ్చితంగా ఉందని తెలిపారు. బిజెపి ఓటు శాతం స్థిరంగా ఉందని చెప్పారు. 'బిజెపి పట్ల ప్రజల్లో కొంత అసంతృప్తి, కోపం ఉంది. కానీ మోడీ పట్ల విస్తృతమైన శత్రుత్వం లేదు' అని అన్నారు. ప్రధాని మోడీ సంకీర్ణ ప్రభుత్వాన్ని సమర్థవంతంగా నడపగలరని తెలిపారు. అలాగే మరో 20 నుంచి 30యేళ్ల వరకు దేశ రాజకీయాల్లో బిజెపి ఆధిపత్యంలో ఉంటుందన్నారు.

మరోవైపు లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 99 సీట్లు సాధించినప్పటికీ ఆపార్టీ పని తీరు అంతగా మెరుగుపడలేదని ప్రశాంత్ కిషోర్ విమర్శించారు. కాంగ్రెస్‌కు లేదా రాహుల్‌గాంధీకి ఈ ఫలితాలు పునర్జీవంగా భావించకూడదని అన్నారు. 'కాంగ్రెస్ చరిత్రలో ఇది మూడో చెత్త ప్రదర్శన. గతం కంటే ఆ పార్టీ ఎక్కువ సీట్లు సాధించింది. వారికి అవకాశాలు ఉన్నాయని ప్రస్తుత పరిణామాలు సూచిస్తున్నాయి. కానీ, పెద్దగా పునరాగమనం చెందలేదు' అని అన్నారు.

## అక్కడ ఓటమికి నాదే బాధ్యత

### కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికెశివకుమార్




**బెంగళూరు, జూన్8:** బెంగళూరు గ్రామీణ నియోజకవర్గం ఓటమికి వ్యక్తిగతంగా తనదే బాధ్యత అని ఉపముఖ్యమంత్రి డికెశివకుమార్ తెలిపారు. నగరంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బెంగళూరు గ్రామీణ నుంచి తన తమ్ముడు డికెసురేష్ ఓటమికి తన వ్యక్తిగత బాధ్యతగా భావిస్తున్నా అన్నారు. ఓటమి నుంచి కోలుకోవాల్సి ఉందన్నారు. ఓడినంత మాత్రాన మౌనంగా ఉండేది లేదన్నారు. కాంగ్రెస్ వ్యతిరేక ఓట్లు ఒక్కటవుతాయని భావించా అన్నారు. మైనారిటీలు ఓట్లు మినహా, బిజెపి, జెడిఎస్‌కార్యకర్తల ఓట్లన్నీ వస్తాయని భావించామన్నారు. ఈ స్థాయిలో ఫలితం ఉంటుందని ఊహించలేదన్నారు. చెన్నపట్టణ ఎమ్మెల్యే స్థానానికి జరిగే ఉప ఎన్నికల్లో డికె సురేశ్ పోటీచేసే విషయం ఇంకా ప్రస్తావనకు రాలేదన్నారు. ఇప్పుడిప్పుడే ఓటమి నుంచి కోలుకుంటున్నామని పేర్కొన్నారు. ఓడిపోయామని ఇంట్లో కూర్చునేది లేదని, తనను నమ్మిన కార్యకర్తలు, ప్రజలకు శక్తిని నింపేలా పనిచేస్తా అన్నారు. కార్యకర్తల రక్షణకు ఏం చేయాలో పరిశీలిస్తామన్నారు. ఎంతోమంది పెద్ద నాయకులే ఓడిపోయిన సందర్భాలు ఉన్నాయన్నారు. 14 స్థానాల్లో విజయం సాధిస్తామని భావించామన్నారు. ఒక్కస్థానం నుంచి 9 స్థానాలకు పెరిగామన్నారు. ఇంకా ఎక్కువ స్థానాలు లక్ష్యంగా ఉన్నా సాధ్యం కాలేదన్నారు. తన నియోజకవర్గ పరిధిలో డాక్టర్ సిఎన్ మంజునాథ్ గెలుపొందారని, ఇంత తేడా ఊహించలేదన్నారు. డికె సురేశ్ బాగా పనిచేశారని, ప్రభుత్వంపై వ్యతిరేకత లేదన్నారు. డాక్టర్ మంజునాథ్‌కు ఒక అవకాశం ఇవ్వాలని గెలిపించారని పేర్కొన్నారు. కనకపురలో 60 వేల మెజారిటీ వస్తుందని భావించామని కానీ సాధ్యం కాలేదన్నారు. ఫలితాల ద్వారా ప్రజలు ఇచ్చిన సందేశాన్ని అంగీకరిస్తానని తెలిపారు.

## మణిపూర్‌లో పోలీస్ అవుట్ పోస్టులపై మూకదాడి

# పలు ఇళ్లకు నిప్పు

**ఇంఫాల్, జూన్8:** మణిపూర్‌లో తిరుగుబాటు దారులు రెచ్చిపోయారు. పోలీస్ అవుట్‌పోస్టులపై దాడి చేశారు. పలు ఇళ్లకు నిప్పుపెట్టారు. జిరిబామ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బరాక్ నది ద్వారా సుమారు నాలుగు పడవల్లో తిరుగుబాటుదారులు వచ్చినట్లు పోలీసులు తెలిపారు. తొలుత ఛోటోబెక్రా అవుట్‌పోస్ట్‌పై దాడి చేసి నిప్పుపెట్టారని చెప్పారు. ఆ తర్వాత లాంటై ఖునౌ, మోధుపూర్‌లోని పోలీస్ అవుట్ పోస్టులపై కూడా దాడి చేశారని వెల్లడించారు. కాగా, నది వెంబడి ఉన్న అనేక గ్రామాలపై కూడా తిరుగుబాటుదారులు దాడి చేశారని పోలీసులు తెలిపారు. పలు ఇళ్లకు నిప్పు పెట్టి సంబరాలు చేసుకున్నారని చెప్పారు. ఈ సమాచారం తెలిసిన వెంటనే మణిపూర్ పోలీస్ కమాండోలు జిరిబామ్‌కు చేరుకున్నారు. పోలీస్ పోస్టులపై దాడులు, ఇళ్లకు నిప్పుపెట్టిన మూకల కోసం గాలిస్తున్నారు. మరోవైపు 59 ఏళ్ల వ్యక్తిని కుకీ తిరుగుబాటుదారులు హత్యచేశారు. దీంతో మళ్లీ జాతి ఉద్రిక్తతలు చెలరేగాయి. ఈ నేపథ్యంలో జిరిబామ్ నగర శివార్లలో నివసిస్తున్న 250మంది మైతీ వర్గం ప్రజలను అస్సాం రైఫిల్స్ సిబ్బంది ఖాళీ చేయించారు.

## ఎన్డీయే గెలుపుతో వేలు నరుక్కుని కాళీమాతకు అర్పించిన బిజెపి కార్యకర్త!



**రాయ్‌పూర్, జూన్ 8:** లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో తొలుత కాంగ్రెస్ ట్రెండింగ్‌లో ఉండటంతో బిజెపి కార్యకర్త ఆందోళన చెందాడు. చివరకు ఎన్డీయే మెజారిటీ సీట్లు సాధించడంతో సంబరపడిపోయాడు. కాళీమాత గుడికి వెళ్లి వేలు నరుక్కుని అమ్మవారికి అర్పించాడు. ఛత్తీస్‌గఢ్‌లోని బలరామ్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. జూన్ 4న లోక్‌సభ ఎన్నికల ఫలితాల తొలి ట్రెండ్స్‌లో కాంగ్రెస్ ముందంజలో ఉండటంతో బిజెపి కార్యకర్త దుర్గేష్ పాండే ఆందోళన చెందాడు. స్థానిక కాళికాదేవి ఆలయానికి వెళ్లి బిజెపి గెలుపుకోసం ప్రార్థించాడు. కాగా చివరకు బిజెపి అత్యధిక సీట్లు సాధించడం, ఎన్డీయే కూటమికి మెజారిటీ స్థానాలు రావడంతో దుర్గేష్‌పాండే సంతోషం పట్టలేకపోయాడు. తిరిగి కాళీమాత ఆలయానికి వెళ్లాడు. ఎడమచేతి వేలు నరుక్కుని అమ్మవారికి సమర్పించాడు. ఇది గమనించిన కుటుంబసభ్యులు దుర్గేష్‌పాండేను ఆసుపత్రికి తరలించారు. మరోవైపు దుర్గేష్ చేతి నుంచి రక్తస్రావం ఆపేందుకు డాక్టర్లు ఆపరేషన్ చేశారు. చికిత్సలో జాప్యం వల్ల అతడు నరుక్కున్న చేతి వేలిని తిరిగి అతికించలేకపోయారు. ప్రస్తుతం దుర్గేష్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, అతడికి ప్రాణాపాయం తప్పిందని డాక్టర్లు వెల్లడించారు.

## ఒడిశా అసెంబ్లీకి తొలిసారి ఎన్నికైన ముస్లిం మహిళ



**భువనేశ్వర్, జూన్ 8:** ఒడిశా రాష్ట్ర అసెంబ్లీ చరిత్రలోనే తొలిసారిగా ఓ ముస్లిం మహిళ ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీ తరఫున కటక్ అసెంబ్లీ నుంచి సోఫియా ఫిర్దౌస్ గెలుపొందారు. భారతీయ జనతాపార్టీ అభ్యర్థి పూర్ణచంద్ర మహాపాత్రపై 8,001 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.సోఫియా ఫిర్దౌస్ వయసు 32 యేళ్లు. ఆమె తండ్రి మహ్మద్ మోఖీం. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు. మొన్నటి వరకు కటక్ నుంచి మహ్మద్ మోఖీం ఎమ్మెల్యేగా కొనసాగారు. తండ్రి స్థానంలో కూతురు సోఫియాకు కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించింది. ఫిర్దౌస్ కళింగ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రీయల్ టెక్నాలజీ నుంచి సివిల్ ఇంజనీరింగ్ లో బిటెక్ పూర్తి చేశారు. బెంగళూరులోని ఐఐఎంబి నుంచి 2022లో ఎగ్జిక్యూటివ్ జనరల్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రాం పూర్తి చేశారు. 2023లో కాన్ఫిడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా భువనేశ్వర్ చాప్టర్‌కు అధ్యక్షురాలిగా ఎంపికయ్యారు. క్రెడాయ్ ఉమెన్స్ వింగ్ ఈస్ట్ జోన్ కో ఆర్డినేటర్‌గా ఆమె సేవలందించారు. సిఐఐ ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ భువనేశ్వర్ చాప్టర్‌కు కో చైర్మన్‌గా, ఐఎన్‌డబ్ల్యుఇసి ఇండియాకోర్ మెంబర్‌గా పనిచేశారు. ఆమె పారిశ్రామికవేత్త షేక్ మెరాజ్ ఉల్‌హక్‌ను వివాహం చేసుకుంది. 1972లో అదే నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహించిన ఒడిశా మొదటి మహిళా ముఖ్యమంత్రి నందిని సత్పతి అడుగుజాడల్లో ఆమె నడుస్తోంది.

## డెన్మార్క్‌లో అనూహ్య ఘటన.. ఏకంగా ప్రధానిపైనే దాడి



**కోపెన్‌హాగెన్, జూన్ 8:** ఐరోపా దేశం డెన్మార్క్ ప్రధాని మెటె ఫ్రెడ్రిక్సన్‌పై దాడి జరిగింది. ఏకంగా ప్రధానిపైనే దాడి జరగడంతో ప్రజలు ఉలిక్కిపడ్డారు. రాజధాని నగరం కోపెన్‌హాగెన్‌లో ఒక దుండగుడు ఈ ఘటనకు పాల్పడినట్లు స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి. 'కోపెన్‌హాగెన్‌లోని కల్టోర్‌వెట్ ప్రాంతంలో ప్రధానిపై ఒక వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. భద్రతా సిబ్బంది వెంటనే ఆ దుండగుడిని కస్టడీలోకి తీసుకున్నారు. ఈ ఘటనతో ప్రధాని షాక్‌కు గురయ్యారు' అని ఫ్రెడ్రిక్సన్ కార్యాలయం అధికారిక ప్రకటనల విడుదల చేసింది. దాంతో భద్రతా సిబ్బంది ఆమెను అక్కడి నుంచి తీసుకెళ్లిపోయారు. అయితే ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితిపై ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఐరోపా యూనియన్‌కు ఎన్నికలు జరుగుతోన్న తరుణంలో ఈ పరిణామం చోటు చేసుకుంది. కొద్దివారాల క్రితం స్లొవేకియా ప్రధాన మంత్రి రాబర్ట్ ఫికోపై ఒక దుండగుడు కాల్పులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఆ ఘటనలో ఆయన తీవ్రంగా గాయపడ్డారు.


# ఓటమికి భయపడి పారిపోయేవాడిని కాదు..

## రాజీనామా నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్న ఫడ్నవిస్



**న్యూఢిల్లీ,జూన్ 8:** మహారాష్ట్ర లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి తక్కువస్థానాల్లోమాత్రమే గెలిచిందని, పార్టీ ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామాచేయాలని హైకమాండ్‌కు నివేదించిన డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ తన నిర్ణయాన్ని మార్చుకున్నట్లు తెలుస్తోంది. రాజకీయాలనుంచి బాధ్యతలనుంచి పారిపోయే తత్వం తనది కాదని చెపుతున్న ఫడ్నవిస్ మాటలకు అర్థం అదేనని ఆయన సన్నిహితులు చెపుతున్నారు. అమిత్‌షా జోక్యం చేసుకోవడం మహారాష్ట్ర ప్రభుత్వంకోసం పనిచేయాలని కోరడంతో డిప్యూటీ సిఎం తన మనసు మార్చుకున్నారని ఆయన వర్గీయులు చెపుతున్నారు. బిజెపి ఎన్నికయిన ఎంపిలు అందరూ ఏకగ్రీవంగా ప్రధాని మోడీ పేరును ప్రతిపాదించారని, ప్రపంచం మొత్తం ఇపుడు నరేంద్రమోడీ పేరు మారుమోగుతున్నదని ఆయన అన్నారు. మహారాష్ట్రలో మేం అనుకున్న స్థానాలు గెలవలేకపోయామని, అయితే మా భవిష్యత్‌ప్రణాళిక మాకు ఉందని, ఈ సమావేశం నుంచే తమ ప్రణాళికలు షురూ చేస్తామని ఫడ్నవిస్ అన్నారు. బిజెపికి లోక్‌సభ ఎన్నికల పరంగా రాష్ట్రంలో తానే పర్యవేక్షణ చేసానని, అందువల్లనే తానే బాధ్యత తీసుకుని రాజీనామా చేయాలని భావించినట్లు తెలిపారు. తనను డిప్యూటీ సిఎంపదవినుంచి తప్పించాలని హైకమాండ్‌ను కూడా కోరినట్లు తెలిపారు. తనను వదిలేసేనత విధానసభ ఎన్నికలకోసం క్షేత్రస్థాయినుంచి దృష్టిసారిసానతనని ఆయన చెప్పారు. కొందరు తాను అసంతృప్తిచెందానని భావించారని, కానీ నేను పారిపోయే వ్యక్తిని కాదని, నాకు స్ఫూర్తిఛత్రపతి శివాజీ అని ఉద్వేగంతో తీసుకున్న నిర్ణయం కాదని, నామదిలో నాకొక వ్యూహం ఉందని ఫడ్నవిస్ చెప్పారు. ఢిల్లీలో అమిత్‌షానుచేరి తన భావన వ్యక్తీకరించడం, ఆయన వీలుకాదు ఇప్పటినుంచే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సమాయత్తం చేయాలని సూచించడంతో తాను రాజీనామా నిర్ణయం వెనక్కి తీసుకున్నట్లు చెప్పారు. వచ్చే అక్టోబరులోనే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉంది. నాకు ఒక్కనిమిషం కూడా కూర్చోవడం ఇష్టం ఉండదని, అందువల్లనే తన కార్యాచరణకు ఉపక్రమిస్తున్నట్లు ఫడ్నవిస్ చెప్పారు. 48 లోక్‌సభ స్థానాల్లో బిజెపి, షిండే శివసేన, అజిత్‌పవార్ ఎన్సీపీ మొత్తం 17స్థానాలుగెలుచుకుంటే మహావికాస్ ఆగాధీ ఒక్కటే 30 స్థానాలు గెలిచింది. ప్రతిపక్ష కూటమికి అదనంగా రెండులక్షల ఓట్లువచ్చినా సీట్లసంఖ్యా పరంగా భారీ తేడా కనిపించింది. ఎన్నికలపరంగా ఎంవిఎ కూటమి విజయవంతంగా పట్టుసాధించింది. ఈసారి జరిగే ఎన్నికల్లో మళ్లీ ఈసంఘటనలు పునరావృతం కాకుండాచూస్తామని అన్నారు. రాజ్యాంగపరి రక్షణకు మోడీ కట్టుబడి ఉన్నారని, ఆయన ప్రధాని అభ్యర్థిగా ఎంపికయ్యేముందు రాజ్యాంగ పీఠికకు నమస్కరించి వేదికపైకి వెళ్లారని గుర్తుచేసారు. మరాఠా రిజర్వేషన్లు కూడా కొంత వెనుకబాటుకు కారణం అయ్యాయి. 1980 నుంచి మరాఠా రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ వచ్చారు. పరిశ్రమలు మహారాష్ట్ర బయటికి వెళ్లిపోతున్నాయన్నది కూడా ఒక వాదనగా వచ్చింది. ఉద్ధవ్‌ఠాకరే హయాంలోనే ఎక్కువ తరలిపోయాయన్న వాదనను ప్రచారంలోకి తీసుకురావడంలో బిజెపి పరంగా విఫలం అయ్యామని కూడా ఫడ్నవిస్ చెపుతున్నారు.

## నరేంద్రమోడీకి అభినందనలు చెప్పని పాక్..



**ఇస్లామాబాద్, జూన్ 8:** సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే కూటమి మెజారిటీ సాధించి, మూడోసారి ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధం అవుతోంది. మరోసారి నరేంద్రమోడీ ప్రధాని బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ తరుణంలో ప్రపంచవ్యాప్తంగా దేశాల అధినేతలు ఆయనకు అభినందనలు తెలియజేశారు. దాయాది దేశం పాకిస్థాన్ నుంచి మాత్రం ఎలాంటి స్పందనా రాలేదు. దీనిపై పాక్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ముంతాజ్ జాహ్రా బలోచ్ ఏమన్నారంటే.. 'భారత్ ఎన్నికల ప్రక్రియలపై మేం మాట్లాడటానికి ఏమీ లేదు. ఇంకా అక్కడ అధికారికంగా కొత్త ప్రభుత్వం ఏర్పడలేదు కాబట్టి.. ఇప్పుడే అభినందనలు చెప్పడం తొందరపాటే అవుతుంది' అని బలోచ్ వెల్లడించారు. నిర్మాణాత్మక చర్చల ద్వారా వివాదాలను పరిష్కరించుకోవాలని పాక్ కోరుకుంటుందని చెప్పారు. దాయాది దేశంతో సత్సంబంధాలనే కోరుకుంటున్నట్లు భారత్ కూడా పలుమార్లు చెప్పింది. 'పాకిస్థాన్‌తో చర్చలకు తలుపులు మేం ఎప్పుడూ మూయలేదు. పెద్ద సంఖ్యలో ఉగ్రవాద కేంద్రాలు ఉన్న దేశంతో చర్చించాల్సి వస్తే.. ముఖ్యంగా దాని గురించే మాట్లాడాలి. ఇతరత్రా సమస్యలు ఉన్నా కూడా ప్రధానంగా ఉగ్రవాదంపైనే చర్చ ఉంటుంది' అని ఎస్. జైశంకర్ గతంలో వెల్లడించిన సంగతి తెలిసిందే. ఆదివారం సాయంత్రం 7.15 గంటలకు రాష్ట్రపతి భవన్‌లో జరిగే కార్యక్రమంలో మోడీ ప్రధానిగా మూడోసారి ప్రమాణం చేయనున్నారు. దీనికి సంబంధించిన లాంఛనాలన్నీ పూర్తి చేశారు. అట్టహాసంగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఈ నెల 5న ఎన్డీయే పార్టీల నేతలు కలిసి నరేంద్రమోడీని తమ నాయకుడిగా ప్రకటించగా శుక్రవారం కూటమి ఎంపిలంతా సమావేశమై ముక్తకంఠంతో ఆమోదముద్ర వేశారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# జిల్లా కలెక్టర్ కృషి అభినందనీయం

ప్రభాతవార్త ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా : ఏలూరు జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు జిల్లా కలెక్టర్ చేసిన కృషి అందరికీ స్ఫూర్తి దాయకం,అభినందనీయమని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి తో పాటు పలువురు రిటర్నింగ్ అధికారులు అన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిసిన సందర్భంలో జిల్లాలోని వివిధ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు శనివారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ కు అభినందన సత్కారం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ కు జాయింట్ కలెక్టర్ పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జెసి లావణ్య వేణి మాట్లాడుతు సార్వత్రిక ఎన్నికలు సజావుగా సాగడానికి చిత్తశు ద్ధితో పని చేసి వృత్తి ధర్మాన్ని పారదర్శకంగా పాటిస్తూ, ఎవ్వర్ని నొప్పించకుండ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించిన జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అభినందనీయులన్నారు.ఎన్నికల షెడ్యూల్ ప్రకటన నుంచే కాకుండా అంతకు ముందు ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని ఎంతో సమర్ధంతంగా నిర్వహించారన్నారు.పోలింగ్ రోజున తమ ఓటు లేదనే మాటారాకుండా దోష రహిత ఓటర్ల జాబితా రూపొందించుకోవడం జరిగిందనీ ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులు ఐటిడిఏ పిఓ యం.సూర్య తేజ,ఆర్డీవో లు ఎన్ ఎస్ కె ఖజవలి,వై.భవానీ శంకరీ,కె.అద్దయ్య , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కె. భాస్కర్,యం.ముక్కంటి,జిల్లా రెవెన్యూ అధికారి డి.పుష్పమణి కలెక్టర్ పూల మొక్కలు అందజేసి అభినందనలు తెలిపారు . ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతు జిల్లాలో ఎన్నికల అధికారుల కృషి,వారు అందించిన సహకారం అద్వితీయమన్నారు. ఎన్నికల నిర్వహణలో సహకరించిన అందరికీ మరో మారు కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ధన్యవాదాలు తెలిపారు. విజయవంతంగా ఎన్నికల పండుగను పూర్తి చేసుకోవడంలో సహకరించిన ఎన్నికల కమీషన్ అబ్జర్వర్లకు, జిల్లా రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు, సిబ్బంది, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, జిల్లా అధికారులు, నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, ఏ ఆర్ ఓ లు ,



ప్రిసైడింగ్ అధికారులు, ఏపీవోలు, ఓపివోలు, పోలీస్ అధికారులు, సిబ్బంది, కేంద్ర బలగాలు, అన్ని రకాల నిఘా స్క్వాడ్లు, సెక్టోరల్, రూట్ అధికారులు, ఎన్ఎస్ఎస్, మాజీ సైనికులు, ఎన్ సిసి మరియు జిల్లా స్థాయి నుంచి గ్రామ వరకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, ఇతర ఎన్నికల అధికారులు, తహసీల్దార్లు, మునిసిపల్ కమీషనర్లు, ఎంపీడిఓలు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ప్రజా స్వామ్య పరిరక్షణలో భాగస్వాములైన మీడియాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానన్నారు.అదే విధంగా స్ట్రాంగ్ రూం లు ఏర్పాటు,కౌంటింగ్ హాళ్ల ఏర్పాటుకు అన్నివిధాల సహకరించిన సి ఆర్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం మరియు ప్రిన్సిపాల్ కు ధన్యవాదాలు తెలిపారు.

## భక్తులతో పోటెత్తిన వెంకన్న ఆలయాలు .

అత్తిలి – జూన్ 8( ప్రభాత వార్త ) అత్తిలి మండలం ఈడూరులో గల వరాల వేంకటేశ్వరస్వామి వారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు . స్వామి వారికీ ఆలయ అర్చకుడు వాడపల్లి శేఖరాచార్యులు ఆధ్వర్యంలో స్వామి వారికీ సుప్రభాత ,సేవ తోమాల సేవ తో పాటు ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేసారు. అత్తిలి బాలాజీ వేంకటేశ్వరస్వామిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వాడపల్లి సత్యనారాయణాచార్యులు , వల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో తోమాల సేవ , నవనీత హారతి కార్యక్రమాలు నిర్వహించారు.



## ఎమ్మెల్యే నాయకర్కు అభినందనల వెల్లువ





ప్రభాతవార్త నరసాపురం : నరసాపురం నియోజకవర్గం నుండి శాసనసభకు ఎన్నికైన బొమ్మిడి నాయకర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పొత్తూరి రామరాజు మరియు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు అలాగే నియోజకవర్గ ప్రముఖులు.

## మత్స్య కార్మిక నాయకులు నాగేశ్వరరావు కన్నుమూత



ప్రభాతవార్త నరసాపురం : నర్సాపురం పట్టణ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పొన్నమండ నాగేశ్వరరావు కాలం చేసారు. వారి పార్థివ దేహానికి తెలుగుదేశం జెండా కప్పి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన నర్సాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పొత్తూరి రామరాజు. రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాదికరా కమిటీ కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్ పట్టణ అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ పట్టణ ప్రధాన కార్యదర్శి కొల్లు పెద్దిరాజు నర్సాపురం మండల అధ్యక్షులు వాతాడి ఉమా మహేశ్వరరావు శంకు భాస్కర్ నాయుడు ( తుమ్మ ) మాజీ వైస్ చైర్మన్ పొన్నాల నాగబాబు కొలచన శ్రీ పద్మం బి.సి.సెల్ ప్రధాన కార్యదర్శి కొప్పడి సత్యన్నారాయణ షేక్ హుస్సేన్ ఎం.డి.మౌలాలి ఖాన్ శంకరపు వెంకటేశ్వర్లు మల్లాడి మూర్తి గుడాల నాని దొంగ పద్మారావు ఆర్.కె.నందా రేవు పద్మారావు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. నాగేశ్వరరావు రాష్ట్ర మత్స్యకార సంఘాల్లో పలు కీలక పదవులు పోషించారు. రెండు దశాబ్దాలుగా నియోజవర్గ తెలుగుదేశం లో కీలక పాత్ర పోషించారు.



## నేడు పితాని అందుబాటులో ఉండరు

పెనుమంట్ర, జూన్-08, ప్రభాతవార్త: ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ నేడు అనగా ఆదివారం అందుబాటులో ఉండరని పితాని వ్యక్తిగత సహాయకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల10వ తేదీ సోమవారం ఉదయం 8.00 గంటలు నుండి సాయంత్రం వరకు మాత్రమే అందుబాటులో ఉంటారన్నారు.



నర్సాపురం నియోజకవర్గంలో కూటమి విజయానికి కృషి చేసిన నర్సాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పొత్తూరి రామరాజు కి నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు విజయోత్సవ శుభకాంక్షలు తెలిపారు. : ప్రభాతవార్త నరసాపురం

## మావుళ్ళమ్మా జేష్ఠమాసొత్సవాలు



భీమవరం జూన్ 8 ప్రభాతవార్త : శినివారం శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి జేష్ఠమాస జాతర మహోత్యవాలు కోసం అమ్మవారిని నిలబెట్టే కార్యక్రమం, శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి పుట్టింటి , అత్తింటి వారు అల్లూరి, మెంటే వంశస్తులుచే ఆలయ ప్రధానార్చకులు బ్రహ్మ శ్రీ మద్దిరాల మల్లికార్జున శర్మ నిర్వహించినారని ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ తెలియచేసినారు.

# చకచకా పోలవరం

- పోలవరానికి మళ్ళీ చంద్ర...కళ
- కేంద్రం నుండి నిధులు తేవడానికి కృషి
- ప్రమాణ స్వీకారం తర్వాత పోలవరం రానున్న సీఎం
- కేంద్రంలో జలశక్తి శాఖను కోరుతున్న బాబు





**ప్రభాతవార్త.... ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా:** మళ్లీ పోలవరం విషయం తెర మీదకు వచ్చింది. గడచిన 5 ఏళ్లలోనూ పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు అందాల్సిన సాయం మూలాన పడ్డాయి. రాష్ట్రంలోనూ కేంద్రంలోనూ సానుకూల ప్రభుత్వాలు రావడంతో పోలవరం ప్రాజెక్ట్ రానున్న ఒకటి రెండు సంవత్సరాల్లో పూర్తి కాగలదని అందరూ ఆసా భావం వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా పోలవరాన్ని సోమవారం గా మార్చారు. బాబు హయాంలో 64% పనులు పూర్తి చేశారు. పోలవరాన్ని చకచగా పూర్తి చేసి తన పట్టుదలను నిరూపించుకోవాలని తెలుగు ప్రజల ఆశలు తీర్చాలని నీటి వనరులు సమృద్ధిగా అందించాలని చంద్రబాబు సంకల్పం. ఇప్పుడు కేంద్ర క్యాబినెట్ లో కూడా మంత్రి పదవులు లభించే అవకాశం దక్కింది. ఇందులో కీలకమైన జల శక్తి శాఖను చంద్రబాబు కోరుతున్నట్లు సమాచారం. తద్వారా నిధులకు లోటు లేకుండా పోలవరం ప్రాజెక్టును తక్కువ రోజుల్లో పూర్తి చేయడానికి కృషి ప్రారంభించారు. అటు అమరావతి రాజధానిగా నిర్మాణం ఇటు దేశంలోనే బహుళార్థ ప్రాజెక్టు గా పేరుపడిన పోలవరం నిర్మాణం పూర్తి చేసి కూటమి హామీలను సాధించాలని బాబు పట్టుదల. దీంతో పోలవరానికి పట్టిన నిధుల లోటు ముందుకు సాగని పనులు తీరు త్వరలోనే వదిలిపోయే అవకాశం ఉంది.

# వాలంటీర్ వ్యవస్థతో కార్యకర్తలు దూరమయ్యారు

## -ఓటమికి ఐ ప్యాక్ కూడా కారణమే : మాజీ డిప్యూటీ సీఎం కొట్టు

తాడేపల్లిగూడెం,జూన్ 8, ప్రభాతవార్త : వాలంటీర్ వ్యవస్థతో పార్టీకి కార్యకర్తలు దూరమయ్యారని వైసీపీ ఓటమికి ఇది ఒక పెద్ద కారణమని రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన కొట్టు సత్యనారాయణ అభిప్రాయ పడ్డారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన ఎన్నికల ఫలితాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటమికి గల



కారణాలను విశ్లేషించారు. వాలంటీర్ వ్యవస్థ, ఐ ప్యాక్, జగన్ చుట్టూ కోటరీగా చేరిన కొంతమంది అధికారులు తప్పు దోవ పట్టించారన్నారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, తనకు ఓటమి కొత్త కాదన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా తాను ఏనాడు రిలాక్స్ కాలేదని, నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం చిత్తశుద్ధితో కృషి చేశానని కొట్టు చెప్పారు. వ్యాపారాలను వదిలి తాను రాజకీయాలలో ఎంతో పోగొట్టుకున్నాను అన్నారు. అయినా తాను ఎప్పుడు వెనక్కు తగ్గలేదని తగ్గే ప్రసక్తే ఉండదన్నారు. నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు మంజూరు చేయించానని చెప్పారు. మహిళా ఇంజనీరింగ్ కళాశాల, చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఇలా అనేక ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు మంజూరు చేయించి పనులు మొదలు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. తాను ఎల్లప్పుడూ పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు.



తెలుగుదేశం, జనసేన కార్యకర్తలు ఫలితాలు అనంతరం దాడులకు పాల్పడడం చాలా దారుణమని ఖండించారు. ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజమని, స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. అంతేగాని గెలిచినవారు ఓడిన వారి మీద దాడులు చేస్తే ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుంది అన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని వార్డులు, గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చాట్రాయిలో ట్రాఫిక్ ఇబ్బందులు - పట్టించుకోని పోలీసులు

చాట్రాయి,జూన్8, ప్రభాతవార్త : మండల కేంద్రమైన చాట్రాయి లో ప్రజలు ట్రాఫిక్ ఇబ్బందులతో నానా తంటాలు పడుతున్నారు. చాట్రాయి సెంటరు ఇరుకుకావడంతో నిత్యం వందలాదిగా వాహనాలు తిరుగుతూ ఉండటంతో ప్రజలు ఇబ్బందులు చెప్పనలివి కాకుండా ఉన్నాయి. ఉదయం సాయంత్రం వేళల్లో స్కూలు బస్సులు, ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు ఒకే సమయంలో రావడంతో ప్రజల కష్టాలు ఇన్నిన్ని కాకుండా ఉన్నాయి. దీనికి తోడు ఇటీవల కాలం నుండి భారీ వాహనాలు విరివిగా వస్తుండటంతో సెంటర్లో ట్రాఫిక్ పరిస్థితి మరింత అధ్వానంగా తయారయింది. భారీ వాహనాలకు హారన్ శబ్దాలు కూడా పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ఉలిక్కిపడుతున్నారు. భారీ వాహనాలకు ఈ రోడ్లో అనుమతి లేకపోయినప్పటికీ యదేచ్చగా తిరుగుతున్న అధికారులు మాత్రం అంటీముంటున్నట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. చాట్రాయి పోలీస్ స్టేషన్లో తగినంత సిబ్బంది ఉన్నప్పటికీ ఒక కానిస్టేబుల్ కూడా ఉదయం సాయంత్రం వేళల్లో సెంటర్లో పహారా కాయకపోవటంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఉదయం సాయంత్రం కేవలం రెండు గంటలు మాత్రం పోలీసులు సెంటర్లో ఉంటే విద్యార్థులకు ప్రమాదాలు జరిగే అవకాశాలు లేకుండా ఉంటాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. చింతలపూడి నుండి విస్సన్నపేట వెళ్లే రోడ్డు కావడంతో నిత్యం వందలాది వాహనాలు తిరుగుతూనే ఉంటాయి. దీనికి తోడురాజధాని అమరావతికి వెళ్లే రోడ్డు కూడా ఇదే కావడంతో వాహనదారుల హడావుడి ఎక్కువగా ఉంది. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు తల్లిదండ్రులు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందని బిక్కు బిక్కుమంటు జీవనం సాగిస్తున్నారు. పాఠశాలలో మరో నాలుగు రోజుల్లో తెరుస్తున్నందున అధికారులు స్పందించాలని కోరుతున్నారు. రోడ్డు వెడల్పు చేస్తారని సుమారు 15 సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్నా ఏ ప్రభుత్వం అధికారులకు వచ్చినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే చందాన తయారైందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా ఏర్పాటు అవుతున్న



తెలుగుదేశం పార్టీ నాయకులు స్పందించి రోడ్డు వెడల్పు చేయాలని ప్రజలు కోరుతున్నారు. పదివేల క్రితమే అంచనాలు తయారు చేసి ఉన్నందున ఉన్నతాధికారులు స్పందించాలని పలువురు కోరుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ట్రాఫిక్ లో నియంత్రించేందుకు ఉదయం సాయంత్రం వేళలో ఒక కానిస్టేబుల్ నియమించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కామినేని గెలుపుకు కృషిచేసిన బొర్రా చలమయ్యకు సన్మానం

## - గౌడ సంఘం ఆధ్వర్యంలో విజయోత్సవ కేక్ కటింగ్

కైకలూరు జూన్ 8 (ప్రభాతవార్త): కైకలూరు అసెంబ్లీ ఎన్డీయే కూటమి అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్ గెలుపుకు తన వంతు కీలక పాత్ర పోషించిన విద్యావంతులు, టిడిపి నాయకులు, సంఘ పెద్దలు బొర్రా చలమయ్యను శనివారం ముదినేపల్లి మండలం పెనుమల్లి గ్రామంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ ప్రాంగణంలో కైకలూరు నియోజకవర్గంలోని గౌడ శెట్టిబలిజ సంఘం అధ్యక్షులు పోలగాని నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బొల్లా శ్యామల రాజు గౌడ్, బొర్రా శేషులు సభాధ్యక్షత వహించగా ప్రధమంగా చలమయ్యను సంఘ పెద్దలు పూలమాలలతో దృశ్యాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ కైకలూరు నియోజకవర్గంలోని 30 వేల మంది గౌడ, శెట్టిబలిజ సోదర,సోదరీమణులందరిని ఏకతాటి పైకి తీసుకువచ్చి కూటమి ప్రభుత్వానికి, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ గెలుపు కు అఖండ మెజారిటీ చేకూర్చిన చలమయ్య ను సత్కరించుకోవటం మన అందరి బాధ్యతని గుర్తు చేశారు. బొర్రా చలమయ్య మాట్లాడుతూ మీ అందరి సహకారంతోనే ఇంతటి మహోన్నత కార్యక్రమానికి శ్రీకారం చుట్టానని అభివాదించారు. అనంతరం కూటమి ప్రభుత్వ విజయోత్సవ కేకును చలమయ్య 300 మందితో కలిసి కట్ చేసి ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ కి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పరసా ఏడుకొండలు, ముదినేపల్లి మండల అధ్యక్షులు పరసా



కనకారావు, మండవల్లి మండల అధ్యక్షులు బొర్రా సత్యనారాయణ, కలిదిండి మండల అధ్యక్షులు కట్టా పాండురంగారావు, కైకలూరు మండల అధ్యక్షులు కట్టా నాగబాబు, ,శొంఠి నాగరాజు, గూడవల్లి కోటేశ్వరరావు,తామరకొల్లు గ్రామ అధ్యక్షులు వీరంకి సత్యనారాయణ,తదితర సంఘ పెద్దలు పాల్గొన్నారు.

ప్రగాఢ సానుభూతి తెలిపారు. టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# మోడీతోనే దేశాభివృద్ధి చాట్రాతి ప్రసాద్



జీలుగుమిల్లి, జూన్-08, ప్రభాతవార్త: నరేంద్ర మోడీ తోనే దేశ అభివృద్ధి సాధ్యమని, అందుకే వరుసగా మూడోసారి దేశ ప్రజలు నరేంద్ర మోడీని ప్రధానిగా కోరుకున్నారని ఏలూరు జిల్లా బిజెపి కార్యదర్శి చాట్రాతి ప్రసాద్ అన్నారు. శనివారం ఆయన జీలుగుమిల్లిలో ఒక ప్రకటనలో మాట్లాడుతూ కేంద్రంలో ఎన్డీఏ నేతగా వరుసగా మూడోసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న నరేంద్ర మోడీకి శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ప్రసాద్ తెలిపారు. ఎన్డీఏలో భాగస్వామి పార్టీలైన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు, నితీష్ కుమార్ కు, జనసేనని పవన్ కళ్యాణ్ కు చాట్రాతి ప్రసాద్ అభినందనలు తెలిపారు. నరేంద్ర మోడీ సారథ్యంలో దేశం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగనుందని తెలిపారు.

# శ్రీ ఉమా మూలేశ్వర స్వామి వారికి లక్ష బిల్వార్చన



వీరవాసరం, ప్రభాత వార్త, జూన్ 8: మండలంలోని రాయకుదురు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమామూలేశ్వర స్వామి వారి దేవస్థానము నందు శనివారం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ఆలయంలో లక్ష బిలార్చన నిర్వహించారు. ఈసందర్భంగా నుదురుపాటి కోదండరామమూర్తి -సీతామహాలక్ష్మి వేద పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆలయంలో వినాయకుడికి గరికపూజ, ఈశ్వరునికి ఏకాదశ మహాన్యాస రుద్రాభిషేకము, పార్వతి దేవి అమ్మవారికి కుంకుమార్చన అనంతరం మూలేశ్వర స్వామి వారికి లక్ష బిల్వార్చన ఘనంగా నిర్వహించారు. స్వామివార్లకు 12 రకముల దివ్య హారతులను సమర్పించారు. వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన లక్ష బిల్వార్చన కార్యక్రమంలో నుదురుపాటి గంగాధర శాస్త్రి, నుదురుపాటి భానుమూర్తి, నిరోగి సూర్య శేఖర్, లొల్ల సతీష్ కుమార్ శర్మ, ఆలయ అర్చకులు శంకరమంచి కృష్ణ, దేవస్థాన చైర్మన్ కాయల నాని బాబు తదితరులు పాల్గొన్నారు. అధిక సంఖ్య లో భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించినారు.

# పోలవరం నియోజకవర్గం అభివృద్ధి చిర్రి బాలరాజు తోనే సాధ్యం

కొయ్యలగూడెం, జూన్-08, ప్రభాతవార్త: నియోజకవర్గం లో జనసేన పార్టీ అభ్యర్థి చిర్రి బాలరాజు అత్యధిక వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందడంతో మండలంలో దిప్పకాయలపాడు, కొయ్యలగూడెం గ్రామాలలో జనసేన, టిడిపి పార్టీల నాయకులు కార్యకర్తలు విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. విజయోత్సవ ర్యాలీలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జనసేన పార్టీ మండల అధ్యక్షుడు తోట వీర వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రజల అభివృద్ధి చెందడానికి మంచి రోజులు వచ్చాయని, జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ల నేతృత్వంలో ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని అన్నారు. పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు చిర్రి బాలరాజు నియోజకవర్గంలో ఉన్న ప్రతి మండలాన్ని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఓట్లు వేసి గెలిపించిన ప్రజలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదర్శ నీయుడు భగవాన్ - జేసు ప్రసాద్




ప్రభాతవార్త నరసాపురం :రక్తదానంలో భగవాన్ అందరికీ ఆదర్శనీయుడని ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ కౌన్సిలర్ జే జేసుప్రసాద్ అన్నారు. శనివారం నరసాపురం ప్రభుత్వ ఆసుపత్రి ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో 72 వ సారి రక్తదానం చేసిన సీనియర్ జర్నలిస్ట్, ఆదరణ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ బొడ్డు కృష్ణభగవాన్ ను జేసు ప్రసాద్ అభినందించి మాట్లాడారు. ప్రతి 3 నెలలకు ఒకసారి భగవాన్ విధిగా రక్తదానం చేస్తూ సమాజానికి తనవంతు కృషి చేస్తున్నాడని అన్నారు. రక్తదానంతో ప్రాణాలు కాపాడవచ్చునన్నారు. రక్తదానంపై ప్రతిఒక్కరు అవగాహన పొందాలన్నారు. చాలామంది రక్తదానం చేస్తే బలం తగ్గిపోతుందని అపోహ పడుతున్నారని, దానం చేసిన రక్తాన్ని వారం రోజులకే పొందగలమన్నారు. ఆరోగ్యవంతంగా ఉన్నవాళ్లు 3 నెలలకు ఒకసారి రక్తదాన చేయవచ్చునని జేసు ప్రసాద్ అన్నారు.

# నీతి,నిజాయితీతో పని చేయండి

### -మనమంతా ప్రజా సేవకులం
### -మున్సిపల్ కార్యాలయం సందర్శనలో ఎమ్మెల్యే బొలిశెట్టి

తాడేపల్లిగూడెం- ప్రభాతవార్త : మున్సిపాలిటీలో పనిచేసే ప్రతి ఉద్యోగి నీతి, నిజాయితీతో పని చేయాలని, అలా చేయలేని వారు వెళ్ళిపోవచ్చు అని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సూచించారు. తనతో సహా అందరం ప్రజా సేవకులమేనని, తనకేమీ ప్రత్యేకించి గౌరవ మర్యాదలు అవసరం లేదని స్పష్టం చేశారు. మనమందరం కలిసి ప్రజల కోసం పని చేయాలన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం తొలిసారి ఆయన శుక్రవారం తాడేపల్లిగూడెం మున్సిపల్ కార్యాలయం సందర్శించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ డి. మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఉద్యోగులు ఎమ్మెల్యే బొలిశెట్టి కి ఘన స్వాగతం పలికారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు ఏ విధమైన ఇబ్బంది వచ్చినా సహించేది లేదని హెచ్చరించారు. ప్రజలకు తాగునీరు, వీధిలైట్లు, పారిశుధ్యం తదితర అంశాల్లో సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. గతంలో వైసీపీ పాలనలో జరిగిన అవకతవకలన్నీ బయటకు తీస్తానని చెప్పారు. తమ పరిపాలనలో అవినీతి చేయాలనుకున్న అధికారులు ఎవరైనా బదిలీలు పెట్టుకుని వెళ్ళిపోవచ్చు అని సూచించారు. నిజాయితీగా పనిచేసే అధికారులు




ఎవరూ భయపడాల్సిన పని లేదన్నారు. ప్రభుత్వం ప్రజలకు సేవ చేసేందుకు ఉద్యోగాలు ఇచ్చిందని దానికి కట్టుబడి పని చేసే ప్రతి ఒక్కరికి తన మద్దతు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా శాఖల వారీగా అధికారుల పనితీరును సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి కమిషనర్ మురళీకృష్ణ, వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# ఆరుమిల్లిని అభినందించిన నియోజకవర్గ పోలీసులు .

అత్తిలి -- ప్రభాతవార్త :తణుకు తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆరుమిల్లిని అభినందించిన నియోజకవర్గ పోలీసులు . అత్తిలి - జూన్ 7( ప్రభాత వార్త ):గా ఎన్నికైన ఆరిమిల్లి రాధాకృష్ణ ని తణుకు, ఇరగవరం, అత్తిలి మండలాల,పట్టణ సిఐ లు, ఎస్సై లు, ఇతర పోలీసులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. తణుకు టౌన్ సీఐ ఎం . నాగరాజు , రురల్ సీఐ జివివి నాగేశ్వరరావు ,తణుకు టౌన్ ఎస్ .ఐ . అప్పారావు , ట్రాఫిక్ ఎస్ ఐ సతీష్ , రురల్ ఎస్ ఐ . కె . చంద్రశేఖర్ , ఇరగవరం ఎస్ ఐ . డి . ఆదినారాయణ , అత్తిలి ఎస్ ఐ వి . రాంబాబు తదితరులు అభినందించారు .




# తూర్పు తాళ్లలో రామరాజుకు సత్కారం



ప్రభాతవార్త నరసాపురం రూరల్ : తూర్పుతాళ్లు గ్రామంలో నరసాపురం నియోజవర్గంలో కూటమి విజయం చేకూరే విధంగా అహర్నిశలు ఎంతో కష్టపడి పనిచేసిన నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పోత్తూరి రామరాజు కి విజయోత్సవ శుభకాంక్షలు తెలియజేసినా నర్సాపురం మండల అధ్యక్షులు వాతాడి ఉమా మహేశ్వరరావు. తుర్పుతాళ్లు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కడలి నాగేశ్వరరావు,గుత్తుల రాధాకృష్ణ, కోడి సత్యనారాయణ వడ్డీ నరసింహామూర్తి కరీంశెట్టి చిన్నముత్యాలు కరీంశెట్టి రామకృష్ణ,మామిడిశెట్టి మాార్రాజు, కోడి చిన్నవేంకన్న, కంకటాల శ్రీను, మామడిశెట్టి ప్రసాద్,కడలి నిఖిల్ దుర్గ ప్రసాద్ నర్సాపురం మండల కార్యదర్శి అందే రామకృష్ణ తదితరులు.

## తణుకు హెడ్ పోస్ట్ మాస్టర్ గా సుబ్బారావు



అత్తిలి - జూన్ 8( ప్రభాత వార్త ): తణుకు ప్రధాన తపాలా కార్యాలయం పోస్ట్ మాస్టర్ గా సీహెచ్ . వి. సుబ్బారావు పదవీబాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకు ఆయన అత్తిలి ఉప ప్రధాన తపాలా కార్యాలయం పోస్ట్ మాస్టర్ గా విధులు నిర్వర్తించారు. గత నెలలో పదోన్నతి పొందిన ఆయన శనివారం పదవీబాధ్యతలు స్వీకరించారు. సుబ్బారావు ను పలువురు సిబ్బంది అభినందించారు.

## దళితులంత విద్య ద్వారా ఉన్నతస్థితికి చేరుకోవాలి

# మురికిపూడి దేవపాల్




కొయ్యలగూడెం, జూన్-08, ప్రభాతవార్త: దళిత సోదరులంతా విద్యకు మంచి ప్రాధాన్యత ఇవ్వాలని తమ పిల్లలను మంచి చదువులు చదివించి ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా వారిని తయారు చేయాలని మేడ్ రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్ పేర్కొన్నారు. శనివారం మండలంలో అంకాల గూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ నాయకులు, మాజీ ఎంపీటీసీ కునపాము. రాజారత్నం ఇంటి వద్ద దళితుల ఆత్మీయ కలయిక సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సుకు ఏలూరుజిల్లా మేడ్"అధ్యక్షులు లాగు జయరాజు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన దేవపాల్ మాట్లాడుతూ దళిత సోదరులంతా తమ పిల్లలను చదువులలో ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా చదివించాలని తల్లితండ్రులు ప్రభుత్వం ద్వారా అందించే అన్ని అవకాశాలు అందిపుచ్చుకొని విద్య,ఉపాధి, సంక్షేమ రంగాలలో తమ పిల్లలకు ప్రోత్సాహాన్ని అందించాలని పలు సూచనలను తెలిపారు. అలాగే దళిత ఉద్యోగులు అంబేద్కర్ ఆలోచనలతో పే బ్యాక్ టు సొసైటి నినాదంతో తమ వంతు సహకారం అందిస్తు ఐఖ్యత అభివృద్ధి ద్యేయంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నూతన ప్రభుత్వాన్ని అభినందిస్తు ఈ ప్రభుత్వం దళిత అనూకూల నిర్ణయాలతో ముందుకు సాగాలని అంకాంక్షిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మేడ్ జిల్లా అధ్యక్షులు ఆర్చరీ కోచ్ ఎల్. జయరాజు, మేడ్ జిల్లా ఉపాధ్యక్షులు కొక్కిరపాటి. మధు, పోలవరం నియోజకవర్గ అధ్యక్షులు కునపాము సూర్యారావు,తదితరులు పాల్గొన్నారు.

# వి ఆర్ ఓ ల రాష్ట్ర కమిటీ వాయిదా

పెనుమంట్ర, జూన్-08, ప్రభాతవార్త: నేడు విజయవాడలో జరుగు రాష్ట్ర వీఆర్వోల అత్యవసర కమిటీ సమావేశాన్ని వాయిదా వేసినట్లు రాష్ట్ర ప్రచార కార్యదర్శి బాపూజీ మద్దాల శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి సమావేశం తేదీలు ఎప్పుడు అనేది తెలియజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రముఖ దినపత్రిక ఈనాడు అధినేత రామోజీరావు శనివారం స్వర్గస్తులైనందున రాష్ట్ర ప్రజా ప్రతినిదులందరూ రామోజీరావు భౌతిక కాయం సందర్శన, మరియు నివాళుల కార్యక్రమాలు ఉన్నందున . ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

# 19న వెంకన్న హుండీ ఆదాయం లెక్కింపు



ప్రభాత వార్త పెరవలి మండలం : పెరవలి మండలం అన్నవరప్పాడు గ్రామంలో నేషన్ హైవే పై అనుకుని ఉన్న శ్రీ వేంకేశ్వరస్వామి ఆలయం హుండీ లెక్కింపు 19లెక్కింపు కార్యక్రమం నిర్విహిస్తున్నట్లు ఆలయ ఈవో మీసాల రాధాకృష్ణ తెలిపారు ఈకార్యక్రమం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తారని తెలిపారు

# అలీ మాస్టారు మృతి తీరని లోటు



**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం ధర్మన్న స్మారక భవనంలో ఫొటో, వీడియో మిక్సింగ్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం మహ్మద్ ఉమర్ అలీ మాస్టారు సంతాప సభ వై.సూరిబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఇఫ్టా జిల్లా అధ్యక్షుడు కేవీ.రమణ, ఫొటో, వీడియో మిక్సింగ్ యూనియన్ అధ్యక్షుడు కానుమూరి సోమరాజులు మాట్లాడుతూ ఉమర్ అలీ మాస్టారు జీవించి ఉన్నంత కాలం పేద ప్రజలకు సేవ చేశారని శ్లాఘించారు. ఆయన మృతి పేదవర్గాలకు తీరని లోటని పేర్కొన్నారు. బాలు, జయచండేశ్వరరావు, కాగితాల శ్రీను, వెంకట్, శ్రీను, కామవరపుకోట శ్రీను, రమణారావు, జగన్, నవీన్, నరేష్, ప్రసాద్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి దర్శనానికి టీడీపీ నాయకుల పాదయాత్ర

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : కూటమి విజయం సాధించడం పట్ల మండలంలోని చక్రదేవరపల్లి సర్పంచ్ సాయిల సత్యనారాయణ, గ్రామ టీడీపీ అధ్యక్షుడు ఉండవల్లి శ్రీను పాదయాత్రగా ద్వారకాతిరుమల వెళ్ళి శ్రీవారిని దర్శించుకుని మొక్కుబడి తీర్చుకున్నారు. ఎమ్పీటీసీ సాయిల రాంబాబు, నారా లోకేష్ యువజన ఫౌండేషన్ అధికార ప్రతినిధి అన్నపరెడ్డి గంగాధర్, వైట్ల ఆంజనేయులు, ఓరుగంటి శ్రీను, తానింకి శ్రీను, కరుటూరి ప్రభాకర్, కరుటూరి రాజు, ఉమ్మడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# శ్రీవారికి విశేష పూజలు

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణంలోని పారిజాతగిరి శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో శనివారం తెల్లవారు జాము నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ, తోమల సేవ, బాలభోగ నివేదన, తీర్థప్రసాద గోష్టి వంటి కార్యక్రమాలు నిర్వహించారు. వేసవి సెలవులు ముగుస్తుండటంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద నిత్యాన్నదాన కమిటి ఏర్పాటు చేసిన అన్నసమారాధనలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అన్నదాతలుగా అల్లంచెర్ల గ్రామానికి చెందిన పసుమర్తి వెంకటేశ్వరరావు, కమల కుమారి వ్యవహరించారు. అనంతరం దాతలను స్వామివారి శేష వస్త్రాలతో ఆలయ అర్చకులు నల్లూరి రవికుమారాచార్యులు సత్కరించారు.



# ఉపాధి కూలీలకు వేతనం రూ.300/- చెల్లించాలి

పెనుమంట్ర, జూన్-08, ప్రభాతవార్త: ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీలకు వేతనాలు పెంచుతూ రోజుకు రూ.300/- రూపాయలు చెల్లిస్తామని చెప్పిన విషయం ఆచరణలో అమలు కావడం లేదని శనివారం పెనుగొండ మునమర్రు రోడ్డులో జరుగుతున్న పనులను వ్యవసాయ కార్మిక సంఘం పరిశీలించింది. ఈ సందర్భంగా సంఘం మండల కార్యదర్శి షేక్ పాదుషా మాట్లాడుతూ ఉపాధి కూలీలకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన రూ. 300/- రూపాయల కూలీ రేట్లు తప్పనిసరిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. చేసిన పనికి రూ. 260 నుండి రూ. 270/- వరకు మాత్రమే చెల్లింపులు జరుగుతున్నాయని అన్నారు. పంట బోదెలలో పనిచేసే సమయంలో సీసా పెంకులు, ఎండిపోయిన కొబ్బరి పుల్లలు గుచ్చుకుని బాధలు పడుతున్నామని తెలిపారు. పని ప్రదేశంలో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. క్షేత్రస్థాయిలో పనులను




అధికారులు సందర్శించి కూలీల బాధలు తెలుసుకోవాలని డిమాండ్ చేశారు. క్షేత్ర స్థాయి సిబ్బంది ఇచ్చిన పనులు కొలత ప్రకారం చేస్తున్నా వేతనాలు సక్రమంగా చెల్లించడంలో జరుగుతున్న అవకతవకులను అరికట్టాలని కోరారు. పనులు ఇచ్చే విషయంలో కార్మికులను ఇబ్బంది పెట్టే సీనియర్ మెట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లపై అధికారులు తనిఖీలు నిర్వహించాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# ప్రతి మంచి పనిలో నా సహాయం ఉంటుంది

### - కాలువ పూడిక పనులను పరిశీలించిన ఎమ్మెల్యే అంజిబాబు

భీమవరం - ప్రభాతవార్త : భీమవరంలో జరిగే ప్రతి మంచి పనిలో నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. రాయలం మంచినీరు చెరువులోకెళ్లే పంట కాలవను మాజీ సర్పంచ్ కోళ్ల రామచంద్రరావు ఆధ్వర్యంలో కాలువలో పూడిక చేశారు. పనులను ఎమ్మెల్యే అంజిబాబు పరిశీలించి వారితో మాట్లాడారు. భీమవరాన్ని మోడల్ నియోజక వర్గంగా అభివృద్ధి చేసుకుందామని, ప్రతిఒక్కరి సహకారం ఎంతో అవసరమని, ప్రతి అధికారి చిత్తశుద్ధితో పని చేయాలనీ అన్నారు. కార్యక్రమంలో సాగునీటి సంఘం మాజీ అధ్యక్షులు కోళ్ల సీతారాం, కోళ్ల నాగబాబు, మాజీ



ఎంపీటీసీ వినాయక, సోమరాజు, పత్తి హరి, గ్యాస్ శీను, యర్రంశెట్టి శివకృష్ణ, నడింపల్లి శ్రీనివాసరాజు, డాక్టర్ బాబు, వీర మహిళలు తెలుగుదేశం జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చాట్రాయి మండల చరిత్రను తిరగరాసిన పార్థసారది



: చాట్రాయి, జూన్ 7, ప్రభాతవార్త : చాట్రాయి మండలం చరిత్రను నూజివీడు నియోజకవర్గం తెలుగుదేశం అభ్యర్థిగా విజయం సాధించిన కొలుసు పార్థసారథి తిరగరాశారు. చాట్రాయి మండల చరిత్రలో ఇప్పటివరకు తెలుగుదేశం పార్టీ ఇంత పెద్ద మొత్తంలో మెజార్టీ సాధించిన దాఖలాలు లేవు. 2009లో తెలుగుదేశం అభ్యర్థిగా చాట్రాయి కి చెందిన డాక్టర్ చిన్నం రామకోటయ్య పోటీచేయగా కేవలం 108 ఓట్లు మెజార్టీ సాధించగలిగారు. చాట్రాయి లోపల వ్యక్తి అని ప్రచారం ముమ్మరంగా సాగినప్పటికీ 108 ఓట్లు మించి మెజార్టీ సాధించలేకపోయారు. మండల వ్యవస్థ ఏర్పడిన నాటి నుండి నాడు కాంగ్రెస్ పార్టీకి నేడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చాట్రాయి మండలం గణనీయమైన మెజార్టీ సాధించడం ఆనవాయితీగా వస్తోంది. మండల వ్యవస్థ ఏర్పడిన తర్వాత జడ్పిటిసి ని తెలుగుదేశం పార్టీ ఒక్కసారి కూడా కైవసం చేసుకోలేకపోయింది. కానీఈసారి ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి 1127 ఓట్లు మెజార్టీ రావడంతో ఒక్కసారిగా అందరూ అవాక్కయ్యారు. ఊహలకు అందని విధంగా మెజార్టీ రావడంపై తలపండిన రాజకీయ నాయకులు సైతం ఆశ్చర్యపోయారు. నాడు తిరువూరు నియోజకవర్గంలో చాట్రాయి మండలం ఉండగా కాంగ్రెస్ విజయానికి చాట్రాయి మండలమే కీలకము అయ్యేది. నూజివీడులో కలిసినప్పటికీ ఈ మండలంలో మెజార్టీ సాధించడం కష్టసాధ్యంగా మారింది. పార్థసారథి పొందిన వ్యూహం ఫలించటంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం గాలి వీచటంతో చాట్రాయి మండలంలో కూడా ఆ ప్రభావం చూపిందని తెలుస్తోంది. అందరూ అంచనాలను తారుమారు చేసి మెజారిటీ రావడంపై రాజకీయ విశ్లేషకులు లెక్కలు వేస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలమైన గ్రామాలైన పోతనపల్లి, బూరుగుగూడెం, పర్వతాపురం గ్రామాల్లో కూడా తెలుగుదేశం పార్టీకి మెజార్టీ రావడంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తల పట్టుకుంటున్నారు. చాట్రాయి మండలంలో కేవలం నరసింహారావు పాలెం గ్రామంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టు నిలుపుకుందని తెలుస్తోంది. మండలంలో నాలుగు గ్రామాలు మినహా మిగిలిన అన్ని గ్రామాలలో తెలుగుదేశం పార్టీకి మెజార్టీ రావడంతో ఆ గ్రామ సాయి నాయకులు సైతం ఆశ్చర్యపోయారు. ఏదైనా పార్థసారథి గెలుపు ఒక చరిత్ర సృష్టించింది అనడంలో ఎటువంటి సందేహం లేదు.

# లక్కవరంలో విజయోత్సవ ర్యాలీ




జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : మండలంలోని లక్కవరం పంచాయతీలో శుక్రవారం టీడీపీ - జనసేన - బీజేపీ నాయకులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సొంగా రోషన్‌కుమార్‌ను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ సీనియర్ నాయకుడు మండవ లక్ష్మణరావు, లక్కవరం టీడీపీ అధ్యక్షుడు గద్దె వెంకట సుబ్బారావు, కార్యదర్శి దల్లి రామారెడ్డి, కొడవటి సత్తిరాజు, జనసేన నాయకులు విజ్జు వెంకటస్వామినాయుడు, టీడీపీ నాయకులు తడికమళ్ళ గోపాలరావు, చిక్కాల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# వెండితెరపై వెలుగులు విరజల్లిన రామోజీ



సినిమా తీసి నటుడిగా పరిచయం చేసిన ఘటన రామోజీరావుదే. ఆ తర్వాత గోపిచంద్‌తోనూ తొలివలపు తీసి ఆయన కెరీర్‌ను శ్రీకారం చుట్టారు. అదేకాకుండా సమాజంలోని కథలను తెలుగుతోపాటు హిందీ, కన్నడ, మరాఠీ భాషల్లోనూ తిరిగి నిర్మించిన ఘనత ఉషాకిరణ్ మూవీస్‌దే. యమున, శ్రీకాంత్, ఎన్టీఆర్, చరణ్‌రాజ్, గోపిచంద్, ఉయద్‌కిరణ్, రీమాసేన్ ఇలా ఎందరినో పరిచయం చేశారు. సినిమా నిర్మాణం తర్వాత దాన్ని పంపిణి చేసే విధంగా మయూరి డిస్ట్రిబ్యూట్ వ్యవస్థను స్థాపించారు. ఇక సినిమా షూటింగ్‌లన్నీ ఒకేచోట జరిగేలా ఫిలింసిటీని స్థాపించి వేల సినిమాలు తయారు అయ్యేలా చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా తాజాగా వెబ్‌సీరిస్‌ను కూడా రూపొందించి సక్సెస్‌బాటలో పయనించారు. అయితే వీటన్నింటినీ సమన్వయంతో నిర్వహించేలా తన సిబ్బంది తయారు చేసుకుని డిసిప్లిన్‌గా చేయడంలో రామోజీరావుదే అగ్రస్థానం చెప్పక తప్పదు. కె. విజయ భాస్కర్ దర్శకత్వంలో విడుదలైన తెలుగు చిత్రం నువ్వే కావాలి. ఇందులో తరుణ్, రిచా ముఖ్యపాత్రలు పోషించారు. ఈ చిత్రాన్ని ఉషాకిరణ్ మూవీస్ పతాకంపై రామోజీరావు నిర్మించగా, స్రవంతి రవికిషోర్ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరించాడు. త్రివిక్రమ్ శ్రీనివాస్ ఈ చిత్రానికి మాటలు రాశారు. 2000లో విడుదలై సెనేషనల్ అయింది. అప్పటి యూత్ ఈసినిమా కోసం ఎగబడ్డారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కావడంతో చాలాచోట్ల ఈ సినిమా ధాటికి తట్టుకోలేక థియేటర్లో వేరే సినిమాలు తీసి నువ్వే కావాలి సినిమా వేయాల్సి వచ్చింది. ఇదే అప్పట్లో గొప్ప రికార్డు.



రామోజీరావు సినిమా నిర్మాణంలో తనకంటూ ప్రత్యేకమైన ముద్రవేశారు. 1983లో ఉషాకిరణ్ మూవీస్‌ను స్థాపించి వివిధ భాషల్లో 87 సినిమాలు నిర్మించారు. ప్రేమలేఖ నవల ఆధారంగా జంధ్యాల దర్శకత్వంలో 84లో శ్రీవారికి ప్రేమలేఖ తీసి సూపర్‌హిట్ చేశారు. ఈసారి కథలను నిజజీవితంలో పాత్రల ఆధారంగా తీసుకుని మయూరి వంటి సినిమా తీసి సెన్సేషన్ క్రియేట్ చేశారు. ఓ కాలులేని నాట్యకారిని జీవితం ఆధారంగా ఇది రూపొందించి. ఈ సినిమా జనాల్లో రెండు దశాబ్దాలపాటు నిలిచిపోయింది. అనంతరం తనకు జరిగిన అన్యాయాన్ని నిరాహారదీక్షతో పోరాడి దక్కించుకున్న కథతో మౌనపోరాటం నిర్మించారు. ఇది ఒడిసాలో జరిగిన నిజ సంఘటన ఆధారంగా తెరకెక్కించారు. ఇదంతా ఓ భాగమైతే టి.క్రిష్ణ దర్శకత్వంతో విజయశాంతి లీడ్‌రోల్‌గా ప్రతిఘటన సినిమా తీసి సినిమా చరిత్రను తిరగరాశారు. ఈ సినిమాను మొదట్లో చూస్తారోలేదోనని సందిగ్ధంలో వున్నా సమకాలీన అంశాలు, నటీనటుల అభినయంతో జాతీయ స్థాయిలో పేరుతెచ్చిపెట్టింది. ఈ సినిమాతోనే రాజశేఖర్ మరింత పాపులర్ అయ్యారు. కోట శ్రీనివాసరావు ఒక్కసారిగా వెలుగులోకి వచ్చారు. ఇక అక్కడ నుంచి ఆయన వెనుకడుగువేయ లేదు. ఇక మారథాన్ నేపథ్యంలో అశ్వని చిత్రాన్ని రియల్ ప్లేయర్ అశ్వినీ నాచప్పతో తెరకెక్కించారు. తేజ, మనసు మమత, నేవ్వేకావాలి, అమ్మ జడ్జిమెంట్, పీపుల్స్ ఎన్‌కౌంటర్, బెట్టింగ్ బాలరాజు, నచ్చావులే, నువ్విలా వంటి సినిమాలు తీశారు. జూ.ఎన్టీఆర్‌ను 'నిన్ను చూడాలనుంది'



ఫారియా అబ్దుల్లా నయా లుక్

# 'ఏ మాస్టర్ పీస్' టీజర్ లాంచ్

'శుక్ర', 'మాటరాని మౌనమిది' వంటి డిఫరెంట్ మూవీస్ తర్వాత దర్శకుడు సుకు పూర్వజ్ రూపొందిస్తున్న కొత్త సినిమా "ఏ మాస్టర్ పీస్". మనీష్ గిలాడ, అరవింద్ కృష్ణ, జ్యోతిపూర్వాజ్, అషురెడ్డి లీడ్ రోల్స్‌లో నటిస్తున్న ప్రతిష్టాత్మక ఫిల్మ్ ప్రొడక్షన్ స్టూడియో మెర్జ్ ఎక్స్ ఆర్‌తో కలిసి సినిమా బండి ప్రొడక్షన్స్ పతాకంపై శ్రీకాంత్ కండ్రేగుల, మనీష్ గిలాడ 'ఏ మాస్టర్ పీస్' సినిమాను నిర్మిసునతన్నారు. ఈ సినిమా మైథాలజీ, సైన్స్ ఫిక్షన్ కలిసిన ఒక న్యూ కాన్సెప్ట్ సూపర్ హీరో మూవీ ఎక్స్‌పీరియన్స్‌ను తెలుగు ప్రేక్షకులకు అందించబోతోంది. హైదరాబాద్‌లో 'ఏ మాస్టర్ పీస్' సినిమా టీజర్ విడుదల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



సినిమాటోగ్రాఫర్ శివరామ్ చరణ్ మాట్లాడుతూ ఏ మాస్టర్ పీస్ సినిమాకు వర్క్ చేసే అవకాశం ఇచ్చిన దర్శకుడు సుకు పూర్వజ్‌కు థ్యాంక్స్. సినిమాటోగ్రాఫర్‌గా నా బెస్ట్ ఎఫర్ట్స్ పెట్టాను. ఈ సినిమా టాలీవుడ్‌లో ఒక అరుదైన చిత్రంగా పేరు తెచ్చుకుంటుంది" అన్నారు. నటుడు, నిర్మాత మనీష గిలాడ మాట్లాడుతూ "ముందుగా మూడ్ ఆఫ్ ది పవర్ స్టార్ పవన్ కల్యాణ్‌కు కంగ్రాట్స్. 17 యేళ్ల తర్వాత నేను మీ ముందు ఇలా వేదిక మీద మాట్లాడుతున్నా. ఏ మాస్టర్ పీస్ సినిమాలో విలన్ నటిస్తుండటం సంతోషంగా ఉంది. విలన్ రోల్‌లో మిమ్మల్ని మెప్పిస్తాననే ఆశిస్తున్నాం" అన్నారు. దర్శకుడు సుకు పూర్వజ్ మాట్లాడుతూ మనం వరల్డ్ సినిమాలోని ఎన్నో సూపర్ హీరోల సినిమాలను చూశాం. నాకూ చాలా సూపర్ హీరోల సినిమాలు ఇష్టం. ఆ సూపర్ హీరో క్యారెక్టర్‌కు మన పురాణాల నేపథ్యాన్ని జోడిస్తే మన నేటివ్ సూపర్ హీరో ఫిల్మ్ చేయొచ్చనే ఐడియాలో ఏ మాస్టర్ పీస్ సినిమాను ప్రారంభించాను. ఇందులో మన మైథాలజీ ఉంటుంది. భాగవతంలోని జయ విజయుల నేపథ్యంలో హీరో, విలన్ క్యారెక్టర్‌ను డిజైన్ చేసాం. మైథాలజీని, సైన్స్ ఫిక్షన్‌ను కలిపేందుకు శివుడి పాత్రను సంధానంగా తీసుకున్నా. ఇది పురాణాల్లో ఉండదు. కల్పిత పాత్రగా రాసుకున్నా. ఈ జర్నీలో హీరో అరవింద్ కృష్ణ, నిర్మాత మనీష్ గిలాడ, ప్రొడ్యూసర్ సూపర్ హీరో సినిమా మరో పెద్ద హీరోను ట్రై చేయొచ్చు కదా అని కొందరు అన్నారు. నా వైఫ్ జ్యోతి పూర్వజ్ ఒక ముఖ్యమైన పాత్ర చేస్తోంది. ప్రస్తుతం క్లైమాక్స్ మినహా షూటింగ్ పూర్తయింది. ఇది ఫస్ట్ పార్ట్ మూవీ. రిలీజ్ అప్డేట్ త్వరలో వెల్లడిస్తాం" అన్నారు. నిర్మాత శ్రీకాంత్ కండ్రేగుల మాట్లాడుతూ 'ఏ మాస్టర్ పీస్' సినిమా ప్రారంభమైనపునపడు సుకు ఒక్కడే ఉన్నాడు. ఆ తర్వాత నేను ప్రాజెక్ట్‌లోకి వచ్చాను. తెలుగులో మా సినిమా బండి బ్యానర్ మీద ఒక ప్రాపర్ సూపర్ హీరో సినిమా చేయాలని ఈ ప్రాజెక్ట్ బిగిన్ చేసాం. ఈ మూవీ టీమ్ అంతా ఒక ఫ్యామిలీలా పని చేసాం. మనీష్ కోసమే గోవా నుంచి ఈ టీజర్ లాంచ్‌కు వచ్చాను" అన్నారు. హీరో అరవింద్ కృష్ణ మాట్లాడుతూ 'ఏ మాస్టర్ పీస్' సినిమా ఆఫర్ ఇచ్చే ముందే నాకు కొడుకు పుట్టాడు. నా కొడుకు సూపర్ హీరోలా ఉండాలని అనుకున్నా. మనీష్ గురించి మాట్లాడితే నేను ఎమోషనల్ అవుతాను. నాకు జీవితంలో ప్రతిసారీ వాడే సపోర్ట్ చేస్తున్నాడు. ఆత్మ విశ్వాసంతో మూవీ ఔట్‌పుట్ చూసి చెబుతున్నాను ఈ సినిమా మనం గర్వంగా చెప్పుకునే మూవీ అవుతుంది" అన్నారు. ఇందులో మనీష్ గిలాడ, అరవింద్ కృష్ణ, జ్యోతి పూర్వాజ్, స్నేహ గుప్త, అర్చనా అనంత్, జయప్రకాశ్ మొదలైనవారు నటిస్తున్నారు. సినిమాటోగ్రఫీ: శివరామ్ చరణ్; సంగీతం:ఆశీర్వాద్; ఎడిటర్: సుకు పూర్వజ్, మనోజ్, కుమార్, బి.శివ శర్వాని; కాస్ట్యూమ్స్: ఉదయశ్రీ పూర్వజ్.

# 'అక్కినేని యువ ఎక్సలెన్సు అవార్డు'ను హీరో వరుణ్ సందేశ్ ప్రదానం



చలన చిత్ర పరిశ్రమ మద్రాస్ నుంచి హైదరాబాద్ తీసుకు రావడంలో కీలకపాత్ర వహించిన మహానటుడు అక్కినేని నాగేశ్వరరావు అని అన్నారు ప్రముఖ సినీ నటుడు ఎం.మురళీ మోహన్. ప్రముఖ సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో, శనివారం జూబ్లీహిల్స్ ఫిలింనగర్ ఛాంబర్‌లో జరిగిన అక్కినేని శత జయంతి, అక్కినేని యువ హీరోగా ఎనభై సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, ఆకృతి ఏర్పాటు చేసిన 'అక్కినేని యువ ఎక్సలెన్సు అవార్డు'ను ప్రముఖ యువ హీరో వరుణ్ సందేశ్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మురళీమోహన్ వరుణ్ సందేశ్‌కు అవార్డు ప్రదానంచేసి ప్రసంగించారు. ఎనభై సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానంలో అక్కినేని ఎన్నో అపురూపమైన పాత్రలు ధరించి తెలుగు ప్రేక్షకుల అభిమాన నటుడు అయ్యారన్నారు. కేవలం ఆయన కోసమే సృష్టించిన పాత్రలో ఎన్నో వున్నాయి అంటూ ప్రస్తుతించారు. దేవదాస్ పాత్రను చేసిన ఇతర భాషా నటులు కూడా ఆయన నటనకు నీరాజనాలు పలికిన సందర్భాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. ఆయన ఒక పరిపూర్ణ వ్యక్తిత్వం కలిగిన గొప్ప వ్యక్తి అంటూ ప్రశంసించారు. సభను ప్రారంభించిన తెలంగాణ కాంగ్రెస్ కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ అక్కినేని తన నటనతో ఎందరికో ఆరాధ్యుడు అయ్యారన్నారు. ఆయన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం ఎన్నో అత్యున్నత పురస్కారాలతో గౌరవించింది అన్నారు. ఈ సందర్భంగా వరుణ్‌సందేశ్ లాంటి యువ నటుల్ని గుర్తించి సత్కరించడం సంతోషకరం అన్నారు. ప్రముఖ సినీ దర్శకుడు రేలంగి నరసింహారావు మాట్లాడుతూ అక్కినేని ఒక యువ హీరోగా సినీ రంగ ప్రవేశం దినం రోజున వరుణ్ సందేశ్ లాంటి ఒక యువ హీరోకు అక్కినేని యువ పురసానకరం ఇవ్వడం ఎంతో ఔచితయంగా వుందన్నారు. అవార్డులను రూపకల్పన చేయడంలో ఆకృతికి విశేషమైన అనుభవం వుందన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న నిర్మాతల మండలి కార్యదర్శి ప్రసన్న కుమార్ ప్రసంగిస్తూ అక్కినేని, ఎన్టీఆర్ ఇద్దరు తెలుగు పరిశ్రమను అత్యున్నత స్థాయిలో నిలబెట్టిన మహానటులు అంటూ ప్రశంసించారు. వరుణ్ సందేశ్ ప్రతిస్పందన తెలియజేస్తూ "ఈ అవార్డును ఒక మహానటుడి ఆశీర్వాదంగా స్వీకరిస్తున్నాను" అంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ఆకృతి సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రి డా॥ కె.వి.కృష్ణకుమారి, జూబ్లీహిల్స్ వాసవి క్లబ్ స్థాపక అధ్యక్షుడు కొత్త వేంకటేశ్వరరావు, సినీ దర్శకుడు రాజేశ్ పాల్గొన్నారు. అక్కినేని, వరుణ్ సందేశ్ అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భారతీయుడు 2 'తాతా వస్తాడే' పాట రిలీజ్

యూనివర్సల్ స్టార్ కమల్‌హాసన్, లైకా ప్రొడక్షన్స్, రెడ్ జెయింట్ బ్యానర్స్ భారీ చిత్రం 'భారతీయుడు 2' నుంచి 'తాతా వస్తాడే' అంటూ ఊపు తెప్పించే పాట విడుదల. యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్ లో అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్‌తో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ రెడ్ జెయింట్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మించిన భారీ బడ్జెట్ చిత్రం 'భారతీయుడు 2'. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో జులై 12న ఈ చిత్రం గ్రాండ్ లెవల్లో రిలీజ్ కానుంది. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందించారు. ఇదివరకు విడుదల చేసిన శౌర సాంగ్ అందరికీ తెలిసిందే. ఆ పాటతో సినిమా మీద ఒక్కసారిగా అంచనాలు పెరిగాయి. చెన్నైలో ఈ మధ్యే జరిగిన ఆడియో లాంచ్ వేడుకలో చిత్ర యూనిట్ మాట్లాడిన మాటలు, అనిరుధ్ ఇచ్చిన లైవ్ పర్ఫామెన్స్ సోషల్ మీడియాలో బాగానే ట్రెండ్ అయ్యాయి. ఇప్పుడు ఈ చిత్రం నుంచి అదిరిపోయే బీట్‌రు రిలీజ్ చేశారు. మాస్‌కు కిక్కిచ్చేలా తాతా వస్తాడే.. అదరగొట్టి పోతాడే అంటూ సాగే పాటను రిలీజ్ విడేదల చేశారు. ఈ పాటలో సిద్ధార్థ్ వేసిన స్టెప్పులు బాగున్నాయి. ఇక ఈ పాట శంకర్ స్టైల్‌లో ఎంతో గ్రాండియర్‌గా కనిపిస్తోంది. వందల మంది డ్యాన్సర్లతో ఈ పాటను కంపోజ్ చేసినట్టుగా కనిపిస్తోంది. కాసర్ల శ్యామ్ సాహిత్యం, అరుణ్ కౌండిన్య గాత్రం, అనిరుధ్ బాణీ ఎంతో ఎనర్జిటిక్‌గా కనిపిస్తున్నాయి. బాబా భాస్కర్ కొరియోగ్రఫీ, కంపోజ్ చేసిన మాస్ స్టెప్పులు బాగున్నాయి. త్వరలోనే భారతీయుడు 2 ట్రైలర్ రాబోతోంది. సినిమా విడుదల తేదీ దగ్గర పడుతున్న ఈ క్రమంలో ప్రమోషన్స్‌ను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లేందుకు శంకర్ భారీ ప్లాన్స్ వేసినట్టుగా కనిపిస్తోంది. 'భారతీయుడు 2' మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను ఏషియన్ సురేష్ ఎంటర్టైన్‌మెంట్స్ ఎల్ఎల్‌పి, సీడెడ్ హక్కులను శ్రీలక్ష్మి మూవీస్ సంస్థలు దక్కించుకున్నాయి. సోనీ మ్యూజిక్ ద్వారా 'భారతీయుడు 2' పాటలు మార్కెట్‌లోకి విడుదలవుతున్నాయి. కమల్‌హాసన్, ఎస్.జె.సూర్య, ప్రియా భవానీ శంకర్, కాజల్ అగర్వాల్, సిద్ధార్థ్, రకుల్‌ప్రీత్ సింగ్, నెడుముడి వేణు, వివేక్, కాళిదాస్ జయరాం, గుల్షన్ గ్రోవర్, సముద్రఖని, బాబీ సింహ, బ్రహ్మానందం, జాకీర్ హుస్సేన్, పియుష్ మిశ్రా, గురు సోమసుందరం, ఢిల్లీ గణేష్, జయప్రకాష్, మనోబాల, అశ్వినీ తంగరాజ్ మొదలైనవారు నటిస్తున్నారు. కథ, దర్శకత్వం: ఎస్.శంకర్, స్క్రీన్‌ప్లే:ఎస్.శంకర్, బి.జయమోహన్, కబిలన్ వైరముత్తు, లక్ష్మీ శరవణ కుమార్; మ్యూజిక్: అనిరుధ్ రవిచంద్రన్; ఎడిటింగ్:ఎ.శ్రీకర్ ప్రసాద్, సినిమాటోగ్రఫీ: రవివర్మ; ఆర్ట్:ముత్తురాజ్; స్టంట్స్: అనల్ అరసు, అన్బరివు, రంజాన్ బులట్, పీటర్ హెయిన్స్, స్టంట్ సిల్వ; డైలాగ్ రైటర్: హనుమాన్ చౌదరి, వి.ఎఫ్.ఎక్స్; సూపర్‌వైజర్: వి.శ్రీనివాస్ మోహన్, కొరియోనరగఫీ:బాస్కో సీజర్, బాబా భాస్కర్; పాటలు: శ్రీమణి; సౌండ్ డిజైనర్: కునాల్ రాజన్; మేకప్: లెగసీ ఎఫెక్ట్-వాన్స్ హార్ట్‌వెల్- పట్టణం రషీద్; కాస్ట్యూమ్ డిజైన్: రాకీ-గవిన్ మ్యూగైల్-అమృతా రామ్-ఎస్‌బి సతీషన్-పల్లవి సింగ్.




# 21న 'కల్ట్ ఫిల్మ్ ఏ' విడుదల

ఇండస్ట్రీ ఎప్పుడూ కొత్త పుంతలు తొక్కుతూనే ఉంటుంది. అందులో భాగమే ఈ 4కే రీ రిలీజ్ ట్రెండ్. ఓల్డ్ బ్లాక్ బస్టర్ మూవీస్‌ను మరొక్కసారి హై క్వాలిటీతో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఉప్పి క్రియేషన్స్, చందు ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్లపై గ్రాండ్‌గా రీ రిలీజ్ అవుతున్న చిత్రం 'ఏ'. కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర నటించిన ఈ చిత్రం ఓ ట్రెండ్. 1998లో అంటే సుమారు 26 సంవత్సరాల క్రితం విడుదలైన 'ఏ' సినిమా ఓ కల్ట్ ఫిల్మ్‌గా నిలిచింది. ఆ రోజుల్లో 100 రోజులు ప్రదర్శించడమే కాదు దాదాపు 3,4 వారాలు టికెట్లు సైతం దొరకలేదంటే ఆ సినిమా చేసిన మ్యాజిక్‌ను అర్థం చేసుకోవచ్చు. ఈ కల్ట్ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తూ వింటేజ్ రోజులను తెరపై ఆవిష్కరింపజేస్తున్నారు ప్రొడ్యూసర్ లింగం యాదవ్. చందు ఎంటర్టైన్‌మెంట్ స్థాపించి పలు చిత్రాలను నిర్మించడమే కాకుండా సినిమా అంటే ప్రేమతో రీ రిలీజ్‌లకు పూనుకున్నారు. అందులో భాగంగా హీరో ప్రభాస్ నటించిన ఛత్రపతి, యోగి చిత్రాలను 4కేలో మళ్లీ విడుదల చేసి మంచి పేరు తెచ్చుకున్నారు. ఇప్పుడు 'ఏ' చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఇప్పటికే కన్నడలో రీ రిలీజ్ అయిన ఈ చిత్రం అద్భుతమైన స్పందనను రాబట్టింది. ఇక జూన్ 21 ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాల్లో ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. కన్నడ ఇండస్ట్రీలో ట్రెండ్ సెట్ చేసిన సినిమా 'ఏ'. బుద్ధిమంతులకు మాత్రమే అనేది శీర్షిక. ఈ చిత్రంలో ఉపేంద్ర సరసన చాందినీ నటించారు. తక్కువ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ 'ఏ' సినిమా జూన్ 21న రీ రిలీజ్ చిత్రం కన్నడలోనే 1998 లోనే 20 కోట్లకు పైగా వసూల్ చేసి ఇండస్ట్రీ రికార్డు క్రియేట్ చేసింది. అంతటి కల్ట్ ఫిల్మ్ జూన్ 21న తెలుగు ప్రేక్షకుల ముందుకు వస్తుందని సినిమా ప్రియులు, ఉపేంద్ర అభిమానులు సంబరం చేసుకుంటున్నారు. ఉపేంద్ర చేసిన చిలిపి చేష్టలను తెరపై చూడాలని ఉవ్విళ్లూరుతున్నారు.



9- -6 pg Cheli 9:9- -6 pg Cheli 9.qxd 6/8/2024 5:30 PM Page 1



# కనుబొమలు మాయమవుతున్నాయా!



సాధారణంగా ఇన్ఫెక్షన్లు, హార్మోనుల్లో మార్పులు, థైరాయిడ్ వంటివి ఇందుకు దారితీస్తాయి. కొందరు సమయానికి ఆహారం తీసుకోక పోవడం, విపరీతంగా డైట్ చేయడం లాంటివి చేస్తుంటారు. ఆ ప్రభావం కనుబొమలపైనా పడుతుంది. ఒత్తిడి, ఆందోళన, మేకప్ ఉత్పత్తులు ఎకునకవగా వాడటం, తరచూ ఐబ్రోస్ తీయించుకోవడం వంటివీ సమస్యగా మారుతుంటాయి. గుండ్రని ప్యాచ్‌లు వస్తే అలోపేషియా ఏరియేటా అయ్యుండొచ్చు. ఇమ్యూన్‌సిస్టమ్ సరిగా పనిచేయకపోవడం వల్ల ఇది వస్తుంది. కొందరిలో రెప్పలపై ఉన్న వెంట్రుకలూ పోతాయి. దురద, చర్మం పొట్టులా రాలడం వంటివి ఉంటే ఎగ్జిమా కావొచ్చు. సొరియాసిస్, కాంటాక్ట్ డెర్మటైటిస్, సెబోరిక్ డెర్మటైటిస్ వంటివీ కారణమవొచ్చు. ముందు కనుబొమలు రాలడానికి అసలు కారణమేంటో నిపుణులను సంప్రదించి తెలుసుకోండి. మామూలుగా మినాకినసడల్ 5% ద్రావణం, కార్టికో స్టిరాయిడ్ క్రీములు వాడటం ద్వారా పరిస్థితి అదుపులోకి తెచ్చుకోవచ్చు. సమస్య పెద్దది అయితే మందులు, ఇంజెక్షన్లనూ తీసుకోవాల్సి ఉంటుంది. వీటితోపాటు మస్కారా, ఐబ్రో పెన్సిల్ వాడకాన్ని తగ్గించండి. విటమిన్లు, మినరల్స్ ఆహారం ద్వారా సమృద్ధిగా అందేలా చూసుకోవడంతోపాటు ఒత్తిడికీ దూరంగా ఉండండి. ఇన్నీ చేశాక కూడా పెరుగుదల లేకపోతే అప్పుడు ఐబ్రో ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయించుకోవచ్చు. □

# అమెరికాలో తొలి తెలుగు మహిళా జడ్జి




**అమ్మాయిలు చదువుకోవడానికి విదేశాలకు వెళ్లడం.. వృత్తి ఉద్యోగాల్లో స్థిరపడడం తెలిసిందే! కానీ చదివిన దానికి భిన్నంగా మరో వృత్తిని ఎంచుకుని రాణించడం కచ్చితంగా చెప్పుకోదగ్గ అంశమే. కాలిఫోర్నియా లోని శక్రమెంటో సుపీరియర్ కోర్టు జడ్జిగా నియమితులైన జయ బాడిగ ఈ ఘనత అందుకున్న తొలి తెలుగు మహిళ. తన ప్రయాణాన్ని తెలుసుకుంది..**

పుట్టింది విజయవాడలోనే అయినా పెరిగిందంతా హైదరాబాదో. నాన్న రామకృష్ణ పారిశ్రామిక వేత్త, మాజీ ఎంపి, అమ్మ ప్రేమలత. నలుగురు పిల్లల్లో నేను మూడో అమ్మాయిని. సికింద్రాబాద్‌లోని సెయింట్ ఆన్స్‌లో చదువుకున్నా. మిషనరీ స్కూల్ కావడంతో సోషల్‌సర్వీస్ కూడా చేయించేవారు. కొంత నాన్న నుంచీ నేర్చుకున్నా. అలా చిన్నప్పట్నుంచే సమాజం గురించి ఆలోచించడం అలవాటైంది. అమ్మకి నన్ను 'లా' చదివించాలని ఉండేది. కానీ నాన్నకి బయటకు పంపడం ఇష్టం లేదు. దాంతో ఉస్మానియా నుంచి పొలిటికల్ సైన్స్‌లో డిగ్రీచేశా.

**మరి ఈ వృత్తిలోకి ఎలా...** నిజానికి ఈ వృత్తిలోకి అనుకోకుండా వచ్చా. బోస్టన్ యూనివర్సిటీ నుంచి ఇంటర్నేషనల్ రిలేషన్స్ అండ్ మాస్ కమ్యూనికేషన్స్‌లో మాస్టర్స్ చేశాక కొన్నాళ్లు 'వీవ్ (విమెన్ ఎస్కేపింగ్ ఎ వయొలెంట్ ఎన్విరాన్‌మెంట్) అనే స్వచ్ఛంద సంస్థలో పనిచేశా. అక్కడ మహిళల సమస్యలు లోతుగా అర్థమయ్యాయి. ముఖ్యంగా మన దేశం నుంచి వచ్చిన మహిళలకి ఇక్కడి కోర్టులు, చట్టాల గురించి పెద్దగా అవగాహన ఉండదు. స్థానిక మహిళలకీ ఎన్నో సమస్యలు. పిల్లలపై లైంగిక దాడులు.. ఇవన్నీ విన్నాక నేనే లా చదివితే ఎలా ఉంటుంది? అనే ఆలోచన వచ్చింది. అలా శాంటాక్లారా విశ్వవిద్యాలయంలో లా డిగ్రీలో చేరా. మావారు ప్రవీణ్ అప్పట్లో ఇంటెల్‌లో హార్డ్‌వేర్ ఇంజినీర్. లా చేస్తున్నప్పుడే పాప పుట్టింది. తనతో కాలిఫోర్నియా బార్ ఎగ్జామ్‌కి సిద్ధమవ్వడం కష్టమనిపించింది. అందుకే ఇండియాలో అమ్మ దగ్గర తనని వదిలి ఎగ్జామ్ రాశా. ఆ వెంటనే పాపను తెచ్చేసుకున్నా. ఇక రిజల్ట్స్.. ఆ రోజు చూడాలి నా టెన్షన్. పాపను ఒళ్లో పెట్టుకుని ల్యాప్‌ట్యాప్ తెరిచి దేవుడా దేవుడా అనుకుంటూ కూర్చున్నా. బార్ కౌన్సిల్ రిజిస్టర్‌లో నా పేరు చూసుకున్నాక హమ్మయ్య అనుకున్నా కుటుంబ సహకారం తోడవ్వడంతో కాలిఫోర్నియాలో ఫ్యామిలీ లా నిపుణురాలిగా రాణించగలిగా. 2018 నుండి 2022 వరకూ సొంతంగా ప్రాక్టీసు చేశా. ఆపై కాలిఫోర్నియా డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్ కేర్ సర్వీసెస్, గవర్నర్స్ ఆఫీస్ ఆఫ్ ఎమర్జెన్సీ సర్వీసెస్‌లోనూ అటార్నీగానూ చేశా. 2022 నుంచి సుపీరియర్ కోర్టు కమిషనర్‌గా పనిచేస్తున్నా.

**వృత్తిజీవితంలో సవాళ్లు !....** అన్నిచోట్లా ఉన్నట్టే ఇక్కడా లింగవివక్షతో సహా ఎన్నో సవాళ్లుంటాయి. న్యాయవాదిగా పనిచేస్తున్న తొలినాళ్లలో నాకు అమెరికన్ యాస రాదని ఎగతాళి చేసేవారు. అవేమీ పట్టించుకోకుండా.. కోర్టులో నేనేంటో నిరూపించుకున్నా. సామాన్యులు కోర్టు ఖర్చుల్ని భరించలేరు. పైగా విడాకుల కేసుల్లో పిల్లలు నలిగిపోతారు. అందుకే సాధ్యమైనంత వరకూ ఫ్యామిలీ కౌన్సెలింగ్ చేసి సర్దిచెప్పేదాన్ని. నావల్ల కొందరికైనా న్యాయం అందాలనుకునేదాన్ని.

**పిల్లల పెంపకంలో..** పనిచేసుకుంటూ, పిల్లల్ని చూసుకోవడం పెద్ద టాస్కే.. మొదట్లో అమ్మ, అత్తమ్మ సపోర్ట్ ఇచ్చారు. ఇప్పుడు పిల్లలు పెద్దయ్యారు కాబట్టి సొంతంగా చేసుకోగలుగుతున్నారు. కానీ మనవాళ్లకి ఇక్కడి బాలల చట్టాలపై అవగాహన లేక ఇబ్బందులు పడుతుంటారు. ఆ మధ్య నాకు తెలిసిన ఓ కుటుంబంలో ఏదో వేడుక.. అర్ధరాత్రి టీ చేసుకుని తాగుతున్నారు. ఈ టీ కాస్తా పొరపాటున పక్కనే ఉన్న పాప చేతిమీద ఒలికింది. మర్నాడు హాస్పిటల్‌కి తీసుకెళితే.. అంత రాత్రి వరకూ పిల్లలను ఎందుకు నిద్రపుచ్చలేదు, స్టవ్ దగ్గరకు ఎందుకు రానిచ్చారు? అంటూ పెద్ద చర్చ.. కేసు అంతేనా.. స్కూల్లో చిన్నారుల బిహేవియర్‌లో ఏ మాత్రం తేడా ఉన్నా పెద్దవాళ్లమీద నిఘా పెట్టేస్తారు.




**మన సంస్కృతిపై మీ అభిప్రాయం..** ఎక్కడ ఉన్నా మన మూలాల్ని మరిచిపోకూడదు. అందుకే పండగలు జరుపుకోవడంతోపాటు వరలక్ష్మీ వ్రతం కూడా చేస్తుంటా. ఓసారి పూజలో పడి కేసు వాయిదా మర్చిపోయా. ఫోన్ రాగానే వెంటనే వెళ్లి.. వచ్చాక మళ్లీ పేరంటానికి హాజరయ్యా. ఓ తల్లిగా మా పిల్లలకీ మన ఆచార వ్యవహారాలు నేర్పిస్తుంటా. అలాగే వాళ్ల అవసరాలన్నీ దగ్గరుండి చూసుకుంటా. ఏ స్థాయికి వెళ్లినా కుటుంబ జీవితంలోనే కదా అసలైన ఆనందం దొరికేది!

**జడ్జి ఎంపిక ప్రక్రియ ఎలా ఉంటుంది? .....** చాలా కష్టం 2021లో అప్లై చేస్తే ఫలితాలు ఇప్పుడొచ్చాయి. అప్లికేషన్ పూర్తిచేయడానికే రెండు మూడు నెలలు పడుతుంది. ఇష్టాయిష్టాల నుంచి మొదలుపెట్టి స్కూల్, కాలేజీ డేస్ గురించీ రాయాలి. న్యాయవాదిగా ఎలాంటి కేసులు డీల్ చేశానో చెప్పాలి. కనీసం నా జీవితంలోని 75 మంది గురించి ప్రస్తావించాలి. అప్లికేషన్ పూర్తయ్యేటప్పటికి మన జీవితం తెరిచిన పుస్తకంలా అనిపిస్తుంది. ఆ వివరాలన్నీ చెక్ చేసి జ్యూడిషియల్ కమిటీకి పంపిస్తే వాళ్లు నామినేట్ చేస్తారన్నమాట. తరవాత మరో బృందం స్క్రూటినీ చేస్తుంది. అందులో మనం చెప్పిన 75మందికి మరికొందరిని చేర్చి మొత్తం 250 మందిని ప్రశ్నిస్తారు. ఆ తరవాతే ఇంటర్వ్యూ. వాళ్లలో ఏ ఒక్కరు నెగెటివ్‌గా చెప్పినా. దాని గురించి ఇంటర్వ్యూలో అడుగుతారు. వాళ్లు కన్విన్స్ అయి గవర్నర్‌కి పంపాక, ఖాళీ ఉంటే అప్పుడు మరో ఇంటర్వ్యూ. ఇంత కథ ఉంటుంది కాబట్టే.. ఆ పోస్టుకు అంత గుర్తింపు మరి. □

# మెల్లకన్ను సరిచేయవచ్చా?



పిల్లలకు చిన్నతనంలోనే మెల్ల ఉన్న విషయాన్ని గమనిస్తే తప్పనిసరిగా డాక్టర్‌ని సంప్రదించాలి. ఐ సైట్ ఎకునకవగా ఉండి. నరకాస్ అయిన కంటి చూపు తక్కువగా ఉందా అన్న విషయాన్ని నిర్థారించాలి. ఇలాంటి సమస్యలను 'లూజీ ఐ' అని కూడా అంటారు. ఈ సమస్య ఉన్నప్పుడు చూపు బాగా ఉన్న కన్నుని మూసేసి మెల్ల ఉన్న కన్నుని కొంచెం స్టిమ్యులేట్ చేస్తుంటారు. సాధారణంగా మెల్ల ఉన్నప్పుడు చూడడానికి ఒక కంటినే ఉపయోగిస్తుంటారు. ఉదాహరణకు కుడి వైపు కంటితో చూస్తున్నప్పుడు ఎడమవైపు కంటికి మెల్ల ఉంటుంది. ఎడమవైపు కంటితో చూసినప్పుడు కుడి వైపు కంటికి మెల్ల ఉంటుంది. ఒక వేళ రెండు కళ్లతో ఒకేసారి చూసినప్పుడు మెదడు దాన్ని 'డబుల్ విజన్'గా గుర్తించి రెండు వస్తువుల్లాగా చూపిస్తుంది. ఇలా ఒక కంటితో చూడడం వల్ల అవతలి వారికి అందవికారంగా కనిపిస్తుంటుంది. అలాగే రెండు కళ్లూ ఒకేసారి ఉపయోగించపోవడం వల్ల కొన్ని రకాల వస్తువులను సరిగా చూసే అవకాశం ఉండదు. అంటే మీరు త్రీ డైమెన్షన్‌ను చూడలేరు. ఇలాంటప్పుడు స్క్వింట్‌ని తప్పనిసరిగా కరెక్ట్ సరి చేయాల్సి అనవసరం ఉంటుంది. □

**చెలి చిట్కా**

బజ్జీలు కరకర లాడా లంటే శనగ పిండిని బియ్యపు పిండిని తీసుకోండి దానిలో తగిన మోతాదులో ఉప్పు కారం వేయండి. తర్వాత చిడికెడుసోడా ఉప్పు కొద్దిగా బేకింగ్ పౌడర్ కొద్దిగా బొంబాయి రవ్వ, వేడినీరు పోసి బాగా కలపాలి. ఆ మిశ్రమంలో బంగాళా దుంప అరటికాయ నేతి బీరకాయ కాలీ ఫ్లవర్ ముక్కలను ముంచి దోరగా వేయించండి. □

# బోలెడు లాభాలు..





**పొయ్యిమీద అన్నం ఉడుకుతోంది.** మూత తీయడానికి సమయానికి హోల్డర్ కానీ, బట్ట కానీ లేదు. గాజు సీసా మూత బిగుసుకు పోయింది. ప్రయత్నిస్తుంటే చేతికి జారిపోతుంది. వెల్లుల్లిపై పొట్టు తియాలి.

వీటన్నింటికి వేర్వేరు పరికరాలకోసం వెతక్కండి. సలికాన్ ట్రైవెట్స్ సెట్ ఒకటి ఇంట్లో ఉంటే చాలు. ఇవి వంటింట్లో ఎన్నో రకాలుగా ఉపయోగపడాయి. వీటిపై ఉండే డిజైన్ తేనెటీగలు పెట్టే హనీకాంబ్‌లా ఉంటుంది. దీంతో వేడిపాత్రల్ని పట్టుకోవచ్చు. ఇవి వేడికి కరగవు. మూతలు తీయడానికి అనుకూలంగా ఉంటాయి. వెల్లుల్లి పొట్టుని వీటితో నలిపి తీయడం తేలిక. వేర్వేరు రంగుల్లో దొరుకుతాయి కాబట్టి డైనింగ్ టేబుల్‌పైన టీకప్పులు పెట్టుకొనే కోస్టర్లుగా కూడా పనికొస్తాయి. □

# టేస్టీ టేస్టీ టిక్కాలు

ఆదివారం ఇంట్లో అందరూ ఉండే టైమ్‌లో సాయంకాలం చిన్నారుల చిట్టి బొజ్జ నింపడానికి... రకరకాల స్నాక్స్ అందివ్వొచ్చు. మురుకులు, చెగోడీలు, అప్పాలు.. ఎప్పుడూ ఇవేనా అనే చిచ్చర పిడుగులకు టేస్టీ టేస్టీ వెరైటీ టిక్కాలను చేసి పెట్టండి ఇష్టంగా తింటాం..

## పనీర్‌తో..



**కావాల్సినవి :** పనీర్-200 గ్రా. పెరుగు-400 గ్రా. పసుపు-అర చెంచా, కారం-రెండు చెంచాలు, ఉప్పు- తగినంత, అల్లంవెల్లుల్లి ముద్దు, జీలకర్ర పొడి, ధనియాల పొడి- చెంచాన్నర చొప్పున, గరంమసాలా, చాట్ మసాలా- చెంచా చొప్పున, నిమ్మకాయ-ఒకటి (రసం తీసి పెట్టుకోవాలి), కసూరీ మేథీ- చెంచా, శనగపిండి- రెండు చెంచాలు (ఇష్టమైతే), కార్న్‌ఫ్లోర్-చెంచా, క్యాప్సికమ్ (పసుపు, ఆకుపచ్చ, ఎరుపు రంగుల్లో) కొన్ని ముక్కలు (పెద్దగా), ఉల్లిపాయ-ఒకటి (పెద్ద ముక్కలుగా), నూనె-తగినంత.

**తయారీ :** పెద్ద గిన్నెలో పెరుగు, కారం, పసుపు మిరియాల పొడి తగినంత ఉప్పు, ధనియాల పొడి, జీలకర్ర పొడి, గరంమసాలా, చాట్ మసాలా, అల్లంవెల్లుల్లి ముద్ద, నిమ్మరసం, కసూరీ మేథీ వేసి కలపాలి. ఆ తర్వాత పదార్థాలు కలిసిపోయేలా బాగా గిలక్కొట్టాలి. దాంతో చిక్కటి క్రీమ్‌లా తయారవుతుంది. కావాలనుకుంటే శనగ పిండి కలపొచ్చు. కార్న్‌ఫ్లోర్‌నూ జత చేయాలి. బెల్‌పెప్పర్‌లను విత్తనాలను తీసేసి పెద్ద ముక్కలుగా కోసి పెట్టుకోవాలి. ఉల్లిపాయలను కూడా. పెద్ద పాత్రలో కూరగాయ ముక్కలతోపాటు పన్నీర్ ముక్కలనూ జత చేయాలి. బెల్‌పెప్పర్‌లను విత్తనాలను తీసేసి పెద్ద ముక్కలుగా కోసి పెట్టుకోవాలి. ఉల్లిపాయలను కూడా. పెద్ద పాత్రలో కూరగాయ ముక్కలతోపాటు పన్నీర్ ముక్కలనూ జత చేయాలి. వీటిపై మారినేట్ చేసిన ద్రవం పోసి ముక్కలకు పట్టేలా బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ఓ మూడు గంటలు నాననివ్వాలి. ఆ తర్వాత పన్నీర్, క్యాప్సికమ్స్, ఉల్లిపాయ ముక్కలను స్టిక్‌కు గుచ్చాలి. పొయ్యి మీద గ్రిల్ పాన్ పెట్టి నూనె రాసి పనీర్ గుచ్చిన పుల్లలను పెట్టాలి. రెండు నిమిషాలు మూత పెడితే చక్కగా మగ్గుతాయి. ఇప్పుడు మరో వైపు తిప్పాలి. అవసరమైతే కాస్త నూనె రాయొచ్చు. అన్ని వైపులా చక్కగా కాలే వరకు తిప్పుతూ ఉండాలి. గ్రిల్ పాన్ లేనివారు సాధారణ పాన్ పై కూడా చేసుకోవచ్చు. చివరగా చక్కగా వేగిన పనీర్ టిక్కాలను ఆమ్‌చూర్ చల్లి తింటే చాలా బాగుంటాయి.

## గోబీతో..




**కావాల్సినవి :** కాలీఫ్లవర్ ముక్కలు-20, ఉప్పు- తగినంత, వేడినీళ్లు-మూడు కప్పులు.

**మారినేషన్ కోసం :** పెరుగు-అర కప్పు, కారం, కసూరీ మేథీ-చెంచా చొప్పున, పసుపు- పావు చెంచా, ధనియాల పొడి, జీలకర్ర పొడి, గరంమసాలా- అర చెంచా చొప్పున, ఉప్పు- తగినంత, నిమ్మరసం, వేయించిన శనగపిండి-రెండు చెంచాల చొప్పున, నూనె-తగినంత, అల్లం వెల్లుల్లి ముద్ద- చెంచా.

**తయారీ :** పెద్ద గిన్నెలో కాలీఫ్లవర్ ముక్కలు, ఉప్పు, వేడినీళ్లు పోసి కలిపి అయిదు నిమిషాలు పక్కన పెట్టాలి. ఆ తర్వాత నీళ్లని పారబోసి పక్కన పెట్టాలి. మరో గిన్నెలో పెరుగు, కారం, పసుపు, ధనియాల పొడి, జీలకర్ర పొడి, గరంమసాలా, కసూరీ మేథీ, ఉప్పు, నిమ్మరసం, అల్లంవెల్లుల్లి ముద్ద, శనగపిండి.. ఇలా అన్నింటినీ ఒకదాని తర్వాత మరొకటి వేసి బాగా కలపాలి. ఆ తర్వాత కాలీఫ్లవర్ ముక్కలు, కాస్తంత నూనెను చేర్చిబాగా కలియబెట్టాలి. ఈ పూర్తి మిశ్రమాన్ని అరగంట ఫ్రిజ్‌లో పెట్టాలి. పొయ్యి వెలిగించి పాన్ పెట్టి రెండు చెంచాల నూనె వేసుకోవాలి. అది కాగిన తర్వాత మారినేట్ చేసి గోబీ మిశ్రమాన్ని పాన్‌లో సమంగా పరిచి మంటను మధ్యస్థంగా పెట్టి ముక్కలు పూర్తిగా ముదురు గోధుమ రంగులోకి వచ్చే వరకు ఫ్రై చేయాలి. ఇప్పుడు వీటిని పొడవైన పుల్లలకు గుచ్చాలి. మరో పొయ్యి మీద గ్రిల్ పాన్ పెట్టి ఈ పుల్లలను దానిమీద పెట్టి కాస్తంత నూనె రాస్తూ అన్ని వైపులా వేగేలా చక్కగా వేయించాలి.

## మష్రూమ్‌తో..



**కావాల్సినవి :** పుట్టగొడుగులు-పది, ఉల్లిపాయ-సగం (పెద్ద ముక్కలుగా), ఆకుపచ్చ, ఎరుపు క్యాప్సికమ్-పావు ముక్క (పెదనద ముక్కలుగా) చొప్పున, గడ్డపెరుగు-అర కప్పు, శనపిండి-రెండు చెంఆచలు, పసుపు, జీలకర్ర పొడి, వాము-పావు చెంచా చొప్పున, కారం - చెంచా, అల్లం వెల్లుల్లి ముద్ద, ధనియాల పొడి, గరంమసాలా, కసూరీ మేథీ-అర చెంచా చొప్పున, నిమ్మరసం -రెండు చెంచాలు, ఉప్పు-తగినంత, నూనె-అయిదు చెంచాలు, చాట్ మసాలా-చిటికెడు.

**తయారీ :** పుట్టగొడుగులు, కూరగాయ ముక్కలు, రోస్టింగ్ కోసం నూనె, చాట్ మసాలా తప్పించి మిగతా పదార్థాలనినంటినీ పెదనద పాత్రలో వేసి బాగా కలపాలి. చిక్కటి మిశ్రమం వచ్చేవరకు కలుపుతూ ఉండాలి. దీంట్లో పుట్టగొడుగులు, ఉల్లిపాయ, క్యాప్సికమ్ ముక్కలు వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని అరగంట లేదా రాత్రంతా ఫ్రిజ్‌లో పెట్టాలి. మారినేషన్ పూర్తయిన తర్వాత పుట్టగొడుగులు క్యాప్సికమ్, ఉల్లిపాయ ముక్కలను పుల్లలకు గుచ్చాలి. పొయ్యి మీద పాన్/గ్రిల్ పాన్ పెట్టి నూనె వేసి వీటిని వేయించాలి. టిక్కాపై నూనె వేస్తూ అన్ని వైపులా దొర్లించాలి. మంటను మధ్యస్థంగా పెట్టి అన్నివైపులా బాగా కాలేలా చూడాలి. అయితే మాడకుండా జాగ్రత్త పడాలి. చివరగా చాట్ మసాలా చల్లితే మష్రూమ్ టిక్కా తినడానికి రెడీ.


## చికెన్ చీజ్‌తో...

**కావాల్సినవి :** చికెన్ బ్రెస్ట్-రెండు, మొజరెల్లా చీజ్-కప్పు, చీజ్ స్లైస్‌లు-రెండు, అల్లంవెల్లుల్లి ముద్ద, పచ్చిమిర్చి, కొత్తిమీర తురుము-రెండు చెంచాలచొప్పున, నూనె-తగినంత, నిమ్మరసం-పావు కప్పు, జాజికాయ పొడి- పావు చెంచా, జీలకర్ర-అర చెంచా, జాపత్రి-ఒకటి, యాలకులు- నాలుగు, శనగపిండి, పెరుగు-పావు కప్పు చొప్పున, సన్నగా కోసిన ఉల్లిపాయ-ఒకటి, ఉప్పు సరిపడా, గరంమసాలా-పావు చెంచా, నల్లుప్పు-చిటికెడు.



**తయారీ :** పలుచటి, వెడల్పాటిం పెద్ద చికెన్ ముక్కలను కత్తి మొనదేలిన భాగం వైపు నుంచి కాకుండా మరోవైపు నుంచి మెల్లిగా బీట్ చేయాలి. ఈ ముక్కలను ప్లేట్‌లోకి తీసుకోవాలి. వీటికి రెండు వైపులా నిమ్మరసం, ఉప్పు, అల్లం వెల్లుల్లి ముద్ద, నూనె వేసి రాసి పక్కన పెట్టుకోవాలి. పొయ్యి మీద పాన్ పెట్టి అది వేడయ్యాక జాజికాయ, జీలకర్ర, జాపత్రి, యాలకుల వేసి వేయించి రోట్లో వేసి కాస్త ఉప్పు కలిపి పొడి చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ప్లేట్‌లోకి తీసుకుని అందులో శనగపిండి, సన్నగా కోసిన ఉల్లిపాయ, పచ్చిమిర్చి ముక్కలు, కొత్తిమీర తురుము, కాస్తంత ఉప్పు, నల్లుప్పు, గరంమసాలా వేసి కలపాలి. కొద్దిగా నూనె పోసి మరోసారి బాగా కలపాలి. మారినేట్ చేసి పెట్టుకునన చికెన్ ముక్కలకు ఈ మసాలా మిశ్రమాన్ని పట్టించి నాలుగు గంటలు మరోసారి మారినేట్ చేసుకోవాలి. ఆ తర్వాత ఈ చికెన్ ముక్క మధ్యలో చీజ్ స్లైస్ పెట్టి గుండ్రంగా చుట్టి ప్లేట్‌లోకి తీసుకుని పైనుంచి ఆ తర్వాత ఈ చికెన్ ముక్క మధ్యలో చీజ్ స్లైస్ పెట్టి గుండ్రంగా చుట్టి ప్లేట్‌లోకి తీసుకుని పైనుంచి మొజరెల్లా చీజ్‌ని తురిమి వేసుకోవాలి. దీన్ని బేకింగ్ ట్రేలో పెట్టి 180 డిగ్రీల్లో దాదాపు అరగంట. బేక్ చేసుకోవాలి. అంతే రుచికరమైన చికెన్ చీజ్ టిక్కా రెడీ. అవెన్ లేనివారు మందపాటి పాన్‌ను తీసుకుని నీళ్లు పోసి దాని మీద ప్లేట్‌లో చికెన్ ముక్కలు పెట్టి మూత బిగించి వేయించుకోవాలి. ఇలా చేస్తే అరగంట తర్వాత బేస్టీ చికెన్ టిక్కా రెడీ. □

# ప్రార్థనే మన ఆయుధం



'మీరు శోధనలో ప్రవేశించకుండునట్లు మెలకువగా ఉండి ప్రార్థనచేయుడి, ఆత్మ సిద్ధమే గాని శరీరము బలహీనమని పేతురుతో చెప్పి..'(మత్తయి: 26:40), 'ప్రార్థనయందు పట్టుదల కలిగియుండిడి' (రోమా 12:12). ప్రార్థన.. ఇది మన ఊపిరిలా ఉండాలి. ప్రార్థన.. మన అత్యవసరమైనదిగా ఉండాలి. ప్రార్థన మనజీవితంలో అతిప్రాముఖ్యమైనదిగా ఉండాలి. ప్రార్థన ప్రథమంగా ఉండాలి. ప్రార్థన లేని క్రైస్తవ జీవితం వేరులేని చెట్టువలె ఉంటుంది. వేరులేని చెట్టు కేవలం కొన్ని గంటల్లోనే వాడిపోయి, ఎండిపోతుంది. చివరికి అది అగ్నిపాలు అవుతుంది. బూడిదగా మిగిలిపోతుంది. మన జీవితం కూడా ఇంతే. కాబట్టి మనమెన్ని పనుల ఒత్తిడులో ఉన్నా, ఎంతగొప్పగా దేవుడి సేవ చేస్తున్నా ప్రార్థన అనేది తప్పనిసరిగా ఉండాలి. అది అత్యవసరమైనది ఉండాలి. ప్రార్థన దేవుడికి మనకు ఉన్న అనుబంధాన్ని సూచిస్తుంది. మనం నిస్సహాయులమని, దేవుడి సాయం లేనిదే మనమేమీ చేయలేమని, కాబట్టి దేవుడే మన ప్రతి అవసరాలను తీర్చాలని ఆయనపై ఆధారపడమే ప్రార్థనకు అర్థం. ప్రార్థన మనం ఏవిషయాల్లో పాపం చేస్తున్నామో, ఎక్కడ బలహీనంగా ఉన్నామో గ్రహించేలా చేస్తుంది. తద్వారా ఆలోటుపాట్లను సరిదిద్దుకునే కృపను దేవుడు మనకు అనుగ్రహిస్తాడు. పరిశుద్ధంగా జీవించేలా చేస్తుంది. ప్రార్థన భవిష్యత్తులో పాపానికి దూరంగా ఉంచుతుంది. దేవుడిపై ఆధారపడేలా చేస్తుంది. ఇతరుల అవసరాలు మన అవసరాలుగా గుర్తించి ప్రార్థించగలం. దేశనాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, అన్నివిభాగాల్లో పనిచేస్తున్నవారి కోసం, నిస్సహాయులు, పేదలు, రోగులు ఇలా ఒక్కటేమిటీ మన చుట్టూ ఉన్న ప్రతి అంశం గురించి ప్రార్థించాల్సిన బాధ్యత మనపై ఉంది. అందుకే మొదట మనవ్యక్తిగత జీవితంలో ప్రార్థన అనేది సరైనదిగా ఉండాలి. వ్యక్తిగతంగా దేవుడి సన్నిధిలో మన ప్రార్థనాజీవితం సరిగ్గా లేకపోతే, ఇక ఇతరుల గురించి మనం ఎలా చేయగలం? ఆశించిన జీవితాన్ని జీవించలేకపోతున్నాను అనే నిందను దేవుడిపై వేయడం ఎందుకు? దేవుడి అన్యాయస్తుడు కాడు. మనం ప్రార్థన చేస్తున్నప్పుడు దేవుడు తప్పక జవాబు ఇస్తాడు. సాయం చేస్తాడు. ఇవ్వడం దేవుడి బాధ్యత, వేడుకోవడం మన బాధ్యత. ఎప్పుడు ఇస్తాడు, ఎలా చేస్తాడు ఇవన్నీ మనకు అనవసరం. విశ్వాసంతో ప్రార్థించడమే మన కర్తవ్యం, బాధ్యత. ఇలాంటి ప్రార్థనజీవితం కలిగి ఉందాం.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# ఆరోగ్యానికి వేపపూత

★ ఎండిన వేపపూతను తడిలేకుండా చూసి తేనెలో వేసి ఎండలో కొన్నాళ్ళుంచి గట్టిపడిన తర్వాత ప్రతిరోజూ ఉదయాన ఒక చెంచా చొప్పున తింటే కఫదోషంపోయి జీర్ణశక్తిని కలిగించడమేకాక ఆకలిని పుట్టిస్తుంది.

★ వేపపూత బెల్లం కొంచెం ఉప్పు కారం వేసి కొద్దిగా నీరు కలిపి నూరండి. పచ్చడిగా ఆహారములో తింటే కడుపులో క్రిములో పోవడమేకాక జీర్ణశక్తిని కలిగించి ఆకలిని పుట్టిస్తుంది. □

# దాయాది పోరుకు సిద్ధం




## నేడు చిరకాల ప్రత్యర్థుల ఢీ

### అమీతుమీ తేల్చుకోనున్న భారత్, పాక్

### నేటి హైవోల్టేజ్ మ్యాచ్‌కు వరుణుడు అడ్డంకి!

**న్యూఢిల్లీ:** ఐసిసి టీ 20 వరల్డ్ కప్-2024, ఎడిషన్ 9తో హై వోల్టేజ్ క్రికెట్ మ్యాచ్‌రు రంగం సిద్ధమైంది. ప్రపంచ వ్యాప్తంగా ఎప్పుడెప్పుడా అని ఆసక్తిగా ఎదురు చూస్తున్న దాయాది పోరు మరి కొద్ది గంటల్లో ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లో భారత్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతుంటే, పాకిస్థాన్ ఒత్తిడిలో కనిపిస్తోంది. ఇండియా, పాకిస్థాన్ జట్ల మధ్య మ్యాచ్ అంటేనే అందరి కళ్లు దానిమీదే నిలుస్తాయి. న్యూయార్క్‌లోని నసావు కౌంటీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికగా ఆదివారం జరగనున్న ఈ మ్యాచ్‌లో భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య ఉత్కంఠ భరితంత పోరుకు రెండు టీమ్‌లు సంసిద్ధులయ్యాయి. ఈ మైదానంలో ఇప్పటికే ఐర్లాండ్‌తో టీమిండియా తమ ఫస్ట్ మ్యాచ్ ఆడి తొలి విజయాన్ని నమోదుచేసింది. ఇప్పుడు భారత్ తన రెండో మ్యాచ్‌ను పాకిస్థాన్‌తో తలపడనుంది. అయితే ఈ బ్లాక్ బస్టర్ క్లాష్‌కు ముందు నెట్ ప్రాక్టీస్‌లో కెప్టెన్ రోహిత్‌శర్మ బొటన వేలికి గాయమైంది. త్రోడౌన్ స్పెషలిస్ట్ నువాన్ వేసిన బంతి అనూహ్యంగా బౌన్స్ అయి రోహిత్ చేతి వేలికి తాకింది. వెంటనే వైద్య సిబ్బంది గ్రౌండ్‌లోకి పరిగెత్తుకుంటూ వచ్చి హిట్ మ్యాన్‌కు చికిత్స చేశారు. కానీ నొప్పి తగ్గు ముఖం పట్టకపోవడతో రోహిత్ ప్రాక్టీస్ మధ్యలోనే వెనుదిరిగాడు. ఈ పరిస్థితుల్లో పాక్‌తో మధ్య జరిగే మ్యాచ్‌పై రోహిత్ గాయం ఏ మేరకు ప్రభావితం చూపుతుందనేది సందిగ్ధమవుతోంది. ఈ వరల్డ్ కప్-2024 ఛాంపియన్‌పై కన్నేసిన టీమిండియా ఈ సారి ఎలాగైన సాధించి తీరానే పట్టుదలతో ఉంది. ఇందుకు టీమిండియా సారథి రోహిత్ శర్మ పగడ్బందీ ప్లాన్‌తో ముందుకు వెళుతున్నాడు.


ఇందుకు అనుగుణంగా టీమిండియా సారథి రోహిత్ శర్మ, హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ 11 మంది ఆటగాళ్లను జాగ్రత్తగా ఎంపిక చేయడం జరిగింది. భారత్ ప్లేయింగ్ లెవన్ ఆల్ రౌండర్లతో నిండినట్లు జాగ్రత్తలు తీసుకున్నారు. కఠిన సమయాల్లో నూ బౌలింగ్, బ్యాటింగ్ చేయగల సామర్థ్యం ఈ ఆటగాళ్లకు ఉంది. బ్యాటింగ్ భారం మొత్తం రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్, సూర్యకుమార్ భుజాలపై ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు. ఇక శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్ ఆల్ రౌండర్ల పాత్రలో విధ్వంశాలను సృష్టించి, ప్రత్యర్థులకు చెమటలు పట్టించే వ్యూహంతో ముందుకు వెళుతున్నారు. ఇక బౌలింగ్ విషయానికి వస్తే జస్ప్రిత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, మహ్మద్ సిరాజ్ కీలకం కానున్నారు. మరోవైపు ఈ హై వోల్టేజ్ మ్యాచ్‌కు వరుణి అడ్డంకిపై క్రికెట్ అభిమానుల్లో ఒకింత ఆందోళన నెలకొంది. భారత కాలమాన ప్రకారం ఈ నెల 9వ తేదీ రాత్రి 8 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభమవుతుంది. అయితే వాతావరణశాఖ వెల్లడించిన తాజా హెచ్చరిక నేపథ్యంలో టాస్‌సమయంలో వర్షం పడే అవకాశం 40 నుండి 50 శాతం వరకూ ఉంటుంది. ఈ నేపథ్యంలో భారత్, పాక్ జట్ల మధ్య జరగనున్న మ్యాచ్‌పై సర్వత్రా అభిమానుల్లో టెన్షన్ ప్రారంభమైంది..




## శ్రీలంకపై బంగ్లా సూపర్ విక్టరీ

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) టీ 20 వరల్డ్ కప్-2024లో జరిగిన ఉత్కంఠ పోరులో శ్రీలంకపై బంగ్లాదేశ్ సూపర్ విక్టరీ కొట్టింది. డల్లాస్‌లోని గ్రాండ్ ప్రైరీ స్టేడియంలో శనివారం జరిగిన మ్యాచ్‌లో మొదట టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న బంగ్లాదేశ్ జట్టు బ్యాటింగ్ ప్రారంభించిన శ్రీలంకను 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 124 పరుగులకు కట్టడి చేసింది. శ్రీలంక బ్యాటర్లలో ఓపెనర్ నిషాంకా 28 బంతుల్లో 47 పరుగులు, 7 ఫోర్లు, 1 సిక్స్ కొట్టి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అలాగే ధనంజయ్ డి సిల్వా 26 బంతుల్లో 21 పరుగులు, 1 ఫోర్ చేయగా, అసలంక 21 బంతుల్లో 19 పరుగులు, ఒక సిక్స్‌తో రాణించారు. లంక జట్టులోని కుశాల్ మెన్‌డిస్ 8 బంతుల్లోన 10 పరుగులు, కామిండ్ మెన్‌డిస్ 5 బంతుల్లో 4 పరుగులు, దసున్ షహనక 7 బంతుల్లో 3 పరుగులు చేసి విఫలమయ్యారు. బంగ్లాదేశ్ బౌలర్లలో రిషద్ హుస్సేన్, ముస్తఫజుర్ రెహ్మాన్ తలా మూడు వికెట్లు పడగొట్టగా, టాస్కిన్ అహ్మద్, టాంజిమ్ హసన్ షకీబ్ ఒక్కో వికెట్ సాధించారు. అనంతరం 125 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ అతి కష్టం మీద 19 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి శ్రీలంకపై విజయం సాధించింది. ఇంకా 6 బంతులు మిగిలి ఉండగానే టార్గెట్‌ను అందుకుంది.

బంగ్లాదేశ్ బ్యాటర్లలో ఛేజింగ్ తౌహిద్ హృదయ్ 20 బంతుల్లో 40 పరుగులు, ఒక ఫోరు, నాలుగు సిక్సర్లతో జట్టులో అత్యధిక రన్స్ సాధించిన ప్లేయర్‌గా నిలిచాడు. అలాగే లింటన్ దాస్ 38 బంతుల్లో 36 పరుగులు, 2 ఫోర్లు, 1 సిక్స్ కొట్టగా, ఈ ఇద్దరూ 4 వికెట్లకు 63 పరుగులు జోడించారు. అతనికి తోడుగా మహ్మదుల్లా 13 బంతుల్లో 16 పరుగులు చేసి నాటౌట్ నిలిచి జట్టును విజయ తీరాలకు నడిపించాడు. లంక బౌలర్లలో తుషారా 4 వికెట్లు తీసుకున్నాడు. కాగా ఇది శ్రీలంకకు రెండో ఓటమి. బాంగ్లాదేశ్ రెండేసి పాయింట్లు కలిగి ఉండగా, నేపాల్, శ్రీలంక జట్టు మాత్రం ఇంకా ఖాతా తెరవ లేదు.



## వరల్డ్ కప్ రైఫిల్ టోర్నీలో భారత్‌కు రెండు పతకాలు

**న్యూఢిల్లీ:** వరల్డ్ కప్ రైఫిల్, పిస్టల్ టోర్నీలో భారత్ రెండు పతకాలను సాధించింది. అంతర్జాతీయ షూటింగ్ క్రీడా సమాఖ్య (ఐఎస్ఎస్ఎఫ్) అధ్వర్యంలో జర్మనీ వేదికగా ముగిసిన వరల్డ్ కప్ రైఫిల్, పిస్టల్ టోర్నీలో మహిళల 50 మీటర్ల విభాగంలో కాంస్యం లభించింది. ఈ 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ (3పీ)లో భారత్ షూటర్ సిఫ్ట్‌కౌర్ సమ్రా కాంస్యం సాధించింది. ఇదే టోర్నీలో భాగంగా పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో భారత్ షూటర్ సరబ్‌జ్యోత్ సింగ్ స్వర్ణాన్ని దక్కించుకున్నాడు.

## టి20లో అఫ్ఘాన్ సంచలన విజయం




### 75 పరుగులకే కుప్పకూలిన కివీస్

**న్యూఢిల్లీ:** టీ 20 ప్రపంచకప్ టోర్నీలో న్యూజిలాండ్‌కు పసికూన అఫ్ఘాన్ బిగ్ షాక్ ఇచ్చింది. బ్యాలింగ్, బౌలింగ్ అన్ని విభాగాల్లోనూ విఫలమైన న్యూజిలాండ్ అఫ్ఘాన్ ముందు తలవంచింది. అఫ్ఘాన్ ఆల్ రౌండ్ షోతో ఆకట్టు కుంది. గ్రూప్ సిలో భాగంగా గయానలోని ప్రొవిడెన్స్ స్టేడియంలో శనివారం జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్‌ను 84 పరుగుల తేడాతో ఓడించి అఫ్ఘాన్ సంచలన విజయం నమోదు చేసింది. టీ 20 వరల్డ్ కప్‌లో న్యూజిలాండ్‌ను ఓడించడం ఇదే మొదటిసారి. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన అఫ్ఘాన్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. రహ్మానుల్లా గుర్బాజ్, ఇబ్రహీంలు తొలి వికెట్‌కు 103 రన్స్ జోడించారు. గుర్బాజ్ కేవలం 56 బంతుల్లో అద్భుతమైన 80 పరుగులు చేశాడు. హాఫ్ సెంచరీతో చెలరేగి, 5 ఫోర్లు, 5సిక్స్‌లు కొట్టాడు. అలాగే ఇబ్రహీం జద్రాన్ 41బంతుల్లో 44 పరుగులు, 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో జట్టు స్కోరును పెంచాడు. ఈ ఇద్దరూ ఔటైన తర్వాత అఫ్ఘాన్ బ్యాటర్లు పెద్దగా రాణించ లేకపోయారు. అజ్మతుల్లా ఒమర్జాయ్ 13 బంతుల్లో 22 పరుగులు, 1 ఫోర్, 2 సిక్స్‌లతో ఆడగా, రషీద్ ఖాన్, నజీబుల్లా జద్రాన్‌లు ఒక్కో పరుగుతో నాటౌట్‌గా మిగిలడంతో జట్టు 159 పరుగులు చేసింది. అనంతరం 160 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ బరిలోకి దిగిన న్యూజిలాండ్ అనూహ్య రీతిలో చేతులెత్తేసింది. న్యూజిలాండ్ బ్యాటర్లకు ఆఫ్గాన్ బౌలర్లు చుక్కలు చూపించారు. అఫ్ఘాన్ బౌలర్ల ధాటికి న్యూజిల్యాండ్ స్వల్ప పరుగులకే కుప్పకూలింది. క్రమ క్రమంగా వికెట్లను కోల్పోవడంతో 15.2 ఓవర్లలో కేవలం 75 పరుగులకే పరిమితం కావాల్సి వచ్చింది. న్యూజిలాండ్‌లో గ్లెన్ ఫిలిప్స్ 18 పరుగులు, మాట్ హెన్రీ 12 మాత్రమే రెండంకెల స్కోరును అధిగమించారు. ఇక ఆఫ్ఘనిస్తాన్ పేసర్ ఫజల్హక్ ఫారూఖీ, కెప్టెన్ రషీద్ ఖాన్ తలా 4 వికెట్లు పడగొట్టి బ్లాక్ క్యాప్స్ పతనాన్ని శాసించారు.

## ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్లో అల్కరాజ్




**న్యూఢిల్లీ:** ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్లోకి చేరిన స్పెయిన్ స్టార్ ప్లేయర్ కార్లోస్ అల్కరాజ్ టైటిల్ సాధించే దిశగా దూసుకుపోతున్నాడు. పారిస్‌లో జరిగిన మెన్స్ సింగిల్స్ సెమీస్‌లో మూడో సీడ్ అల్కరాజ్ 2-6, 6-3, 3-6, 6-4, 6-3తో రెండో సీడ్ ఇటలీకి చెందిన జానిక్ సినర్‌పై గెలిచి ఫైనల్స్ లోకి అడుగు పెట్టాడు. దీంతో మూడు కోర్టుల్లో (క్లే, హార్డ్, గ్రాస్) ఫైనల్లోకి ప్రవేశించిన అతి పిన్న వయస్కుడిగా (21 ఏళ్ల 1 నెల) రికార్డుక్కెడు. ఆండ్రీ అగస్సీ (22 ఏళ్ల 6 నెలలు), జిమ్ కొరియర్ (22 ఏళ్ల 10 నెలలు) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఇక సినర్‌తో 3 గంటల 9 నిముషాల పాటు జరిగిన మ్యాచ్‌లో అల్కరాజ్ రెండు సార్లు మ్యాచ్ పాయింట్లు చేజార్చుకున్నాడు. కానీ మూడో అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ విజయానిన సొంతం చేసుకున్నాడు. మూడో సెట్‌లో సినర్ కాలి పిక్క కండరాలు పట్టేయడం కూడా అల్కరాజ్‌కు కలిసొచ్చింది. నాలుగో సెట్‌లో లాంగ్ ర్యాలీలు ఆడిన స్పెయిన్ ప్లేయర్ బేస్ లైన్ షాట్స్‌తో చెలరేగాడు. దీంతో సినర్ అనుకున్న స్థాయిలో రిటర్న్లు చేయలేకపోయాడు. మ్యాచ్ మొత్తంలో అల్కరాజ్ 8 ఎస్‌లు, 7 డబుల్ ఫాల్ట్స్ చేయగా, సినర్ ఖాతాలో కూడా సేమ్ ఉన్నాయి. తన సర్వీస్‌లో ఎక్కువ పాయింట్లు సాధించిన అల్కరాజ్ 14 బ్రేక్ పాయింట్లలో ఆరింటిని మాత్రమే కాచుకున్నాడు.

# వాణిజ్యం

## రూ.30 లక్షల కోట్లు లాస్.. సెబీపై సుప్రీంలో పిటిషన్

**ముంబై, జూన్ 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఎన్నికల వేళ వివాదాస్పదంగా మారుతున్నాయి. మార్కెట్లలో పెద్ద స్కామ్ జరిగిందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపిస్తుండగా, ప్రస్తుతం మ్యాటర్ ఏకంగా దేశంలోని అత్యున్నత ధర్మాసనానికి చేరుకుంది. వివరాల్లోకి వెళితే, లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ రోజు స్టాక్ మార్కెట్ భారీగా పతనమై ఇన్వెస్టర్ల సంపద దాదాపు రూ.30 లక్షల కోట్లు ఆవిరైంది. దీనికి సంబంధించి ప్రభుత్వం, స్టాక్ మార్కెట్ నియంత్రణ సంస్థసెబి నుంచి నివేదిక సమర్పించాలని సుప్రీంకోర్టులో తాజా పిటిషన్ దాఖలైంది. స్టాక్ మార్కెట్ పతనంపై నివేదిక సమర్పించాల్సిందిగా ప్రభుత్వం, సెబీని ఆదేశించాలని ఈ పిటిషన్ సుప్రీం కోర్టుకు చేరడం పెద్ద చర్చకు దారి తీసింది. ఈ మేరకు న్యాయవాది విశాల్ తివారీ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విశాల్ తివారీ మాట్లాడుతూ, లోక్‌సభ ఎన్నికల ఫలితాల రోజున మార్కెట్ భారీ పతనాన్ని చవిచూసింది. మీడియా నివేదికల ప్రకారం పెట్టుబడిదారులు భారీ నష్టాన్ని చవిచూశారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన నియంత్రణ వ్యవస్థపై ప్రశ్నలు సంధించారు. ఎగ్జిట్ పోల్స్ తర్వాత మార్కెట్ ఒక్కసారిగా పైకి ఎగబాకిందని, అయితే ఫలితాలు రాగానే మార్కెట్ కుప్పకూలిందని అన్నారు. వాస్తవానికి జూన్ 4న లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ ప్రారంభం కాగానే, ఎగ్జిట్ పోల్స్‌లో చెప్పినట్లు అధికార పార్టీ బిజెపికి సొంతంగా మెజారిటీ రాదనే ట్రెండ్ స్పష్టంగా కనిపించింది. దీంతో ఫలితాల రోజున బెంచ్ మార్క్ సూచి సెన్సెక్స్ 6300 పాయింట్లు, నిఫ్టీ 2000పాయింట్లు పడిపోయాయి. ఆ రోజు ఇన్వెస్టర్లు రూ.30 లక్షల కోట్లు నష్టపోవడం చరిత్ర సృష్టించింది. కానీ కనిష్టస్థాయిల నుంచి కోలుకున్న తర్వాత సెన్సెక్స్ సూచి 4389 పాయింట్లు, నిఫ్టీ సూచి 1379 పాయింట్లు నష్టపోవడంతో ఒక్క సెషన్‌లో ఇన్వెస్టర్లు రూ.30 లక్షల కోట్ల నష్టాన్ని చవిచూశాయి. అయితే మార్కెట్‌లో భారీ పతనం తర్వాత పెద్ద స్కామ్ జరిగిందంటూ రాజకీయ ఆరోపణలు మొదలయ్యాయి.




## ఇక నిశ్చింతగా ఎలక్ట్రిక్ వాహనాలు కొనేయొచ్చు!

**న్యూఢిల్లీ, జూన్ 8:** భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతున్నప్పటికీ, మౌలిక సదుపాయాలైన ఛార్జింగ్ స్టేషన్స్ మాత్రం అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఈ కారణంగా కొంత మంది ఇప్పటికీ కూడా ఎలక్ట్రిక్ వెహికల్స్ కొనుగోలు చేయడానికి కొంత వెనుకడుగు వేస్తున్నాయి. ఈతరుణంలో ఎంజి మోటార్ ఇండియా హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్‌తో చేతులు కలిపింది. ఈవీ ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను మరింత అభివృద్ధి చేయడానికి ఎంజీ మోటార్ హెచ్‌పిసిఎల్‌తో భాగస్వామ్యాన్ని ఏర్పరచుకున్నట్లు తెలుస్తోంది. రెండు కంపెనీలు హైవేలపై, ప్రధాన నగరాల్లోని ఎంపిక చేసిన ప్రదేశాలలో 50 కెడబ్ల్యూ, 60 కెడబ్ల్యూ డిసి ఫాస్ట్ ఛార్జర్లను ఇన్‌స్టాల్ చేయనున్నారు. ఫలితంగా ఇకపై ఎలక్ట్రిక్ వాహనం కొనాలనుకునేవారు నిశ్చితంగా కొనేయొచ్చు. 'భారత దేశంలో హెచ్‌పిసిఎల్ భారీగా విస్తరిస్తోంది. ఈ సంస్థతో భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేసుకోవడంతో ఛార్జింగ్ స్టేషన్లు గణనీయంగా పెరుగుతాయి. బ్యాటరీ రీసైక్లింగ్ అండ్ బ్యాటరీల పునర్వినియోగం వంటి అంశాలపై కొత్తగా సమర్థమైన చర్యలు తీసుకోవచ్చు' అని ఎంజి మోటార్స్ ఇండియా చీఫ్ గ్రోత్ ఆఫీసర్ గౌరవ్ గుప్తా తెలిపారు. ఇప్పటికే ఎంజీ మోటార్ కంపెనీ టాటా పవర్ డెల్టా ఎలక్ట్రానిక్స్, ఫోర్టమ్ వంటి సంస్థల భాగస్వా మ్యంతో భారతదేశం అంతటా 15వేల పబ్లిక్, ప్రైవేట్, ఛార్జర్‌లను ఇన్‌స్టాల్ చేసింది. పబ్లిక్ ఈవీ ఛార్జర్ల ఇన్‌స్టాలేషన్ కోసం ఈ కార్ల తయారీ సంస్థ భారత్ పెట్రోలియం, జియో-బీపీతో భాగస్వామ్యాన్ని కూడా ప్రకటించింది. హెచ్‌పిసిఎల్ కంపెనీ అనేక కంపెనీలతో భాగస్వామ్యాన్ని కలిగి ఉంది. ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ తయారీదారులు, ఛార్జింగ్ సర్వీస్ ప్రొవైడర్లు దేశవ్యాప్తంగా పెట్రోల్ స్టేషన్లలో ఈవీ ఛార్జీల నెట్‌వర్క్‌ను విస్తరించాయి. హెచ్‌పిసిఎల్ దేశవ్యాప్తంగా 3600కంటే ఎక్కువ ఛార్జింగ్ స్టేషన్స్ కలిగి ఉంది. ఈ సంఖ్యను 2024 చివరినాటికి 5వేలకు పెంచాలని సంస్థ యోచిస్తున్నట్లు తెలిసింది.




## గ్లాండ్ ఫార్మాకు కొత్త ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్

**ముంబై, జూన్ 8:** గ్లాండ్ ఫార్మా లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ అండ్ సిఇఒగా 'శ్రీనివాస్ సాదు'ను నియమించినట్లు ప్రకటించింది. ఈ నెల 10 నుంచి కొత్త బాధ్యతలు స్వీకరించనున్నారు. లాంగ్ ఐలాండ్ యూనివర్సిటీ, న్యూయార్క్ నుంచి ఇండస్ట్రియల్ ఫార్మసీలో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసిన సాదు, యూనివర్శిటీ ఆఫ్ మేరీల్యాండ్, బాల్టిమోర్ నుంచి ఎంబిఎ, లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ అండ్ ఫైనాన్స్ అండ్ మేనేజ్‌మెంట్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ సర్టిఫికేషన్ వంటి చదువులు చదువుకున్నారు. వ్యాపార అభివృద్ధి, తయారీ కార్యకలాపాలు, సరఫరా గొలుసు నిర్వహణ, వ్యూహాత్మక ప్రణాళి కలలో సాదుకు 23 సంవత్సరాల అనుభవం ఉంది. ఈయన గత 22 సంవత్సరాలుగా గ్లాండ్ ఫార్మా లిమిటెడ్‌లో అనుబంధం కలిగి ఉన్నారు. 2000వ సంవత్సరంలో జనరల్ మేనేజర్‌గా, 2002వ సంవత్సరంలో సీనియర్ జనరల్ మేనేజర్‌గా, 2003లో వైస్ ప్రెసిడెంట్‌గా, 2005 సంవత్సరంలో డైరెక్టర్‌గా, 2011లో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించారు. కాగా ఇప్పుడు ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ అండ్ సిఇఒగా బాధ్యతలు స్వీకరించనున్నారు.




## స్వల్పంగా తగ్గిన పసిడి ధరలు

**ముంబై, జూన్ 8:** పసిడి ప్రియులకు గుడ్‌న్యూస్. దాదాపు మూడునెలలుగా భారీగా పెరుగుదలను కలిగి ఉన్న గోల్డ్ అండ్ సిల్వర్ రేట్లు ప్రస్తుతం కాస్త ఉపశమనం కలిగించాయి. 22క్యారెట్ల బంగారంధర క్రితం ముగింపుతో పోలిస్తే 100 గ్రాములకు రూ.19వేలు తగ్గాయి. ఇదే క్రమంలో దేశంలోని వివిధ నగరాల్లో శనివారం రిటైల్ విక్రయధరలను పరిశీలిస్తే గ్రాముకు చెన్నైలో రూ.6,650, ముంబైలోరూ.6,570, ఢిల్లీలో రూ.6,585, కోల్‌కతాలో రూ.6,570, బెంగళూరులో రూ.6,570, కేరళలో రూ.6,570, వడోదరలో రూ.6,575, జైపూర్‌లో రూ.6,585, నాసిక్‌లో రూ.6,573, మంగళూరులో రూ.6,570, అయోధ్యలో రూ.6,585, బళ్లారిలో రూ.6,570, గురుగావ్‌లో రూ.6,585గా నమోదయ్యాయి. 24 క్యారెట్ల బంగారం ధర 100 గ్రాములకు రూ.20,800 తగ్గింది. దీంతో చెన్నైలో రూ.7,255, ముంబైలో రూ.7,167, ఢిల్లీలో రూ.7,182, కోల్‌కతాలో రూ.7,167, బెంగళూరులో రూ.7,167, కేరళలో రూ.7,167, వడోదరలో రూ.7,172, జైపూర్‌లో రూ.7,182, నాసిక్‌లో రూ.7,170, మంగళూరులో రూ.7,167, అయోధ్యలో రూ.7,182, బళ్లారిలో రూ.7,167, గురుగావ్‌లో రూ.7,182 వద్ద ఉన్నాయి. ఏపీ-తెలంగాణలోని నగరాలైన విజయవాడ, గుంటూరు, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్‌లలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.6,570గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.7,167 వద్ద కొనసాగిది. అలాగే వెండి ధరలను పరిశీలిస్తే, కేజీకి శనివారం రూ.4,500 పెరిగి రూ.96వేల వద్ద కొనసాగుతోంది.



## అదానీ నుంచి క్రెడిట్ కార్డు..

**ముంబై, జూన్ 8:** ప్రస్తుతం క్రెడిట్ కార్డు అనేది ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంది. సామాన్య, మధ్య తరగతి ప్రజలు కూడా వీటిని వినియోగిస్తున్నారు. వివిధ బ్యాంకులు, ఆర్థిక సంస్థలు తమ ఖాతాదారులకు వీటిని అందచేస్తున్నాయి. దాదాపు అన్ని ప్రముఖ బ్యాంకులు ఈ సేవలను అందచేస్తున్నాయి. ఇప్పుడు అదానీ గ్రూప్ కొత్తగా ఈ రంగంలోకి అడుగుపెట్టింది. ఐసిఐసిఐ బ్యాంకుతో కలిసి కో బ్రాండెడ్ క్రెడిట్ కార్డును అందుబాటులోకి తీసుకువచ్చింది. అదానీ గ్రూప్ తీసుకువచ్చిన క్రెడిట్ కార్డుతో అనేక ప్రయోజనాలు ఉన్నాయి. కార్డు హోల్డర్ల జీవనశైలిని మెరుగుపర్చడంతో పాటు వారి ప్రయాణ అనుభవాన్ని మరింత పెంచడం దీని ఉద్దేశం. కార్డు ప్రత్యేకతలు, ఖాతాదారులకు కలిగే ప్రయోజనాలు తెలుసుకుందాం. అదానీ గ్రూప్‌కు చెందిన డిజిటల్ ప్లాట్ ఫాంను అదానీ వన్ అంటారు. ఇది ఐసిఐసిఐ బ్యాంకుతో కలిసి కో-బ్రాండెడ్ క్రెడిట్‌కార్డులను పరిచయం చేసింది. దీని ద్వారా ముఖ్యంగా ఎయిర్‌పోర్ట్ లింక్డ్ ప్రయోజనాలు అందచేస్తుంది. ఇందుకోసం వీసాతో కలిసి ఈ రెండు సంస్థలూ పనిచేశాయి. క్రెడిట్ కార్డు రెండురకాలుగా అందుబాటులో ఉంది. అదానీవన్ ఐసిఐసిఐ బ్యాంకు సిగ్నేచర్ క్రెడిట్ కార్డు, అదానీవన్ ఐసిఐసిఐ బ్యాంకు ప్లాటినం క్రెడిట్ కార్డులుగా వీటిని పిలుస్తారు. ఈ రెండూ అనేక రివార్డులు, ప్రయోజనాలనుఅందచేస్తాయి. అదానీ వన్ తెలిపిన వివరాల ప్రకారం, విమానాశ్రయం, ప్రయాణంలో అనేక ప్రయోజనాలను ఈ కార్డులు అందచేస్తాయి. విమానాలు, హోటళ్లు, రైళ్లు, బస్సులు, టాక్సీలను బుక్ చేసుకోవడానికి అనుమతించే అదానీ వన్ యాప్‌తో సహా అదానీ గ్రూప్‌లోని కొనుగోళ్లపై ఏడు శాతం వరకు రివార్డు పాయింట్లు లభిస్తాయి. అదానీ సంస్థ నిర్వహణలోని విమానాశ్రయాలు, సిఎన్‌జి పంపులు, విద్యుత్ బిల్లులు, ట్రైన్‌మ్యాన్, ఆన్‌లైన్ రైటుల టిక్కెట్లపై బెనిఫిట్లు పొందవచ్చు. ఈ కార్డులతో ఇంకా అనేక ప్రోత్సాహకాలు అందచేస్తారు. ఉచితవిమాన టిక్కెట్లు, విఐపి లాంజ్ యాక్సిస్, ప్రణామ్ మీట్ అండ్ గ్రీట్ సర్వీస్ పోర్టర్, వాలెట్, ప్రీమియం కార్ పార్కింగ్ తదితర స్వాగత బోనస్ కూడా అందుతాయి. డ్యూటీ ఫ్రీ స్టోర్‌లలో షాపింగ్ చేయడం, విమానాశ్రయాలలో ఆహారం,పానీయాల కొనుగోళ్లపై తగ్గింపులు, ఉచిత సినిమా టిక్కెట్లు, కిరాణా, యుటిలిటీలు, విదేశీ కొనుగోళ్లపై అదానీ రివార్డ్ పాయింట్లను కార్డుదారులు అందుకుంటారు.




## విదేశీ కరెన్సీ ఖజానా ఫుల్

**ముంబై, జూన్ 8:** దేశంలోని విదేశీ మారక ద్రవ్య నిల్వలు ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. మానిటరీ పాలసీ కమిటీ సమావేశ ఫలితాలను ప్రకటిస్తూ ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఈ విషయాన్ని తెలిపారు. భారత విదేశీ మారక ద్రవ్యనిల్వలు తొలిసారిగా 650 బిలియన్ డాలర్లు దాటి 651.5 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని శక్తికాంత దాస్ తెలిపారు. మే 31, 2024తో ముగిసిన వారానికి భారతదేశ విదేశీ మారక నిల్వలు 651.5 బిలియన్ డాలర్ల చారిత్రక గరిష్టస్థాయికి చేరుకున్నాయని వివరించారు. అయితే దీనికి ముందు మే 24, 2024తో ముగిసిన వారంలో విదేశీ మారక నిల్వలు 646.67 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఈ వారం విదేశీ మారకద్రవ్య నిల్వలు 4.83 బిలియన్ డాలర్లు పెరిగాయి. దేశీయ కరెన్సీని నియంత్రించడానికి లేదా డాలర్‌తో కరెన్సీ పతనాన్ని ఆపడానికి ఆర్‌బిఐ జోక్యం చేసుకున్నప్పుడల్లా, విదేశీమారక నిల్వలలో మార్పు కనిపిస్తుంది. మే 17, 2024తో ముగిసిన వారంలో విదేశీ మారక నిల్వలు 4.549 బిలియన్ డాలర్లు పెరిగి 648.70 బిలియన్ డాలర్ల చరిత్రాత్మక గరిష్టస్థాయికి చేరుకున్నాయి. ఆర్‌బిఐ వద్ద బంగారం నిల్వలు కూడా భారీగా పెరిగినట్లు తెలుస్తోంది. సెంట్రల్ బ్యాంకు గోల్డ్ రిజర్వ్ 1.24 బిలియన్ డాలర్లు పెరిగి 57.19 బిలియన్‌లకు చేరుకుంది. ఎస్‌టిఆర్ 113మిలియన్ డాలర్లు పెరిగి 18.16 బిలియన్ డాలర్లు.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.